సాహిత్యం
గత వారం రోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-8-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 207 పేజీలు : 10+4 వెల : 6.50

24 మందితో టిటిడి పాలక మండలి 2లో

బిసి ఓట్లకోసం 'కమలం' గాలం.. 3లో

# విరిసిన మతశాంతి

## కొత్త సచివాలయంలో హిందూ, క్రైస్తవ, ముస్లిం ప్రార్థనా మందిరాలు ప్రారంభం

### తొలిసారి సెక్రటేరియట్‌కు వచ్చిన గవర్నర్ తమిళిసైకి అన్ని విభాగాలను స్వయంగా చూపిన సిఎం కెసిఆర్

### నిర్మాణ వైభవాన్ని ప్రశంసించిన గవర్నర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు25:** తెలంగాణ రాష్ట్రం శుక్రవారం మరో చారిత్రక ఘట్టానికి వేదికగా నిలిచింది. పరిపాలనా చరిత్రలోనే మున్నెన్నడూ లేనివిధంగా మత సామరస్య లౌకికవాద స్ఫూర్తి ఫరిఢవిల్లింది. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం వేదికగా రాష్ట్ర గవర్నర్ ముఖ్య అతిథిగా, ముఖ్యమంత్రి చేతుల మీదుగా హిందూ,క్రైస్తవ,ముస్లిం మతాలకు చెందిన మూడు ప్రార్థనా మందిరాలు ఒకే రోజు వరుసగా ఆవిష్కృతమయ్యాయి. ఇప్పటికే ప్రారంభమైన సచివాలయంలో ఉద్యోగుల ఆధ్యాత్మిక అవసరాల కోసం వారి వారి మత సాంప్రదాయాల ప్రకారం పునఃప్రతిష్ట చేసుకున్న హిందూ నల్ల పోచమ్మ దేవాలయం, క్రైస్తవచర్చి, ఇస్లాంమతస్తులకు మసీదులను శుక్రవారం సిఎం కెసిఆర్ ఘనంగా ≫2



శుక్రవారం కొత్త సచివాలయాన్ని తొలిసారి సందర్శించిన గవర్నర్ తమిళిసైని జ్ఞాపికతో సత్కరిస్తున్న సిఎం కెసిఆర్

## అన్నదమ్ములు, తండ్రీకొడుకుల మధ్య పోటాపోటీ

### కాంగ్రెస్ 'టిక్కెట్ల'కోసం గాంధీ భవన్‌లో పెరిగిన రద్దీ

**హైదరాబాద్,ఆగస్టు 25,ప్రభాతవార్త :** "అధికారంకై పెనుగులాటలో అన్నాదమ్ముల పోటీ" అని ఆరుద్ర అన్నట్లు కాంగ్రెస్ టికెట్ల దరఖాస్తు ప్రక్రియ కొనసాగింది. అన్నాదమ్ములు, తల్లికొడుకు, తండ్రి కొడుకులు కూడా పోటీ పడ్డారు. సీనియర్ నాయకులు జానారెడ్డి, గీతారెడ్డి, నాగం జనార్థన్‌రెడ్డి, కొండ మురళి, వి.హన్మంతరావు, రేణుక చౌదరి, తదితర నాయ కులు దరఖాస్తు చేసుకోవడానికి ఆసక్తి చూపలేదు. తెలంగాణలో త్వరలో జరుగబోయే శాసన సభ ఎన్నికల్లో పోటీచేసేందుకు టికెట్టుకై ఔత్సాహిక ఎమ్మెల్యే అభ్యర్థులు శుక్రవారం దరఖాస్తు చేసుకోవడానికి చివరిరోజు కావడంతో గాంధీ భవన్‌లో పోటెత్తారు. కాంగ్రెస్‌అభ్యర్థిత్వం కోరుతూ ఒకేకుటుంబం నుంచి వేర్వేరుగా ≫2



శుక్రవారం ఏథెన్స్‌లో గ్రీస్ ప్రధాని కిరియాకోస్ మిత్సోటకిస్‌తో భేటీ అయిన ప్రధాని మోదీ

### భారత్, గ్రీస్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం

## రెట్టింపు లక్ష్యం

### -ప్రధాని నరేంద్ర మోడీ

**ఏథెన్స్,ఆగస్టు 25:** యూరోపియన్‌దేశంలో కీలకమైన గ్రీస్ దేశంలో సుమారు 40 ఏళ్ల తర్వాత భారత్‌నుంచి తొలిసారిగా ప్రధానిమోడీ పర్యటించారు. రెండుదేశాలమధ్య సహజసిద్ధమైన మైత్రీబంధం ఉందని, పెట్టుబడులు, వాణిజ్యరంగపరంగా పరస్పర సహకారం వృద్ధిచెందుతున్నదన్నారు. శుక్రవారం గ్రీస్‌రాజధానిలోప్రత్యేక విమానంలో దిగిన ప్రధానిమోడీకి ఘనస్వాగతం లభించింది. వ్యూహాత్మక భాగస్వా ≫2

### వ్యవసాయ సలహాదారుగా

## చెన్నమనేని రమేశ్‌బాబు

### కేబినెట్ హోదా, ఐదేళ్ల పదవీకాలం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఆగస్టు25:** వేములవాడ ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేశ్‌బాబుకు తెలంగాణ ప్రభుత్వం కీలక పదవి ఇచ్చింది. 'రాష్ట్ర వ్యవసాయ రంగ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు'గా నియమించింది. ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త అయిన ప్రొఫెసర్ చెన్నమనేని రమేశ్‌బాబును ఈ పదవిలో నియమిస్తూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిర్ణయం తీసుకున్నట్లు సిఎంవో ప్రకటన విడుదల చేసింది. కేబినెట్ హోదా కలిగిఉన్న ఈ పదవిలో వీరు ఐదేండ్ల పాటు ≫2

# తలవంచను.. బరిలోకి దిగుతా

### గోదావరి జలాలతో మీ కాళ్లు కడుగుతా: ఖమ్మంలో తుమ్మల



శుక్రవారం ఖమ్మంలో కారు ర్యాలీ నిర్వహిస్తున్న తుమ్మల

**ఖమ్మం, ఆగస్టు 25, ప్రభాతవార్త:** మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు బిఆర్ఎస్ పార్టీలో టికెట్ దక్కకపోవడంతో ఆయన తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. హైదరాబాద్ నుంచి కాన్వాయ్‌తో ఖమ్మం చేరుకున్నారు. గొల్లగూడెంలోని తన నివాసంలో అభిమానులు కార్యకర్తలు ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎక్కడా తల వంచేదే లేదని, ప్రజలకోసం తనను నమ్ముకున్న వారి కోసం అవసరమైతే తల నరుకుంటానే గాని, తలవంచే పరిస్థితులు ప్రజలకు తీసుకురానని అన్నారు. కొందరు పరాన్న శక్తులు రాజకీయంగా అణచివేసేందుకు శునకానందం పొందారని, మీ ఆశీస్సులు మీ ఆదరాభిమానాలు ఉన్నంత వరకు గోదావరి జలాలతో మీ కాళ్ల కడిగే వరకు శాసనసభ్యుడిగా కొనసాగుతానని స్పష్టం ≫2

# 5089 టీచర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఉత్తర్వులు

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల భర్తీ కోసం అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 5,089 టీచర్ పోస్టులకు అనుమతిస్తూ ఆర్థిక శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. గురువారంరాష్ట్రంలో 6,612 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేపట్టనున్నట్టు విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే వాటిలోని 1523 స్పెషల్ టీచర్ పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ అనుమతి ఇవ్వలేదు. కేవలం 5,089 పోస్టుల భర్తీకి అనుమతిస్తూ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

5,089 పోస్టుల్లో స్కూల్ అసిస్టెంట్ 1739 పోస్టులు ఉండగా.. 2575 సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జిటి) పోస్టులు, లాంగ్వేజన పండిట్ పోస్టులు 611, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్(పిఇటి) 164 పోస్టులు ఉన్నాయి. అయితే పోస్టుల భర్తీని డిపార్ట్‌మెంటల్ సెలక్షన్ కమిటీ(డిఎస్‌సి) ద్వారా భర్తీ చేయాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. పోస్టులను డైరక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా చేపట్టనున్నారు. పోస్టులరిక్రూట్‌మెంట్‌కు సంబం ≫2







శుక్రవారం సచివాలయంలో ఆలయం, చర్చి, మసీదులను ప్రారంభించిన కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై, సిఎం కెసిఆర్, పలువురు మంత్రులు, తదితరులు

# విరిసిన మతశాంతి

>> ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ మాట్లాడుతూ లౌకికత్వాన్ని చాటేలా ఆలయాలు, మసీదులు, చర్చిలు వెలియాలని, ఈ మూడు ఒక్క చోట ఉన్న ప్రదేశానికి ఉత్తమ నిదర్శనంగా తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్ నిలుస్తుందని తెలిపారు. హిందూ,ముస్లిం,క్రిస్టియన్ సోదరులు కలిసి మెలిసి ముందుకు సాగుతూ ప్రార్థనలు చేసుకుంటూ ఐకమత్యాన్ని చాటుతున్నారని పేర్కొన్నారు. యావత్ భారతదేశం తెలంగాణను చూసి నేర్చుకోవచ్చని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇదే విధమైన సహృద్భావ పరిస్థితులు సదా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. ఎల్లవేళలా శాంతి నెలకొని ఉండాలని అల్లాను ప్రార్థిస్తున్నానని తెలిపారు. అనంతరం సెక్రటేరియట్ సందర్శనం కోసం గవర్నర్‌ను తోడ్కొని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి సిఎం కెసిఆర్ చేరుకున్నారు. వారికి సచివాలయ ప్రాంగణాన్ని కలియదిరిగి చూయించారు. ఒక్కో ఫ్లోర్ గురించి వివరించారు. అనంతరం గవర్నర్‌కు సాంప్రదాయ పద్ధతిలో ఆహ్వానం పలుకుతూ... సిఎం కెసిఆర్ తన చాంబర్‌కి తోడ్కొని వెళ్లి,శాలువాతో సత్కరించి పూల బోకెను అందించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి బొట్టు కుంకుమలతో గవర్నర్‌ను సాంప్రదాయ పద్ధతిలో సన్మానించారు. అనంతరం హై'టీ'తో గవర్నర్‌కు సిఎం కెసిఆర్ ఆతిథ్యమిచ్చారు. ఈ సందర్భంగా సచివాలయ నిర్మాణ కౌశల్యాన్ని,ఏర్పాటు చేసిన అధునాతన మౌలిక వసతుల వివరాలను గవర్నర్ సిఎం కెసిఆర్‌ను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయ నిర్మాణం చాలా గొప్పగా ఉందని గవర్నర్ తమిళిసై కొనియాడారు. సిఎం అతిథ్యం స్వీకరించి కాసేపు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఇష్టాగోష్టి జరిపారు. అనంతరం సచివాలయ ప్రదర్శనను పూర్తి చేసుకుని తిరుగు ప్రయాణమైన గవర్నర్‌కు ప్రధాన ద్వారం దాకా వెళ్లి ముఖ్యమంత్రి వీడ్కోలు పలికారు.

**నల్ల పోచమ్మ గుడి ప్రారంభం**

తొలుత నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభానికి సిద్ధమైన సెక్రటేరియట్ శ్రీ నల్లపోచమ్మ దేవాలయానికి ముఖ్యమంత్రి చేరుకున్నారు. గవర్నర్ రాక కోసం వేచి చూసి వారు రాగానే సాంప్రదాయ పద్ధతిలో మేళ తాళాలతో ఆహ్వానం పలికారు. గవర్నర్‌ను ఆహ్వానించిన కార్యక్రమంలో సిఎం కెసిఆర్‌తో పాటు మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్సీ లు,ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధులు,సిఎస్,ఉన్నతాధికారులు,దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. అప్పటికే కొనసాగుతున్న పూజా కార్యక్రమాల్లో సిఎం,గవర్నర్ పాల్గొన్నారు. చండీయాగం,పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం శ్రీనల్లపోచమ్మ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అదే సందర్భంలో ఆలయ ప్రాంగణంలలోని అనుబంధంగా ఉన్న శివాలయం, ఆంజనేయ స్వామి మందిరాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**నూతన చర్చి ప్రారంభోత్సవం**

దేవాలయంలో శాస్త్రోక్తంగా జరిగిన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న అనంతరం సిఎం కెసిఆర్, గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్‌తో కలిసి నూతనంగా నిర్మించిన చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్,ఇతర ప్రజాప్రతినిధులు సిఎం,గవర్నర్‌లకు స్వాగతం పలికారు. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ రిబ్బన్ కట్ చేసి సిఎం కెసిఆర్, ఇతర ప్రజాప్రతినిధులు,అధికారులతో కలిసి చర్చిలోకి అడుగు పెట్టారు. బిషప్ ఎమ్‌ఎ డానియేల్ బైబిల్ పఠనం అనంతరం సిఎం కెసిఆర్ సమక్షంలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ కేక్ కట్ చేసి ఎంఎ డానియేల్‌కు,సిఎం కెసిఆర్‌కు అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రావు,ఎండీ ఎ.కాంతి... గవర్నర్,సిఎం కెసిఆర్‌కు మెమోంటోలు అందించారు. మైనారిటీ కమిషన్ వైస్ ఛైర్మన్ శంకర్ లూక్ బైబిల్‌ను అందించారు. అనంతరం సిఎస్ఐ బిషప్ కె. పద్మారావు, బిషప్ జాన్ గొల్లపల్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సెక్రటేరియట్ క్రిస్టియన్ అసోసియేషన్ ఎంప్లాయిస్ సభ్యులు రవి, లాల్ బహదూర్ శాస్త్రి, చిట్టిబాబు, స్వర్ణరాజు, మనోహరమ్మ,ప్రేమలీల,జేకబ్ రాస్ భూంపాగ్ తదితరులు గవర్నర్, సిఎం కెసిఆర్‌లకు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో సత్కరించారు. ఈకార్యక్రమానికి రాష్ట్రపరిధిలోని పలు చర్చిలకు చెందిన బిషప్‌లు, పాస్టర్‌లు,ఎవాంజలిస్టులు తదితరులు హాజరయ్యారు. పిజెడి కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక గీతాలు ఆలపించారు.

**మసీదు ప్రారంభం**

అనంతరం పక్కనే నిర్మించిన మసీదుకు సిఎం కెసిఆర్ చేరుకున్నారు. గవర్నర్‌తో పాటుగా వచ్చిన సిఎం ఇస్లాం సాంప్రదాయ పద్ధతిలో ఇమామ్,తదితర మత పెద్దలు స్వాగతం పలికారు. అనంతరం ఇస్లాం మత సాంప్రదాయం ప్రకారం ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో సిఎం పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల్లో సిఎం పాల్గొన్నారు. మంత్రి మహమూద్ అలీ,ఎంపీ అసదుద్దీన్ ఒవైసి, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసి సహా పలువురు ఇస్లాం మత పెద్దలు,ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

**పాల్గొన్న మంత్రులు**

ఈ కార్యక్రమంలో మంత్రులు హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, మల్లారెడ్డి, మహమూద్ అలీ, పువ్వాడ అజయ్‌కుమార్, ఎర్రబెల్లి దయాకర్‌రరావు,సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, మధుసూదనాచారి, ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ వినోద్‌కుమార్,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# వాణిజ్యం రెట్టింపు లక్ష్యం

>> మ్యంతో రెండుదేశాలు మరింత ముందుకువెళతాయని అన్నారు. ప్రధానితోపాటు గ్రీక్ ప్రధాని కిరియాకోస్ మిట్సోటాకిస్‌లు ఇరువురు సంయుక్తప్రకటనచేసారు. రక్షణరంగం, భద్రత, ఆదునిక సాంకేతికత విభాగాల్లో రెండుదేశాలు పరస్పరం సహకరించుకుంటాయని ప్రకటించారు. గ్రీస్‌పర్యటనలో ఆదేశ అధ్యక్షుడు చేతులమీదుగా ప్రధానికి గ్రాండ్‌క్రాస్‌ఆఫ్‌ది ఆర్డర్ ఆఫ్ ఆనర్ అత్యున్నత పురస్కారాన్ని ప్రధానంచేసారు. ఆదేశ అధ్యక్షుడు కాతేరినా ఎన్ సాకెల్లారకోపోలోవ్ చేతులమీదుగా ప్రధాని ఈ అవార్డు అందుకున్నారు. రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక బంధం దినదినప్రవర్ధమానంగా వృద్ధి చెందుతోందని ఇరువురుప్రధానులు అంగీకరించారు. 2030నాటికి రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక వాణిజ్యం రెట్టింపుచేసే లక్ష్యంతోఉన్నట్లు తెలిపారు. ఉగ్రవాదం, సైబర్ సెక్యూరిటీలపై రెండుదేశాలు పరస్పరం సహకరించుకుంటాయని ఎన్‌ఎస్ఎ స్థాయి చర్చలు వేదిక ఉంటుందని తెలిపారు. ప్రపంచంలోని అత్యంత ప్రాచీన నాగరికత ఉన్న దేశాల్లో భారత్, గ్రీస్ దేశాలు మాత్రమే ఉన్నాయనిఅన్నారు. సాంప్రదాయ వాణిజ్యం, సాంస్కృతిక బంధం కూడా అలాగే కొనసాగుతున్నదని పేర్కొన్నారు. గ్రీక్‌ప్రధాని కైరియాకోస్‌తోకలిసి ప్రధానిమోడీ జాయింట్ మీడియా సమావేశంలో పాల్గొన్నారు. రెండుదేశాలమధ్య వలసలు, రవాణాభాగస్వామ్య ఒప్పందం సత్వరమే జరుగుతుందని, అంతేకాకుండా వలసల్లో అత్యంత నైపుణ్యం ఉన్నవారిని రెండుదేశాలు రాబట్టుకుంటాయని చెప్పారు.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:25/08/23

DAY - SINGAM SERIES Dr No:201
1st Prize Rs.100000/- 297668
2nd Prize Rs.7000/- 39357
3rd Prize Rs.3500/-
07044 07591 16198 17703 20889
40323 47086 55540 57227 71245
4th Prize Rs.200/-
1526 2447 3806 5001 5516 5885 6551
6803 7171 7384
5th Prize Rs.100/-
0524 1531 1718 1964 3700 5361 6914
7068 8489 9763
6th Prize Rs.50/-
0215 1861 3499 4774 5936 7637 9404
0417 1871 3643 4788 5997 7789 9475
0651 1924 3661 4894 6049 7873 9545
0876 2012 3701 4898 6312 8118 9630
1011 2116 3780 5084 6329 8238 9652
1024 2152 3971 5221 6415 8447 9658
1031 2167 3996 5374 6716 8523 9717
1108 2350 4181 5402 6763 8570 9779
1173 2481 4236 5466 6859 8588 9829
1329 2789 4240 5545 7076 8772 9988
1546 2929 4401 5654 7152 8896
1560 2931 4426 5722 7249 8986
1629 3276 4461 5842 7409 9225
1686 3303 4507 5856 7516 9246
1696 3491 4639 5903 7532 9281

DAY - KUIL SERIES Dr No:201
1st Prize Rs.100000/- 889447
2nd Prize Rs.7000/- 32881
3rd Prize Rs.3500/-
17392 28577 32955 38527 40283
49773 53154 60954 80608 94041
4th Prize Rs.200/-
0564 1776 2298 3670 3773 5021 7080
7242 7664 8776
5th Prize Rs.100/-
1786 3272 4198 4765 6564 7928 8618
8684 9760 9783
6th Prize Rs.50/-
0149 1239 2925 4108 5557 7353 9167
0188 1367 3010 4117 5612 7530 9289
0235 1469 3047 4164 5665 7551 9295
0249 1539 3183 4301 5690 7635 9428
0268 1757 3195 4545 6062 7743 9578
0386 1817 3262 4584 6068 7787 9631
0442 1937 3393 4755 6087 7987 9715
0491 2031 3559 4849 6128 8030 9751
0542 2435 3622 4908 6206 8039 9946
0717 2461 3653 4915 6362 8069 9966
1102 2553 3678 4963 6372 8201
1156 2594 3732 5048 6576 8439
1182 2652 3852 5054 6838 8616
1201 2751 3861 5057 6997 8625
1223 2909 4063 5374 7007 8770

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:25/08/23

DAY - ROSA SERIES Dr No:201
1st Prize Rs.100000/- 932556
2nd Prize Rs.7000/- 38932
3rd Prize Rs.3500/-
06445 11732 18656 20791 26683
39390 73587 75876 89987 90000
4th Prize Rs.200/-
0157 1963 2678 2714 2748 3304 5282
6579 9581 9765
5th Prize Rs.100/-
1389 3560 4363 6465 6727 7185 7570
9197 9902 9915
6th Prize Rs.50/-
0013 1049 2571 4837 5937 7003 8293
0046 1094 2740 4844 5990 7105 8296
0047 1172 2917 4888 6046 7125 8340
0092 1385 3552 4959 6115 7609 8383
0207 1438 3657 5026 6147 7679 8594
0285 1618 3775 5044 6169 7773 8759
0287 1630 3845 5075 6312 7840 8940
0341 1896 3861 5243 6388 7841 9614
0381 1946 3892 5324 6574 7851 9691
0421 2167 3913 5399 6620 7858 9784
0511 2449 4059 5521 6677 7966
0558 2494 4147 5546 6694 7989
0732 2510 4161 5563 6822 8040
0863 2521 4477 5685 6838 8147
0916 2567 4493 5694 6989 8148

DAY - DEAR SERIES Dr No:201
1st Prize Rs.100000/- 349831
2nd Prize Rs.7000/- 05259
3rd Prize Rs.3500/-
17545 22963 39243 39322 40286
44213 55151 72439 83433 90503
4th Prize Rs.200/-
0591 1514 2550 3313 6370 6391 7771
7785 7925 9827
5th Prize Rs.100/-
0253 0354 2492 2926 4601 5485 5973
6452 9317 9563
6th Prize Rs.50/-
0102 1808 3070 4956 6415 7329 8839
0199 1974 3300 5003 6488 7792 9065
0222 2002 3445 5135 6519 7854 9178
0241 2097 3450 5220 6561 7935 9278
0302 2121 3566 5293 6582 7937 9427
0476 2177 3808 5423 6625 8047 9461
0493 2320 3873 5438 6707 8094 9544
0663 2407 3904 5530 6809 8169 9723
0790 2453 3922 5577 6831 8253 9790
0862 2496 4048 5583 6835 8392 9854
1125 2685 4197 5748 6887 8501
1440 2756 4432 5898 7081 8693
1483 2779 4545 5965 7102 8740
1666 2899 4613 6197 7123 8808
1736 2951 4898 6238 7161 8813

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:25/08/23

DAY - THANGAM SERIES Dr No:201
1st Prize Rs.100000/- 574623
2nd Prize Rs.7000/- 58001
3rd Prize Rs.3500/-
07730 12256 28283 34300 39258
52128 80874 87826 96189 96223
4th Prize Rs.200/-
1242 2512 3285 5334 5852 6896 7126
8411 8730 9519
5th Prize Rs.100/-
0019 2261 2957 3826 5410 5544 5588
6773 8064 9702
6th Prize Rs.50/-
0134 2125 3216 4845 6280 7503 8702
0143 2138 3458 4879 6319 7545 8862
0265 2140 3474 5002 6355 7573 8907
0325 2240 3632 5309 6677 7769 8945
0757 2465 3695 5351 6745 7775 8948
0800 2483 3746 5435 7088 7918 9163
0999 2491 3825 5597 7275 7949 9185
1066 2592 3893 5686 7299 7984 9398
1346 2706 4363 5821 7341 8182 9735
1399 2870 4377 5866 7388 8230 9801
1409 2872 4386 5877 7437 8274
1660 2912 4528 5956 7458 8368
1757 3052 4531 6104 7483 8660
1844 3098 4551 6143 7486 8670
2077 3100 4641 6208 7497 8698

DAY - VAIRAM SERIES Dr No:60
1st Prize Rs.50000/- 417569
2nd Prize Rs.7000/- 55279
3rd Prize Rs.3500/-
06192 07420 18071 28605 50382
73056 81744 81771 85723 86079
4th Prize Rs.200/-
1519 3451 3459 3724 4334 6742 7419
7830 8253 8537
5th Prize Rs.100/-
0457 1720 2622 2759 3552 4853 6037
6227 8951 9614
6th Prize Rs.50/-
0100 1463 2762 4467 5502 7191 8952
0338 1496 2796 4735 5587 7197 9122
0441 1520 2837 4974 5759 7214 9123
0461 1878 2853 4993 5885 7219 9267
0533 1911 3054 5030 5985 7411 9362
0564 1947 3083 5078 6002 7568 9412
0632 1987 3205 5133 6061 7813 9633
0693 2063 3361 5150 6167 7932 9883
0789 2113 3383 5155 6277 8108 9921
0864 2201 3567 5226 6456 8201 9979
1364 2268 3693 5230 6699 8443
1374 2482 3814 5326 6723 8589
1385 2509 3856 5444 6917 8645
1401 2670 4064 5457 6932 8674
1462 2671 4135 5496 7099 8870

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:25/08/23

DAY - NALLANERAM SERIES Dr No:201
1st Prize Rs.50000/- 875323
2nd Prize Rs.7000/- 70428
3rd Prize Rs.3500/-
02693 31493 43557 44266 55959
63771 76684 93693 93949 99869
4th Prize Rs.200/-
0260 0331 0415 2213 2478 3411 3492
4023 8452 8616
5th Prize Rs.100/-
2218 2542 2686 3197 4244 5402 6434
7213 8989 9893
6th Prize Rs.50/-
0030 2277 3335 4709 6247 7926 9142
0183 2370 3453 4865 6361 8078 9159
0416 2432 3510 4991 6455 8094 9185
0501 2440 3514 5013 6602 8236 9347
0627 2515 3559 5038 6808 8242 9509
0639 2538 3612 5040 6964 8358 9533
1237 2745 3626 5132 7088 8370 9594
1324 2835 3675 5320 7097 8410 9706
1355 2947 3727 5469 7199 8620 9899
1418 2971 3766 5505 7224 8644 9971
1778 2977 3778 5553 7230 8705
1868 2981 4084 5904 7465 8776
1954 3002 4186 5977 7726 8802
2197 3148 4275 6087 7764 8820
2271 3186 4511 6138 7771 9041

DAY - MANI SERIES Dr No:60
1st Prize Rs.50000/- 241770
2nd Prize Rs.7000/- 58247
3rd Prize Rs.3500/-
05051 12156 13319 17826 45024
47560 48590 59770 85984 96469
4th Prize Rs.200/-
2443 4035 4183 5866 7124 7283 7432
8255 8727 9152
5th Prize Rs.100/-
0421 1219 2120 2608 3104 4169 5242
5981 9061 9700
6th Prize Rs.50/-
0159 1939 2929 3919 5274 7359 9084
0176 2107 2953 4001 5287 7445 9170
0436 2124 2959 4050 5447 7626 9194
0581 2131 3025 4184 5567 7675 9511
0802 2159 3136 4244 5818 7820 9534
0834 2238 3143 4286 6001 7991 9627
0835 2319 3199 4477 6040 8203 9653
1239 2422 3247 4495 6153 8227 9860
1282 2670 3389 4556 6442 8296 9942
1369 2705 3403 4653 6691 8317 9977
1524 2754 3579 4738 6829 8461
1707 2788 3693 4940 6859 8575
1848 2816 3780 4979 6907 8645
1914 2908 3875 5035 7045 8882
1938 2919 3904 5067 7308 8895

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:25/08/23

DAY - KUMARAN SERIES Dr No:201
1st Prize Rs.50000/- 427915
2nd Prize Rs.7000/- 64335
3rd Prize Rs.3500/-
03471 04063 08230 39998 47746
69779 77495 79758 88947 91097
4th Prize Rs.200/-
3406 4222 5072 5801 7721 8018 8237
8576 8849 9145
5th Prize Rs.100/-
0476 0501 1542 3001 3684 4683 5461
5788 8050 8311
6th Prize Rs.50/-
0104 1398 2277 3991 4797 6935 8847
0125 1464 2386 4079 5112 6950 8873
0356 1710 2458 4165 5164 7095 9059
0377 1728 2506 4190 5665 7109 9107
0386 1734 2595 4214 5731 7125 9123
0505 1735 2704 4253 5737 7310 9401
0546 1944 2857 4336 5793 7337 9748
0586 1977 3282 4386 5909 7468 9832
0614 2005 3301 4449 6151 8003 9931
0691 2055 3318 4458 6245 8179 9991
0999 2073 3333 4501 6378 8220
1012 2166 3646 4506 6468 8286
1202 2193 3901 4557 6485 8306
1232 2203 3918 4722 6669 8330
1315 2205 3958 4793 6833 8620

DAY - VISHNU SERIES Dr No:201
1st Prize Rs.50000/- 645969
2nd Prize Rs.7000/- 35277
3rd Prize Rs.3500/-
06195 15583 17744 29429 32005
59282 67016 80794 81094 93310
4th Prize Rs.200/-
0445 1831 2194 3877 7029 7655 7790
8403 8638 9389
5th Prize Rs.100/-
1860 2198 2298 4019 5395 5781 6209
6645 7551 9161
6th Prize Rs.50/-
0065 1932 3139 4762 6173 7299 8765
0101 2280 3201 4794 6191 7740 8838
0353 2487 3267 4966 6258 7806 9098
0423 2528 3351 5119 6281 7845 9261
0472 2533 3418 5253 6292 8109 9264
0792 2575 3701 5274 6337 8174 9404
0895 2629 4009 5529 6505 8329 9463
0992 2641 4120 5657 6534 8365 9583
1067 2661 4132 5658 6614 8411 9637
1196 2696 4393 5680 6618 8472 9690
1407 2701 4468 5868 6646 8496
1457 2872 4560 6008 6957 8571
1603 2927 4611 6012 6987 8588
1669 3008 4693 6147 7252 8624
1755 3122 4761 6151 7259 8726

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:25/08/23

SWARNALAXMI SERIES Dr No:201
1st Prize Rs.50000/- 386733
2nd Prize Rs.7000/- 18865
3rd Prize Rs.3500/-
18499 29360 31302 31628 42534
53844 64509 75306 86491 97237
4th Prize Rs.200/-
0809 1561 2027 2568 4692 5352 6197
6399 7475 8006
5th Prize Rs.100/-
0428 0903 1225 1977 2034 3007 4367
4827 7771 8251
6th Prize Rs.50/-
0190 2355 3734 4765 5990 7892 9231
0310 2455 3832 4800 6123 7999 9406
0887 2684 3856 4891 6204 8064 9438
0905 2685 3913 4937 6352 8067 9464
0921 2758 3978 5229 6572 8173 9479
1056 2859 4071 5263 6795 8225 9745
1084 2899 4185 5384 6814 8382 9772
1101 3051 4188 5402 6830 8577 9889
1419 3152 4219 5695 6836 8659 9912
1433 3325 4335 5708 7096 8679 9975
1791 3422 4361 5756 7119 8743
1877 3547 4371 5788 7393 8884
1885 3584 4564 5816 7451 8995
1915 3669 4646 5821 7710 9003
2307 3686 4678 5966 7847 9172

DAY - LION SERIES Dr No:60
1st Prize Rs.50000/- 417244
2nd Prize Rs.7000/- 52310
3rd Prize Rs.3500/-
17637 28715 39775 41512 52966
63332 63952 74601 85599 96271
4th Prize Rs.200/-
2442 2554 2780 3210 3235 4681 7104
7134 8123 9075
5th Prize Rs.100/-
0056 0210 0956 5194 5398 5602 6290
6583 8109 9100
6th Prize Rs.50/-
0011 1676 3031 5212 6461 7746 9155
0035 1755 3106 5232 6545 7771 9353
0109 1841 3120 5410 6743 7924 9357
0174 1938 3353 5615 6795 7982 9413
0261 2110 3416 5698 6820 8088 9716
0268 2197 3597 5756 6884 8090 9796
0673 2326 3843 5844 7055 8111 9832
0717 2376 4242 5946 7094 8235 9864
0728 2382 4392 6066 7158 8388 9917
1043 2525 4418 6082 7215 8468 9983
1066 2691 4486 6094 7324 8773
1159 2778 4534 6100 7467 8910
1353 2946 4573 6164 7474 9010
1442 2992 4693 6170 7484 9138
1618 3000 4890 6192 7720 9153



శుక్రవారం ఏథెన్స్‌లో గ్రీస్ అత్యున్నత గ్రాండ్ క్రాస్ పురస్కారాన్ని ప్రధాని మోడీకి అందజేస్తున్న అధ్యక్షురాలు కాటెరీనా

# 24మందితో టిటిడి పాలక మండలి

## బోర్డు సభ్యులలో పొన్నాడ సతీష్‌కుమార్, సామినేని ఉదయభాను, తిప్పేస్వామి, శిద్దా సుధీర్‌కుమార్, మేక శేషుబాబు, గడ్డం సీతారెడ్డి ప్రభృతులు

**తిరుమల,ఆగస్టు 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరు పతిదేవస్థానం పూర్తిస్థాయి ధర్మకర్తలమండలి సభ్యుల్ని ఖరారు చేస్తూ ప్రభుత్వం శుక్రవారంరాత్రి ఉత్తర్వులు జారీచేసింది. 24మంది సభ్యులతో తాజాగా ధర్మకర్తలమం డలిని ఏర్పాటు చేసింది. 2024లో ఎన్నికలు జరగనున్నతరుణంలో పార్టీలో పనిచేసిన వారికి, పలువురు ఎమ్మెల్యేలు, ఎంపిలకు టిటిడి బోర్డులో ఈసారి అవకాశం లభిస్తుందని భావించారు. అయితే ఎన్నికల ముందు నియామకమైన ప్రాధాన్యత ఉన్న బోర్డులో కూడా మన రాష్ట్రానికి చెందిన వారితో బాటు తమిళనాడు, మహా రాష్ట్ర,కర్ణాటక నుంచి పలువురికి ప్రాతినిధ్యం కల్పిం చారు. వీరిలో డాక్టర్ కేతన్‌దేశాయి గతంలోనూ గుజరాత్ నుంచి టిటిడిబోర్డులో సభ్యుడుగా పనిచేశారు.కాగా రాష్ట్రంలో ముమ్మిడివరం, జగ్గయ్యపేట, మడకశిర నియో జకవర్గ ఎమ్మెల్యేలకు, కడపజిల్లా సిద్దవటంకు చెందిన నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఛైర్మన్‌గా పనిచేసిన, వైసిపిలో కీలకంగా ఉంటున్న సిద్దవటం యానాదయ్యకు దేవుని సేవచేసుకునే భాగ్యం కలిగింది. మాజీ ఎమ్మెల్సీ,వ్యాపారవేత్త పాలకొల్లుకు చెందినమేకశేషుబాబుకూడా బోర్డులో సభ్యుడుగా నియమితులయ్యారు. తిరుపతిలో తుడ ఛైర్మన్ టిటిడి బోర్డులో ఎక్స్ అఫిషియో సభ్యుడుగా కొనసాగుతారు. అయితే తుడ ఛైర్మన్‌గా ఇప్పటికే చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుమారుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నియమితులయ్యారు. ఆయన ప్రమా ణస్వీకారం చేయాల్సి ఉంది. దీంతో టిటిడి పూర్తిస్థాయి ధర్మకర్తలమండలి 25మంది సభ్యులతో ఏర్పాటైంది.

సాధారణంగా ఎమ్మెల్యే, ఎంపి పదవులకంటే కూడా టిటిడి బోర్డులో సభ్యుడుగా ఉండటం దేశవిదేశాల్లో ప్రత్యేక గుర్తింపు లభిస్తుంది.తాజాగా శుక్రవారం రాత్రి ప్రభుత్వం నియమించిన 24మంది సభ్యులు జాబితాలో ముగ్గురు ఎమ్మెల్యేలకు అవ కాశం కల్పించారు. ఇంకా పలువురు వైసిపి నేతలు, ఎంపిలు బోర్డులో సభ్యులుగాకొనసాగేందుకు ప్రయత్నాలు చేసినా చివరకు నిరాశే మిగిలింది. నూతన జాబితాలో పారిశ్రామికవేత్తలకు సేవాభాగ్యం లభించింది. తాజా టిటిడి బోర్డులో సభ్యులుగా ఎమ్మెల్యేలు పొన్నాడ వెంకటసతీష్‌కుమార్, ఉదయభాను సామినేని, ఎం.తిప్పేస్వామి, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ సిద్దవటం యానాదయ్య, చండే అశ్వర్థనాయక్, మాజీ ఎమ్మెల్సీ మేక శేషుబాబు, ఆర్.వెంకటసుబ్బారెడ్డి, యల్లా రెడ్డిగారి సీతారామరెడ్డి, గడిరాజు వెంకట సుబ్బరాజు, పేనాక శరత్‌చంద్రారెడ్డి, రామ్‌రెడ్డి సాముల, బాలసుబ్రమణియన్‌పళనిస్వామి, ఎస్ఆర్ విశ్వనాథరెడ్డి, గడ్డం సీతారెడ్డి, కృష్ణ మూర్తి వైద్యనాథన్, శిద్దావీరవెంకటసుధీర్‌కు మార్, సుదర్శన్ వేణు, నెరుసునాగసత్యం, ఆర్‌విదేశ్‌పాండే, అమోల్ కాలే. డాక్టర్ ఎస్. శంకర్, మిలింద్‌కేశవ్ నర్వేకర్, డాక్టర్ కేతన్‌దే శాయ్, బోరా సౌరబ్‌లు ఉన్నారు.

# చెన్నమనేని రమేశ్‌బాబు

>> కొనసాగనున్నారు. సిఎం కెసిఆర్ నిర్ణయం మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనున్నది. కాగా, విద్యాధికుడైన డాక్టర్ చెన్నమనేని రమేశ్‌బాబు,జర్మనీకి చెందిన ప్రతిష్ఠాత్మక 'హంబోల్డ్ యూనివర్సిటీ' నుంచి 'అగ్రికల్చర్ ఎకనామిక్'లో పరిశోధనలు చేసి పిహెచ్‌డి పట్టాను పొందారు. రాష్ట్ర వ్యవసాయ రంగం దినదినాభివృద్ధి చెందుతూ దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి చేరుకుంటున్న నేపథ్యంలో పరిశోధనా విద్యార్థిగా, ప్రొఫెసర్‌గా వీరికి అగ్రికల్చర్ ఎకానమి' అంశం పట్ల ఉన్న అపారమైన అనుభవం,విస్తృతజ్ఞానాన్ని రాష్ట్ర రైతాంగం,వ్యవసాయాభివృద్ధి కోసం వినియోగించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఈ నేపథ్యంలో వారు ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రికి సలహాదారురుగా వ్యవహరించనున్నారు.

# తెలంగాణలో పలు ప్రాంతాల్లో భూ ప్రకంపనలు

## ఇళ్ల నుండి బయటకు పరుగులు పెట్టిన జనం

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భూ ప్రకంపనాలు చోటు చేసుకున్నాయి. శుక్రవారం తెల్లవారు జామున భూమి కంపించింది. దీంతో ఒక్కసారిగా ప్రజలు భయ కంపితులయ్యారు. రాష్ట్రంలోని వరంగల్, కొత్తగూడెం, మణుగూరు తదితర ప్రాంతాల్లో భూ ప్రకంపనలు కలకలం సృష్టించాయి. తెల్లవారు జామున 4.45 నిముషాలకు సుమారు 5 సెకన్ల పాటు ప్రకంపనలు వచ్చాయి. దీంతో పలు చోట్ల ఇళ్లలోని వస్తువులు అటూ ఇటూ కదిలాడాయి. నిద్రలో ఉన్న ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడి లేచారు. ఏం జరుగుతోందనేది అర్థం కాక భయంతో ఇళ్లలో నుండి బయటకు పరుగులు తీశారు. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 3.6 గా ఉన్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ నిర్ధారించింది. అయితే ఈ భూ ప్రకంపనల కారణంగా ఇంత వరకూ ఎలాంటి నష్టం జరిగినట్లు సమాచారం ఏదీ అదలేదని హైదరాబాద్‌లోని సిస్మోలజీ అధికారులు చెబుతున్నారు. కాగా మణుగూరులో ఈ నెల 19వ తేదీన కూడా స్వల్ప ప్రకంపనలు వచ్చాయి. 6 రోజుల వ్యవధిలోనే మళ్లీ రావడంతో ప్రజలు ఆందోళలకు గురవుతున్నారు. ఏ క్షణాన్ని ఏం జరుగుతుందోనని భయంగా ఉంటోందని వాపోతున్నారు.

# తలవంచను.. బరిలోకి దిగుతా

>> చేశారు. నా 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఏనాడుకూడా తలవంచే పనులు చేయలేదని అన్నారు. ఈ ఎన్నికల్లో మీకోసం పోటీలో ఉంటానని, మీకోసం సేవ చేసే అవకాశాన్ని, మీ ఆశీస్సులు ఉన్నంతవరకు మీకు తోడుగా ఉంటానని పేర్కొన్నారు. అలంకారం కోసం ఆదిపత్య కోసం ఏనాడు రాజకీయాలు చేయలేదని, మంత్రిగా ఉన్న కాలంలో రోడ్లు సాగునీరు, త్రాగునీరు అన్ని విధాలుగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజల మన్ననలు పొందడం జరిగిందని అన్నారు. రాజకీయ అనుబంధాన్ని పెంచుకోవాలని భావించానని, కానీ మీ ఆదరాభిమానాలు చూస్తుంటే గోదావరి నీళ్లు తీసుకువచ్చి మీ కాళ్లు కడిగే వరకు విశ్రమించబోనని, మీచేత శభాష్ అనుకున్న తర్వాతనే శాశ్వతంగా రాజకీయాల నుంచి వైదొలుగుతానని ఆయన భావోద్వేగానికి లోనయ్యారు. ఎన్నికల్లో పోటీ చేస్తానని తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించడంతో కార్యకర్తల్లోనూ, అభిమానుల్లోనూ ఉప్పొంగేఉత్సాహం కనిపించింది. దాదాపు వెయ్యి కార్లతో నాయకన్ గూడెం నుంచి ఖమ్మంలోని గొల్లగూడెంలోని తన నివాసం వద్దకు భారీ ర్యాలీతో తుమ్మల చేరుకున్నారు. తుమ్మల నాగేశ్వరరావు ఈ ఎన్నికల్లో పోటీల్లో ఉంటారా లేదా అనే సందేహానికి తెర దించుతూ పోటీల్లో ఉంటానని స్పష్టంచేశారు. ఏపార్టీనుంచి పోటీలో ఉంటారు?ఏస్థానంనుంచి పోటీచేస్తారు అనేఅంశాన్ని మాత్రం ప్రస్తావించలేదు. దాదాపు కాంగ్రెస్ పార్టీ వైపునుంచి అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తుమ్మల అభిమానులు అభిప్రాయపడుతున్నారు. తుమ్మల నాగేశ్వరరావు సార్వత్రిక ఎన్నికల బరిలో ఉంటారని స్పష్టం కావడంతో ఖమ్మం జిల్లాలో రాజకీయం రసవత్తరంగా మారిందని చెప్పుకోవచ్చు.

# పోటాపోటీ

>> దరఖాస్తులు వచ్చాయి. ఒక అభ్యర్థి ఒకటి కంటే ఎక్కువ స్థానాలను ఆశిస్తూ కూడా బహుళ దరఖాస్తులు చేసుకున్నారు. నాగార్జున సాగర్ టికెట్టు ఆశిస్తూ కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి ఇద్దరు కుమారులు రఘువీర్‌రెడ్డి, జైవీర్‌రెడ్డిలు దరఖాస్తుచేసుకున్నారు. మిర్యాలగూడా టికెట్టు కోసం జానారెడ్డి పెద్ద కుమారుడు రఘువీర్‌రెడ్డి దరఖాస్తు చేసుకొన్నారు. గురువారం వరకు 723 మంది ఔత్సాహిక ఎమ్మెల్యే అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారు.శుక్రవారం రాత్రి ఎనిమిది గంటల వరకు 1076 మంది ఔత్సాహికులు దరఖాస్తు చేసుకున్నట్లు పార్టీవర్గాల సమాచారం. కరీంనగర్ నియోజకవర్గం టికెట్టు ఆశిస్తూ కెసిఆర్ సోదరుడు రంగారావు కుమార్తె కల్వకుంట్ల రమ్యారావు ఆమె కుమారుడు రేగులపాటి రితేష్‌రావ్ దరఖాస్తులు చేసుకున్నారు. సీతక్క, ఆమె కుమారుడు కూడా దరఖాస్తుచేసుకున్నారు. నగరంలోని ముషిరాబాద్ టికెట్టుకోసం కాంగ్రెస్ నేత అంజన్ కుమార్ యాదవ్, ఆయన కొడుకు అనిల్ కుమార్ యాదవ్‌లు పోటీగా ఆర్జీలు పెట్టుకున్నారు. సీతక్క పిఎ సుధీర్ దరఖాస్తు చేసుకున్నారు. మాజీ టిపిసిసి అధ్యక్షుడు ఎంపి ఉత్తమ్‌కుమార్ రెడ్డి హుజూర్‌నగర్ నుంచి పద్మావతి కోదాడ నుంచి పోటీ చేయడానికి మధ్యాహ్నం నేరుగా గాంధీ భవన్‌కు వచ్చి దరఖాస్తు దాఖలు చేశారు. హుస్నాబాద్ నుంచి పోటీ చేయడానికి పొన్నం ప్రభాకర్ దరఖాస్తు చేసుకున్నారు. ఎల్ బి నగర్ నుంచి పోటీ చేయడానికి ప్రచారకమిటి నాయకులు మధుయాష్కీ దరఖాస్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, జగ్గారెడ్డి,సిడబ్ల్యుసి సభ్యులు దామోదర రాజ నరసింహ, సర్వేసత్యనారాయణ, బల్మూరి వెంకట్ దరఖాస్తు చేసుకున్నారు. 119 నియోజక వర్గాలకు దరఖాస్తులు వచ్చాయి. ఒక్కొక్కనియోజకవర్గంకు సగటున 9 దరఖాస్తులు వచ్చాయి.

# ప్రభుత్వం ఉత్తర్వులు

>> ధించిన మార్గదర్శకాలు, విధి విధానాలను సంబంధిత శాఖ నుంచి జారీ చేయాలని సూచించారు. నియామకాల్లో సంబంధిత రూల్ ఆఫ్ రిజర్వేషన్, లోకల్ క్యాడర్ తదితర విషయాలను విద్యాశాఖ జారీ చేయాలని సూచించారు. రాష్ట్రంలో 5,089 టీచర్ పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ అనుమతి ఇవ్వడంతో టెట్ పరీక్ష నిర్వహించి.. ఫలితాలను నిర్వహించిన అనంతరం నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. అయితే డిఎస్‌సి ఎన్నికలకు ముందు నిర్వహిస్తారా? లేకపోతే ఎన్నికల తర్వాత నిర్వహిస్తారా? అనేది చూడాల్సి ఉంటుంది. నియామకానికి సంబంధించిన నోటిఫికేషన్ మాత్రం ఎన్నికల కోడ్ కంటే ముందే వెలువడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

**వారం - వర్జ్యం**

**26-8-2023 శనివారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి మఖ
దశమి సా.06-40; మూల తె.03-31
వర్జ్యం రా.01-58 ల 03-31
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

**వార్తాఫలం**

**మేషం:** కుటుంబ సమస్యలు పరిష్కారం. వృత్తి వ్యాపారులకు రుణాలు మంజూరు.

**వృషభం:** ఉద్యోగులకు బాగుంటుంది. అన్ని వ్యవహారాల్లో విజయం లభిస్తుంది.

**మిథునం:** విద్యార్థులకు శుభ యోగం. ఉద్యోగులకు సమస్యలుంటాయి.

**కర్కాటకం:** ఆకస్మిక సంఘటనలు జరిగే ఆస్కారం. వృత్తిలో సామాన్య విజయం.

**సింహం:** పనులు నిర్విఘ్నంగా పూర్తి చేస్తారు. ఆర్థికంగా బాగుంటుంది.

**కన్య:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. సంయమనంతో వ్యవహరించడం మంచిది.

**తుల:** ఊహించని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**వృశ్చికం:** వ్యతిరేకతలున్నా పనులు పూర్తి చేస్తారు. సామాన్య ధన లాభం.

**ధనుస్సు:** ఉద్యోగులకు బాగుంటుంది. అన్ని వ్యవహారాల్లో విజయం లభిస్తుంది.

**మకరం:** వ్యాపారులకు ఆశాజనకంగా ఉంటుంది. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కుంభం:** కుటుంబ సమస్యలు తీరుతాయి. బంధుప్రీతి పెరుగుతుంది.

**మీనం:** గృహ సౌఖ్యం. మానసిక వత్తిడికి లోనవుతారు. వ్యాపారులకు యథాతథం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# బిసి ఓట్ల కోసం 'కమలం' గాలం

- వారికి ఎక్కువ సీట్లు ఇచ్చేలా ప్రణాళిక
- బిఆర్ఎస్‌లో నిరుత్సాహంతో ఉన్న బిసి నేతలపై దృష్టి

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** తెలంగాణలో భారతీయ జనతా పార్టీ(బిజెపి) ఎక్కువ అసెంబ్లీ స్థానాలు గెలిచేందుకు తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. అందులో భాగంగా ఎక్కువ శాతం ఓటు బ్యాంకు ఉన్న బిసిలను ఆకర్షించేందుకు చర్యలు ప్రారంభించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని పార్టీలకంటే ఎక్కువ స్థానాలను బిసిలకు ఇచ్చి, బిసిలకు తాము ప్రాధాన్యత ఇస్తున్నామని ప్రకటించి సీట్లు గెలిచేలా ప్రణాళికలను చేస్తుంది. బిఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించడంలో రాష్ట్రంలో ఎన్నికల వేడి ఒక్కసారిగా పెరిగింది. ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ, ఈసారి పార్టీలు ముందస్తు చర్యలు ప్రారంభించాయి. చివరి నిమిషంలో ఏర్పడే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ముందస్తు సమీకరణాలు ప్రారంభించాయి. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే సమయంలో ఎదుర్కొనే గందరగోళం ఇబ్బందుల కంటే ముందస్తుగానే అభ్యర్థులను తేల్చేస్తున్నాయి. ఇప్పటికే బిఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించగా, కాంగ్రెస్, బిజెపిలు సైతం త్వరలోనే ప్రకటించే పరిస్థితులు ఉన్నాయి. దీంతో ముందస్తుగా ప్రకటించడం ద్వారా పార్టీలలో ఎవరు ఉండేది ఎవరు వెళ్లేది తెలిపోతుంది. పార్టీలు మారే వారి సంఖ్య కూడా పెరుగుతుంది. ఇప్పటికే బిఆర్ఎస్‌కు సంబంధించి జాబితా విడుదల అయింది. అయితే బిఆర్ఎస్‌లో చోటు దక్కని వారు ఇతర పార్టీల వైపు మొగ్గుచూపుతున్నారు. బిఆర్ఎస్‌లో నిరుత్సాహంగా ఉన్న బిసి నేతలపై బిజెపి దృష్టిసారించింది. అందులో భాగంగానే వారిని మచ్చిగా చేసుకుని పార్టీలో చేర్చుకునేందుకు తీవ్రస్థాయిలో కసరత్తు చేస్తున్నారు. బిసిలను పార్టీలో చేర్చుకోవడం ద్వారా బిసిలకు తామే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామని బిజెపి నేతలు చెప్పుతున్నారు. బిసిలకు ఎక్కువ స్థానాలు ఇస్తామని నేతలు ప్రకటిస్తున్నారు.

రాష్ట్రంలో బిసి జనాభా ఎక్కువగా ఉంది. 2.2కోట్ల వరకు జనభాలో కనీసం 50శాతం సీట్లు రావాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఏ పార్టీ అయినా సరే బిసిలకు 50శాతం సీట్లు ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. శాసనసభ్యులు, శాసనమండలిలో 50శాతం సీట్లు కావాలని కోరుతున్నారు. ఎన్నికల సందర్భంలో బిసి కులాలను, బిసి సంఘాల నాయకులను ఉపయోగించుకుంటున్నారని వాపోతున్నారు. రాజ్యాంగ ప్రకారం తమకు రావాల్సిన హక్కులు చెందవలసిన మొత్తాలను ఇవ్వడం లేదన్నారు.

అంతేకాకుండా పేద వర్గాలను బానిసలుగా చేసుకుంటున్నారన్నారు. ఇలాంటి పరిస్థితులే కొనసాగితే బిసి మనుగడ కష్టమని అంటున్నారు. ఉన్నత వర్గానికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తారన్న బిజెపి, తన మచ్చను తొలగించేందుకు ఈ సారి బిసిలకుఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అందులో భాగంగానే బిఆర్ఎస్‌లో టికెట్ ఆశించిన రాని బిసిలకు ప్రాధాన్యత ఇచ్చి, వారిని పోటీలో నిలపాలని బిజెపి భావిస్తుంది. బిసిల పార్టీల బిజెపి మార్చాలన్న ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగుతుంది. ఇటీవల బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బండి సంజయ్‌ను స్థానంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వచ్చారు. అయితే బిసిగా ఉన్న బండి సంజయ్‌ను తొలగించడం వల్ల కొంత నష్టం వాటిల్లిందని పార్టీ పెద్దలు భావిస్తున్నారు. దీన్ని సరిదిద్దడంతో పాటు ఓటు బ్యాంకు పెంచుకోవాలంటే బిసిల ఓట్లు తప్ప మరే పరిస్థితి కనిపించడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో 119 నియోజక వర్గాలలో 60 నుంచి 70శాతం బిసిలకు అవకాశం ఇవ్వాలని భావిస్తున్నారు. దీంతో పాటు మహిళా రిజర్వేషన్‌లపై బిఆర్ఎస్ స్టాండ్‌ను తిప్పికొట్టాలంటే మహిళలకు సైతం ప్రాధాన్యత పెంచాలని భావిస్తున్నారు.

బిజెపి అంటే బిసి, బిసి అంటే బిజెపి అనే రీతిగా రాష్ట్రంలో పరిస్థితులను కల్పించి, రాష్ట్రంలో అధికారాన్ని దక్కించుకునే దిశగా చర్యలు ప్రారంభించింది. అయితే కొత్త పార్టీలో వచ్చిన వారితో పాటు పార్టీలో ఉన్న బిసిలకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలంటూ నేతలు కోరుతున్నారు.



బత్తిని హరినాథ్‌గౌడ్‌కు అంత్యక్రియలు నిర్వహించిన దృశ్యం

## బత్తిని హరినాథ్‌గౌడ్‌కు ఘనంగా అంత్యక్రియలు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 25, ప్రభాతవార్త:** తీవ్ర అనారోగ్యంతో మృతి చెందిన ఉబ్బస వ్యాధిగ్రస్తులకు గత కొన్ని దశాబ్దాల కాలంగా పంపిణీ చేస్తున్న బత్తిని హరినాథ్‌గౌడ్ అంత్యక్రియలు శుక్రవారం జరిగాయి. భోలక్‌పూర్ డివిజన్ పద్మశాలి కాలనీలోని బత్తిని హరినాథ్‌గౌడ్ నివాసం నుంచి అంతిమయాత్ర ప్రారంభమైంది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల రోధనలతో స్థానికంగా విషాధచాయలు అలుముకున్నాయి. అంతిమయాత్రలో పెద్దఎత్తున గౌడ కులస్తులు, బంధుమిత్రులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. కాగా అంత్యక్రియలు బన్సీలాల్‌పేట శ్మశానవాటికలో సంప్రదాయబద్ధంగా జరిగాయి.

## సోషల్ వెల్ఫేర్ కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల రెగ్యులరైజేషన్ పట్ల టిఎస్ యుటిఎఫ్ హర్షం

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న 567 మంది కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల సర్వీసులను రెగ్యులరైజ్ చేయడం పట్ల తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యూటీఎఫ్) రాష్ట్ర కమిటీ హర్షం ప్రకటించింది. 2007 నుంచి కాంట్రాక్ట్ పద్ధతిలో నామ మాత్రపు వేతనాలతో వారు పనిచేశారు.. సర్వీసును క్రమబద్ధీకరించాలని దశాబ్ధకాలంగా ఆందోళన చేస్తున్నారని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి గుర్తు చేశారు. 2017 లో 18 రోజులపాటు సమ్మె చేశారు. ఆ సందర్భంగా వారిని రెగ్యులరైజ్ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది ఇంత కాలానికి ప్రభుత్వం హామీ నేరవేర్చినందుకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కి, రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకి టీఎస్ యూటీఎఫ్ నాయకులతోపాటు గురుకుల ఉపాధ్యాయుల విభాగం కన్వీనర్లు డి ఎల్లయ్య, ఎస్ శ్రీజన, జి రాంబాబు, పి హరీందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## పునరుత్పాదక ఇంధన వనరులపై దృష్టి సారించాలి

- గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 24, ప్రభాతవార్త:** పునరుత్పాదక ఇంధన వనరుల మీద దృష్టి సారించడం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఎస్కీ)లో నిర్వహించిన ఈ20 సమ్మిట్‌కు గవర్నర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జి20 దేశాల్లోని ఇండస్ట్రియల్ సెక్టార్‌లో నెట్‌జీరో అనే అంశంపై ఈ సదస్సును నిర్వహించారు. పారిశ్రామిక రంగంలో కార్బన ఉద్గారాలను తగ్గించే ప్రయత్నాలు, తక్కువ కార్బన్ శక్తిని స్వీకరించడం, విద్యా కార్యక్రమా లు, ప్రజల భాగస్వామ్యంతో పాటు ప్రపంచ సహకారాన్ని పెంపొందించడం వంటి అంశాలపై ఈ20 సదస్సులో చర్చించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గవర్నర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షిం చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం సమ్మిట్‌లు నిర్వహించడం ఎంతో సంతోషమన్నారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని, ప్రతి రంగంలో ఇంజనీర్స్ అవసరం ఉందన్నారు. భారతదేశంలో జీరో నెట్ కోసం ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. జీరో నెట్ మీద ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని సూచించారు. పారిశ్రామిక రంగంలో కార్బన ఉద్గారాలను తగ్గించేందుకు ప్రయత్నాలు ప్రారంభించాలన్నారు. నికర సున్నా ఉద్గారాలను సాధించడం అనే అంశం మీదే నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రయత్నాలు కొనసాగించాలని అన్నారు. ఈ సదస్సులో చర్చించే అంశాలు పారిశ్రామిక రంగంలో కార్బన ఉద్గారాలను తగ్గించడంలో క్రియాత్మక పరిష్కారాలను సూచిస్తుందని అశాభావం వ్యక్తం చేశారు. నీరు, గాలి, భూమి కలుషితం కాకుండా రక్షించడం నేడు మానవాళి ముందున్న అతిపెద్ద సవాళు అని



శుక్రవారం హైదరాబాద్‌లోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఎస్కీ)లో నిర్వహించిన జి-20 సమ్మిట్‌కు హాజరైన సందర్భంగా సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

అన్నారు. పునరుత్పాదక ఇంధన వనరుల మీద ప్రపంచ దేశాలు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా ఎలక్ట్రానిక్ వాహనాలను విరివిగా అందుబాటులోకి తీసుకురావడం ద్వారా నెట్‌జీరోను ముందుకు తీసుకురావచ్చని అన్నారు. ఈ-20 సమ్మిట్‌లో చర్చించే ఫలితాలు జి20లో చేర్చడం జరుగుతుందని అన్నారు. రాబోయే రెండు రోజుల్లో జరుగనున్న టెక్నికల్ సెషన్స్ విజయవంతం కావాలని అశించారు. ఈ కార్యక్రమంలో ది ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ అధ్యక్షుడు డాక్టర్ శివానంద్ రాయ్, అధ్యక్షుడు డాక్టర్ సూర్య ప్రకాశ్, ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ సూర్యప్రకాశ్, ఎస్కీ డైరెక్టర్ రామేశ్వర్ రావు, జి20 దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న అంతర్జాతీయ ప్రతినిధులు, ఐఈఐ కౌన్సిల్ సభ్యులు, దేశంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన సంస్థలు, కంపెనీల ప్రతినిధులతో పాటు ఎస్కీ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత, గిరిజనులకు ఆత్మగౌరవం కాంగ్రెస్ పాలనలోనే

ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మించకుండా

ఈ ప్రాంతానికి నీళ్లు రాకుండా అడ్డుకొన్నది కెసిఆర్

సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

**హైదరాబాద్, ఆగస్టు 26,ప్రభాతవార్త:** దళిత గిరిజనలు ఆత్మగౌరవంతో బ్రతికింది కాంగ్రెస్ పాలన హయాంలోనేనని, బిఆర్ఎస్ పాలనలో మానసికస్థైర్యం కోల్పోయి అభద్రతతో దళితులు బ్రతుకున్నారని సిఎల్పి నాయకుడు భట్టి విక్రమార్క ఆవేదన వ్యక్తంచేశారు. గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ఓటమి భయంలో ఉన్నారని అందుకే ఆయన ఆగం ఆగం అవుతూ ప్రజలు ఆగం కావొద్దని అనడం హాస్యస్పదం అని అన్నారు. 26న చేవెళ్ళలో జరిగే బహిరంగసభలో ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ చేస్తామనని కెసిఆర్ హయాంలో బానిస బ్రతుకు ఇక చరమగీతం పాడుదామని భట్టీ అన్నారు. ఏఐసిసి అధ్యక్షడు మల్లికార్జున ఖార్గే దళిత గిరిజన ఆత్మగౌరవ నిలిపే దిశలో శనివారం డిక్లరేషన్ ఆవిష్కరిస్తారని ఆయన చెప్పారు. కెసిఆర్ దళిత కుటుంబంకు మూడు ఎకరాల భూమి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు దళితబంధు పథకం ఇవ్వక పోగా ఇందిరమ్మ పంచిన భూములు 22.50 లక్షల ఎకరా భూములు లాక్కొని బహుళజాతి కంపెనీలకు కట్టబెట్టారని అన్నారు. కాంగ్రెస్ భూమిలేని పేదలకు భూమి పంపిణీ చేస్తే అత్యంత ప్రపంచ సంపన్నులైన అమెజాన్ సంస్థకు కెసిఆర్ దళితుల భూమలు లాక్కొని కట్టబెట్టారని దుయ్యబట్టారు. కెసిఆర్ పాలనలో బ్రతుకు దెవరువ పూర్తిగా పోయిందని బానిసల కంటే అద్వాన్నంగా బ్రతుకాల్సివస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ భూమిలేని వారికి భూమి, చదువుకొనేవారికి రెసిడెన్షినల్ విద్యాసంస్థలు, ఉద్యోగాల్లో వాటా కల్పించడానికి రిజర్వేషన్లు కల్పించినదని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్‌పై తప్పుడు ప్రచారంచేస్తూ కెసిఆర్ మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.ప్రాణాహిత చేవెళ్ళ ప్రాజెక్టు బాబా సాహెబ్ అంబేద్కర్ పేరుతో వుండటంతో దానిని కట్టకుండా కెసిఆర్ నిలిపి వేశారని ఆరోపించారు. ప్రాణహిత 28వేల కోట్ల రూపాయలు ఇస్తే నిర్మాణం పూర్తి అయ్యేదని చేవెళ్ళ కొడంగల్,తాండ వార్, వికరాబాద్ నీళ్ళు వచ్చేదని ఆయన అన్నారు. రీడిజైన్ చేసి కాళేశ్వరం నిర్మించి ఐదు లక్షల కోట్లు అప్పు చేశారని ఆయన అన్నారు. కృష్ణా నది నుంచి నీళ్ళు తీసుకొస్తానని చెప్పి పదేళ్ళు అవుతున్నా నీరుతేలేదని అన్నారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించనిదే ఓట్లు అడుగ అని అన్న కెసిఆర్ ఈ ప్రాంతంలో ఓట్లు అడగ కూడదని అన్నారు, జూరాల నుంచి లక్ష్మీదేవపల్లి రిజార్వాయర్ తరిలించేలా కెసిఆర్ చిత్తశుద్ది చూపలేదు.

## ఇక సంక్షేమ, అభివృద్ధి వేగం

కొత్త, పాత పథకాల అమలుపైనే దృష్టి

సర్కార్‌కు రూ.22 వేల కోట్ల రెవెన్యూ

భారీగా సమకూరుతున్న ఆదాయం

ఎన్నికల నోటిఫికేషన్ ముందే బడ్జెట్ ఖర్చుకు నిర్ణయం

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:**ఎన్నికల నోటిఫికేషన్ అక్టోబరు నెలలో విడుదల కానుందనే వార్తల నేపథ్యంలో తెలంగాణ సర్కార్ సంక్షేమం, అభివృద్ధిపైనే దృష్టిసారించింది. ప్రధానంగా కొత్త, పాత పథకాలను అమలు చేయడం ప్రధాన లక్ష్యంగా ముందుకు వెళుతోంది. ఇందుకు అవసరమైన నిధులు భారీగా సమకూరుతున్న నేపథ్యంలో ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే బడ్జెట్‌లో కేటాయించిన నిధులను ఖర్చు చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలియవచ్చింది. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ఖజానాకు నిధులు పెద్ద ఎత్తున సమకూరుతున్నాయి.

ప్రధానంగా భూముల వేలం, మద్యం దుకాణాల వేలం, ధాన్యం వేలం ద్వారా పన్నేతర ఆదాయం భారీగా ఖజానాకు చేరుతోంది. వీటి ద్వారా దాదాపు 22 వేల కోట్ల రూపాయలకు పైగా పన్నేతర ఆదాయం సమకూరుతోందని ఆర్థిక శాఖ అంచనా వేసింది. ధాన్యం వేలం ద్వారా దాదాపు 5 వేల కోట్ల రూపాయలు, భూముల వేలం ద్వారా దాదాపు 15 వేల కోట్ల రూపాయలకు పైగాను, మద్యం దుకాణాల వేలం నుండి మరో 2,200 కోట్ల రూపాయలకు పైగా ఆదాయం రానుందని లెక్కకడుతోంది. దీంతో పెండింగ్‌లో, నత్తనడకన సాగుతున్న సంక్షేమ పథకాలు వేగవంతం అవుతున్నాయి. ఇందులో భాగంగా రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పంట రుణాల మాఫీని తాజాగా మళ్లీ పట్టాలెక్కించింది. 99,999 రూపాయల వరకూ ఉన్న రుణాలను తాజాగా మాఫీ చేసింది. ఈ విధంగా పెండింగ్‌లో ఉన్న పథకాలన్నింటిపై రాష్ట్ర సర్కార్ దృష్టిసారించింది. పన్నేతర ఆదాయంలో ప్రధానంగా హైదరాబాద్ ఓఆర్ఆర్ లీజునకు సంబంధించి ఐఆర్‌బి సంస్థ 7,380 కోట్ల రూపాయలను ఇటీవల హెచ్‌ఎండిఏకు ఇటీవలే చెల్లించింది. ఇదే సమయంలో కోకాపేట్ నియోపోలిస్ లే అవుట్ రెండో దశ వేలం ద్వారా మరో 3,319 కోట్ల రూపాయలు, బుద్వేల్ భూముల వేలం ద్వారా ఇంకో 3,625 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఆదాయంగా రానున్నాయి. ఇక మోకీల ప్లాట్ల విక్రయం ద్వారా మరో 121 కోట్ల రూపాయలు రానుండగా, మద్యం దుకాణాల లైసెన్స్ కోసం దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోంది. మద్యం లైసెన్స్‌ల ద్వారా భారీగా ఆదాయం సమకూరనుందని ప్రభుత్వం భావిస్తోంది. దరఖాస్తు రుసుముతో పాటు, మొదటి దఫా లైసెన్స్ ఫీజు కలిపి 2,200 కోట్ల రూపాయలకు పైగా ఆదాయం వస్తుందని అంచనా వేస్తోంది. దీంతో 99,999 రూపయలకు పైగా ఉన్న పంట రుణాలు, రెండో విడత గొర్రెల పంపిణీ, దళిత బంధు, వృత్తిదారుల లక్ష రూపాయల ఆర్థిక సాయం, మైనార్టీ బంధు, గృహలక్ష్మితో పాటు, పాలమూరు , సమ్మక సాగర్ తదితర సాగు నీటి ప్రాజెక్టుల పనులను కొంత వరకూ అయినా చేపట్టాలని సర్కార్ వడివడిగా అడుగులు వేస్తోంది.

## ప్రతి గడపకు సిఎం కెసిఆర్ సంక్షేమ పథకాలు

పాలమూరు-రంగారెడ్డితో కొడంగల్ సస్యశామలం

కాంగ్రెస్‌తో ఒరిగేదేమీ లేదు.. 50 స్థానాల్లో అభ్యర్థుల కరవు

ఆత్మగౌరవానికి ప్రతీక ఈసారి ఎన్నికలు

మంత్రులు పట్నం మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్

**కొడంగల్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** తెలంగాణా రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని, గడిచిన 9ఏళ్లలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందుతూ దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని గనుల, భూగర్భ జలాలు, సమాచార శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో మంత్రులు పర్యటించారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం అనంతరం మొదటిసారి వస్తున్న మహేందం రెడ్డికి కొడంగల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రటించిన అనంతరం తొలిసారిగా కొడంగల్‌కు విచ్చేసిన పట్నం నరేందర్‌రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు, శాసన మండలి డిప్యూటీ చెర్మేన్ బండ ప్రకాష్, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డిలకు నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో గజమాలతో ఘన స్వాగతం పలికారు. స్థానిక బండల ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు పార్టీ నాయకులు,కార్యకర్తల మధ్య స్వాగత ర్యాలీ కొనసాగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి అక్కడే ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. 60 యేళ్ల అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏం ఒరగబెట్టిందని ప్రశ్నించారు. మరోపక్క ప్రస్తుతం అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎలాంటి ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారో తెలంగాణ ప్రజలకు వివరించాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ వారు కేవలం అధికారం కోసమే పాకులాడుతారని తెలిపారు.ప్రస్తుతం కాంగ్రెస్‌లో కొత్త బిచ్చగాడైన పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిచ్చోడి చేతికి రాయి అందించినట్లుగా సీఎం అవుతానని పగటి కలలు కంటూ పగటి వేషగాడిలా కొడంగల్‌కు వస్తున్నట్లు ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు 50 నియోజకవర్గాల్లో అభ్యర్థులు లేరన్నారు. అభ్యర్థులే కరువైన కాంగ్రెస్ అధికారంలో రావడం ఎలా సాధ్యమన్నారు. గతంలో రెండుసార్లు కొడంగల్ ప్రజలను మోసం చేసి ఎమ్మెల్యేగా గెలిచాడని, అయినప్పటికి ఏనాడు ప్రజల సంక్షేమానికి కృషిచేయలేదన్నారు. ఈసారి కూడా ఆయనకు పరాభవం తప్పదని అన్నారు. ఆయనకు తోడు మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో చేరి నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నాడన్నారు. అధికారంలోకి రాకముందే రేవంత్‌రెడ్డి చిన్న జాతుల వారిని హేళనగా కొడంగల్‌నియోజకవర్గం కర్ణా టక, మహారాష్ట్ర,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సరిహద్దుగా ఉండడంతో అన్ని రంగాల్లో వెనుబడిందిని,ఇందుకుగాను సీఎం కేసీఆర్ పెద్ద మనస్సుతో కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేస్తూ అభివృద్దికి నాంది కల్పించినట్లు తెలిపారు. త్వరలో పాలమూరు-రంగారెడ్డి పథకంలో కొడంగల్ నియోజకవర్గం సస్యశామలం కానుందని, ఇందుకు సంభందించిన పనులు య్యు ప్రాతిపదికన కొనసాగుతున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్ధిని గెలిపించుకొని మరింత అభివృద్దికి పునాది వేయాలని అన్నారు.అనంతరం పట్టణ శివారులోని సిద్దనొంపు దేవాలయ సమీపంలోని ప్రభుత్వ స్థలంలో కేటాయించిన ముదిరాజ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.



అంబేద్కర్ చౌరస్తాలో గజమాలతో మంత్రులను సన్మానిస్తున్న దృశ్యం


తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (LA) శాఖ

ఫారం-VI

కలక్టరేట్ :: మహబూబ్‌నగర్

ప్రాథమిక ప్రకటన

(30/2013-చట్టం యొక్క సెక్షన్-11(1) మరియు (నిబంధన-19 యొక్క ఉప-నిబంధన (1) చూడండి)

నెం. Rev/G1/LAG/0008/2023-G-Section తేదీ: 01.08.2023

మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలము చివేరు గ్రామములో గల ఎక॥1-06 గుం॥ల విస్తీర్ణము గల భూములు ప్రజా ప్రయోజన కార్యములకు అనగా మహాత్మాగాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం క్రింద కెనాల్ నిర్మాణానికి ప్రజాప్రయోజనం నిమిత్తం అవసరముగా యున్నదని తెలంగాణ ప్రభుత్వము/జిల్లా కలెక్టరుగారు భావించియున్నారు. ప్రభుత్వము జీ.ఓ.ఎం.ఎస్.నెం. 51, ఇరిగేషన్ మరియు CAD (LA R&R/A2) శాఖ తేదీ: 25.07.2017 ప్రకారముగా మహాత్మాగాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం భూసేకరణ, పునరావాసం మరియు పునర్నిర్మాణ చట్టం, 2013 యొక్క ఛాప్టర్-II మరియు III క్రింద సరియగు నష్టపరిహారము మరియు పారదర్శకత క్రింద మినహాయించబడినది. కావున తెలుపబడిన చట్టం యొక్క 4(1) సెక్షన్ క్రింద సామాజిక ప్రభావ నిర్ధారణ అధ్యయనం చేపట్టబడలేదు. భూసేకరణ కారణంగా ఏ కుటుంబాలు కూడా తరలించబడవు. ప్రభావితం అయిన కుటుంబాల పునరావాసం మరియు పునర్నిర్మాణం కొరకు అదనపు కలెక్టరు (రెవిన్యూ) వారు ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్‌గా నియమింపబడినారు.

కావున మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలము, చివేరు గ్రామములో కొద్ది హెచ్చుత గ్గులతో ఎక॥1-06 గుం॥ల భూమి ప్రామాణిక కొలతగా గుర్తింపబడినది. దీని యొక్క వివరము ఈ దిగువన ఇవ్వబడి, సేకరించబడుచున్నది.

గ్రామం: చివేరు మండలం: మిడ్జిల్ జిల్లా : మహబూబ్‌నగర్

| ప. సెం. నెం. | సర్వే నెం. | మెట్ట ఐ.డి/ తరి | భూమి తరహా | సేకరించు చున్న భూమి (ఎ.ల్లో) ఎ.గుం.లు | ఆసక్తి గల వ్యక్తి పేరు మరియు చిరునామా | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | కట్టడములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 1 | 164 | మెట్ట | పట్టా | 0.16<br>0.08 | రాసుమల్ల మాసయ్య<br>తండ్రి : రాసుమల్ల నాగయ్య<br>గుడిసె క్రిష్ణయ్య<br>తండ్రి : చంద్రయ్య<br>కె. నాగమ్మ భర్త : జంగయ్య (పట్టాదారు) | | | | | | |
| 2 | 294 | మెట్ట | పట్టా | 0.04 | చంద్రశేఖర రావు<br>తండ్రి : శ్రీనివాస్‌రావు (0.02)<br>రాజశేఖర్ రావు<br>తండ్రి : శ్రీనివాస్‌రావు (0.02) | | | | | | |
| 3 | 295 | మెట్ట | పట్టా | 0.03 | చంద్రశేఖర రావు<br>తండ్రి :శ్రీనివాస్‌రావు(0.01½)<br>రాజశేఖర్ రావు<br>తండ్రి :శ్రీనివాస్‌రావు(0.01½) | | | | | | |
| 4 | 296 | మెట్ట | పట్టా | 0.10½ | చంద్రశేఖర రావు<br>తండ్రి :శ్రీనివాస్‌రావు(0.05½)<br>రాజశేఖర్ రావు<br>తండ్రి :శ్రీనివాస్‌రావు(0.05) | | | | | | |
| 5 | 300 | మెట్ట | పట్టా | 0.04½ | చంద్రశేఖర రావు<br>తండ్రి :శ్రీనివాస్‌రావు(0.02)<br>రాజశేఖర్ రావు<br>తండ్రి :శ్రీనివాస్‌రావు(0.02½) | | | | | | |
| | | | మొత్తం | 1.06 | | | | | | | |

ఈ ప్రకటనకు సంబంధించిన వారందరి ఎరుక నిమిత్తము భూసేకరణ చట్టం 2013 యొక్క (యాక్ట్ నెం.30 ఆఫ్ 2013) సెక్షన్ 11(1) భూసేకరణలో సరియైన నష్టపరిహారం మరియు పారదర్శకత, పునరావాసం మరియు పునర్నిర్మాణము మేరకు జారీ చేయబడినది.

భూముల యొక్క ప్లానును జిల్లా కలెక్టరు మహబూబ్‌నగర్ మరియు ప్రత్యేక ఉప కలెక్టరు LA R&R, యూనిట్-II, నీటిపారుదల ప్రాజెక్టు, మహబూబ్‌నగర్ వారి కార్యాలయాల్లో పరిశీలన నిమిత్తము ఉంచబడినది మరియు దానిని అన్ని పనిదినాలలో కార్యాలయ పనివేళలయందు తనిఖీ చేసుకొనవచ్చును. జిల్లా కలెక్టరు/మహబూబ్‌నగర్/ కలెక్టరు-కమ్- ప్రభుత్వము, ప్రత్యేక ఉప కలెక్టరు, LA R&R, యూనిట్ II, నీటిపారుదల ప్రాజెక్టు, మహబూబ్‌నగర్ వారిని, వారి సిబ్బందిని పని వారిని చట్టం యొక్క విభాగము (12) యందు తెలుపబడిన విధంగా సర్వే చేయబడిన భూమి యందు ప్రవేశించి, ఏదేని భూమిని కొలుచుటకు, త్రవ్వుటకు లేదా భూమిలో బోర్ వేయుటకు మరియు వారి పనిని సక్రమంగా నిర్వహించుటలో అన్ని పనులను చేయుటకు నియమించుచున్నది.

చట్టం యొక్క విభాగం 11(4) క్రింద ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి కలెక్టరుగారి ముందస్తు ఆమోదం లేకుండా ఇట్టి భూమి విషయంలో ఏ వ్యక్తి కూడా ఎటువంటి లావాదేవీలు జరుపుటగానీ, భూమి యొక్క విక్రయము/కొనుగోలుకు సంబంధించి లావాదేవీలు గానీ, అభ్యంతరములు తెలుపుటగానీ చేయరాదు.

ఇట్టి భూసేకరణకు సంబంధించి ఏవేని అభ్యంతరాలు ఉన్నట్లయితే చట్టపు విభాగము (15) యందు తెలిపిన విధంగా వ్యక్తిగతంగా ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 (అరవై రోజుల)లోపు మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌గారి ఎదుట తెలుపుకొనవలెను.

సం/- ప్రత్యేక ఉప కలెక్టరు, LA R&R, యూనిట్-II, నీటిపారుదల ప్రాజెక్టులు, మహబూబ్‌నగర్.
సం/- అదనపు కలెక్టరు, (రెవిన్యూ) మహబూబ్‌నగర్
సం/-రవి గుగులోతు ఐఏఎస్., జిల్లా కలెక్టరు మహబూబ్‌నగర్

DIPR.NO: 567/LA/PP/Advt/Pub/2023-24


## రాజ్యాధికార సాధన దిశగా ముందడుగు వేయాలి

- బిజెపి ఎన్నికల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్



సభలో మాట్లాడుతున్న బిజెపి ఎన్నికల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), ఆగస్టు 25, ప్రభాతవార్త:** రాజ్యాధికార సాధన దిశగా ముందడుగు వేయాలి బీసీ రిజర్వేషన్ల ప్రదాత బీపీ మండల్ మనవడు, ఢిల్లీ విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ సూరజ్ మండల్ యాదవ్ పేర్కొన్నారు. అఖిలభారత యాదవ మహాసభ, యాదవ విద్యావంతుల వేదిక, యాదవ సంఘం ఐక్య కారణంగా ఆచరణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నాగోల్‌లో యాదవ యుద్ధభేరి సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాదవుల జనాభా ప్రకారం రాజకీయ పార్టీలు అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. యాదవుల సంక్షేమం కోసం చేపట్టే కార్యక్రమాలు స్పష్టం చేయాలన్నారు. దేశంలో అత్యధిక జనాభా గల ఏకైక కులం యాదవులదని, దేశంలో 20 శాతం ఉన్న యాదవ నాయకుడు ప్రధానమంత్రి కావాల్సిన అవసరముందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 18 శాతం జనాభా ఉన్నప్పటికీ రాజకీయ ప్రాతినిధ్యం నామమాత్రమని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని, ఐదుగురికి ఎమ్మెల్యేలను, ఒకరిని రాజ్యసభ సభ్యుడుగా చేసిందని గుర్తు చేశారు. స్థానిక సంస్థలలో అనేక మంది యాదవులకు అవకాశాలు కల్పించిందని, యాదవుల కోసం తాను పాటు పడతానని చెప్పారు. యాదవులలో ఐక్యత కోసం ప్రతి జిల్లా కేంద్రంలో జన్మాష్టమి, దీపావళి సదర్ వేడుకలు పెద్ద ఎత్తున జరుపుకోవాలని కోరారు. త్వరలో హైదరాబాద్ నగరంలో 25 లక్షల మంది యాదవులతో భారీ బహిరంగ సభ నిర్వహించి సత్తా చాటుతామన్నారు. బీజేపీ ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ బీసీల లైన్ తీసుకుంటుందని, వచ్చే ఎన్నికలలో టికెట్ల కేటాయింపులో గొల్ల కురుమలతో పాటు అన్నీ బీసీ, ఎంబీసీ కులాలకు సముచిత ప్రాధాన్యం కల్పిస్తుందని వెల్లడించారు. రాష్ట్రంలో బీసీల రాజ్యాధికారంలోనే బీసీల జనగణన తేల్చుకుందామని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల బీ - ఫామ్ కోసం బిక్కు బిక్కుమనే పరిస్థితి దాపురించిందని, బీసీలే బీ ఫామ్ లు ఇచ్చే పరిస్థితి రావాలని ఆకాంక్షించారు. అధికార బీఆర్ఎస్ పార్టీ కురుమలు, ముదిరాజ్, ఎంబీసీలకు ఒక్క స్థానాన్ని ఇవ్వలేదని గుర్తు చేశారు. బడుగుల బాధలు బడుగులకే తెలుస్తాయని, వారే పరిష్కరించుకుంటారని చెబుతూ రాష్ట్రంలో బడుగులకు రాజ్యాధికార ఆశలు చిగురిస్తున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మాజీ ఎంపీ వి. హనుమంతరావు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలు విడిపోయి ఉన్నారని, బలగం సినిమాలో మాదిరిగా బీసీలందరూ ఏకమై రాజ్యాధికారం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సభలో రాజ్యసభ సభ్యుడు బడుగు లింగయ్య యాదవ్, చలకాని వెంకట్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, వద్దే వెంకటేశ్వర్లు, చింతల రవీంద్రనాథ్ యాదవ్, ఆర్. లక్ష్మణ్ యాదవ్, బలరాజ్ యాదవ్, మురళి యాదవ్, చిన్న శ్రీశైలం యాదవ్, జాజయ్య యాదవ్ పాల్గొన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ & ట్రైనింగ్, తెలంగాణ: హైదరాబాద్

ప్రకటన

నం: SBTET-ACCT/A1/40/2019-అకౌంట్స్ విభాగం, తేది: -08-2023

పై కార్యాలయం "ఇన్సూరెన్స్ ఆఫ్ గ్రూప్ మెడిక్లైమ్ పాలసీ" (బోర్డ్ యొక్క రెగ్యులర్ మరియు రిటైర్డ్ స్టాఫ్‌కు) పని నిమిత్తం నియామకం కోరుతోంది. ఈ టెండర్‌లో పాల్గొనడానికి ఇష్టం ఉన్న కాగోరు ఏజెన్సీలు sbtet.telangana.gov.in పోర్టల్ దర్శించవచ్చును. టెండర్ లింక్ (https://sbtet.telangana.gov.in/index.html#!/index/Tenders) తదుపరి వివరాలకు. బిడ్స్ దాఖలుకు చివరి తేది: 30.08.2023 మ.02.00 గం.

DIPR.No.1425-DP/CL/Advt/1/2023-24, తేది: 25.08.2023 సం/- సెక్రటరీ

వార్త

ఎలా పొందాలో తెలుసుకుంటే, అనంతమైన శక్తి మనిషికి అందుబాటులో ఉంది.

-ఆడమ్స్ బెక్

# విస్తరిస్తున్న ఆర్థిక నేరాలు!


దొంగతనంబు నందు, రతనంబు నందు భాగ్యవంతునికి ఏదైనా బాధ లేదు అన్నారు పెద్దలు. ఏ సందర్భంలో, ఏ అనుభవంతో, ఎవరిని ఉద్దేశించి ఈ లోకోక్తి పుట్టిందో కానీ ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే వారు చెప్పింది నిజమేమోనని అనిపిస్తుంది. మన రాజ్యాంగ నిర్మాతలు ఇవేమీ దృష్టిలో పెట్టుకోకుండా కుల,మత, వర్గ బేధాలు లేకుండా అందరికి సమానంగా వర్తించే విధంగా శాసనాలతో రాజ్యాంగాన్ని రూపొందించారు. అవి నిష్పక్షపాతంగా అమలు చేస్తారని ఆశించారు. కానీ అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడిలకు లొంగో లేదా దక్షిణలకు ప్రలోభపడో చట్టాన్ని తమకు అనుకూలంగా మల్చుకుంటారని నాటి రాజ్యాంగనిర్మాతలు ఊహించలేకపోయారేమో. ఫలితంగా వందలాది కరుడు గట్టిన నేరస్తులు ప్రజలను దగా చేసి కోట్లాది రూపాయలు దోచుకుంటున్న వైట్‌కాలర్ నేరస్తులు తప్పించుకోగలుగుతున్నారు. సమర్థవంతంగా దర్యాప్తు చేసి, పటిష్టంగా రికార్డులు తయారు చేసి, అవసరమైన సాక్ష్యాలను కోర్టు ముందు ఉంచి నేరాన్ని రుజువు చేయడంలో విఫలమవుతున్నారు. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావం వల్ల దర్యాప్తు సక్రమంగా ముందుకు నడవకపోతే మరికొన్ని సందర్భాల్లో అధికారులే కేసులు వీగిపోయే విధంగా రికార్డులు తయారు చేస్తున్నారు. మరికొన్ని సందర్భాల్లో అధికారులు సకల అవస్థలుపడి కోర్టుల ముందు రుజువుకు సర్వం సిద్ధం చేసినప్పుడు పాలకపెద్దలే కొందరు ఏకంగా ఒక్క కలం పోటుతో కేసును ఉపసంహరిస్తున్నారు. అలాంటి ప్రభుత్వ చర్య సమర్థవంతంగా దర్యాప్తు చేసే అధికారుల్లో నిరాశా నిస్పృహలను పెంచుతుంది. దీనికితోడు ఆనాటి పరిస్థితు లకు అనుగుణంగా తయారు చేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలను కాలానుగుణంగా సవరించాలనే పోలీసు అధికారుల వాదన కూడా సమంజసమే. ఇప్పుడుతాజాగా కేంద్రప్రభుత్వం ఐపిసి, సిఆర్‌పిసిలో సమగ్ర మార్పులు, సవరణలకు నడుం కట్టింది. ఈ మేరకు పార్లమెంటులో చర్చకు ప్రవేశపెట్టేందుకు సంసిద్ధమైంది. చర్చోపచర్చలు జరిగిన తర్వాత అన్ని కోణాల్లో పరిశీలించిన పిదప వచ్చే సమావేశాల్లో మార్పులకు నాంది పలకవచ్చునని ఊహిస్తున్నారు. కానీ ఉన్న నిబంధనలను చట్టాలనుఏమేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారన్నదే ప్రశ్న. ధనిక,పేద తేడాలు లేకుండా ఎంతవరకు చిత్తశుద్ధితో వ్యవహరించగలుగుతున్నారన్నదే ముఖ్యం. ఏ అండలేని నిరుపేదలు పోలీసు స్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తున్నారో ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. ఇక దేశవ్యాప్తంగా అనేక బోగస్ ఫైనాన్స్ కంపెనీలు పెట్టి లక్షలాది మంది అమాయకుల కష్టార్జితాన్ని కోట్లల్లో కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలం పాటు సంపాదించుకున్న డబ్బు పోగొట్టుకొని న్యాయం చేసేవారు లేక బాధితుల వేదన అరణ్యరోదనగా మారి కొందరు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే గత పదేళ్లలో కనీసం పది హేనువేల కోట్లకుపైగా ఫైనాన్స్‌కంపెనీలు, చిన్నచిన్న చిట్‌ఫండ్ కంపెనీలు ప్రజలను మోసం చేసి దోచుకున్నట్లు అనధికార లెక్కలు చెబుతూనే ఉన్నాయి.ఇరవైఐదు లక్షల రూపాయలు మొదలుకొని రెండువందల యాభైకోట్లవరకు మోసం చేసిన ఫైనాన్స్‌కంపెనీల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడంలో పోలీసులు సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారు. ఇవేకాదు రకరకాల మోసాలు పెరిగిపోతున్నాయి. ఒకే ప్లాట్‌ను ఇద్దరి,ముగ్గురికి అమ్ముతూ కొన్నిసార్లు అయితే లేని ప్లాట్లను విక్రయించడం ఇలా ఇళ్లస్థలాల అమ్మకాల్లో ఘరానా మోసం చేసిన పెద్దలెందరో నిర్భయంగా తిరుగుతున్నారు. ఇక నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ లక్షలాది రూపాయలు వసూలు చేసుకుంటూ దగా చేస్తున్న దళారుల సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. ఏదోరకంగా డబ్బు సంపాదించగలిగితే తమను ఎవరూ ఏమీ చేయలేరనే భావన రోజురోజుకు విస్తరిస్తున్నది. అందుకే ఒకరిని చూసి ఒకరు పోటీపడి ప్రజలను మోసం చేసి కోటీశ్వర్లు అయిపోతున్నారు. ఈ విషయాల్లో బాధితులు కొందరు పోలీసు స్టేషన్‌కు వెళ్లితే న్యాయం సంగతి ఎలావున్నా అసలు కేసు నమోదు చేసుకోవడానికి కూడా కొందరు అధికారులు ఇష్టపడడం లేదు. మమ్మల్ని అడిగి ఇచ్చావా?లాభం వస్తే మావద్దకు వచ్చేవాడివా? అంటూ రకరకాల ప్రశ్నలవర్షం కురిపించి బాధితులు మళ్లీస్టేషన్‌కు రాకుండా చేసిపంపుతున్నారు. అంతేకాదు ఇది పూర్తిగా సివిల్ తగాదా అని జోక్యంచేసుకోవడానికి వీల్లేదని, కోర్టుకువెళ్లి కేసుపెట్టి వసూలు చేసుకోమని సలహాలు ఇస్తున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో రాజకీయ ఒత్తిడో లేక మరే రకమైన కారణా లతో కేసు నమోదు చేసి చర్యలు చేపడుతున్నారు. అయితే ఇలాంటి ఫిర్యాదులన్నీ నమోదు చేస్తే పోలీసులు వేరే పనిచేయలేరనే వాదన కూడా తోసిపుచ్చలేం. పెరిగిన నేరాలతోపాటు పోలీసులకు కూడా బాధ్యతలు పెరిగిపోయా యనడంలో సందేహం లేదు. ముఖ్యంగా వివిఐపి బందో బస్తులోనే ఎక్కువ సమయం గడపాల్సి వస్తున్నది.ఆయా ప్రాంతాల్లో దోపిడీలు జరుగుతున్నా, అరాచకశక్తులు విజృంభించడంతో శాంతిభద్రతలు క్షీణించినా పర్వాలేదు కానీ వివిఐపి పర్యటనలో ఏమాత్రం పొరపాటు జరిగినా తమ ఉద్యోగానికి ముప్పుతప్పదన్న భావనతోనేప్రజా సమస్యలను విస్మరించి నేతలసేవవైపు మొగ్గుచూపుతున్నారు. అందుకే సాధ్యమైనంతవరకు ఇలాంటి ఫిర్యాదు లన్నింటిని నమోదు చేసుకోవడానికి ఇష్టపడడం లేదు. ఫలితంగా నేరాలు పెరిగిపోతున్నాయి. అమాయకులు అన్నివిధాలుగా నష్టపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకొని ఈ మోసాలకు అడ్డుకట్టవేసేందుకు అవసరమైనా చర్యలు తీసుకోవాలి.

మనుషులకు వారి అవసరాలు గుర్తుంటాయేకాని, సామర్థ్యాలు గుర్తుండవు.



నెపోలియన్

ప్రతి మనిషీ కావలసినవాడే. కాకపోతే ఏ మనిషీ ఎక్కువగా కావలసినవాడు కాదు.



ఎమర్సన్

## ప్రజావాక్కు



### ఉపాధ్యాయులకు గుర్తింపు కార్డులేవి?

తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే అసలైన ఉపాధ్యాయు లకు బదులు నకిలీ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని ప్రభుత్వ ఉపాధ్యాయులందరికీ గుర్తింపు కార్డులు ఇస్తామని విద్యాశాఖాధికారులు చెప్పిన విషయం ఇంకా వాస్తవ రూపం దాల్చటం లేదు. రెండేళ్ల క్రితమే ఉపాధ్యాయుల ఫొటో, ఇతర వివరాలు అన్నీ సేకరించి ఇంటర్నెట్‌లో నిక్షిప్తం చేసుకున్నారు. ఐడెంటిటీ కార్డులతయారీకి ఒప్పందం కుదుర్చుకుని ఒక ప్రైవేట్ సంస్థకు అప్పచెప్పమంటున్నారు.కాని విద్యాశాఖాధికారుల మాటలు నమ్మకం కలిగించేవిగా లేవు. ఇకనైనా రాష్ట్రంలోని నకిలీ ఉపాధ్యాయులను ఏరివేసే కార్యక్రమంలో భాగంగా అసలైన ఉపాధ్యాయులకుగుర్తింపు కార్డులువెంటనే జారీచేయాలి.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

### సబ్సిడీ తగ్గింపు

పోషక విలువలు గల ఎరువులపై ఇస్తున్న సబ్సిడీని తగ్గించాలని కేంద్రం నిర్ణయించడం రైతుల పాలిట అశనిపాతం. రుతుపవనాల రాక ఆలస్యమవుతుందన్న వార్తలు రైతుల్లో గుబులు పుట్టిస్తున్న తరుణంలో ఇటువంటి నిర్ణయం వెంటనే ఉపసంహరించుకోవాలి. ప్రభుత్వ నిర్ణయం వలన ఎరువుల ధరలు పెరుగుతాయి. రైతులు ప్రకృతి వైపరీత్యాల వల్ల విపరీతంగా నష్టపోతున్నారు. ముఖ్యంగా అకాల వర్షాలు, వర్షాభావ పరిస్థితులు వలన రైతులకు పెట్టుబడి వ్యయం కూడా లభించడం లేదు. ఎరువుల వాడకం అధికం కావడం వల్ల రైతుల పెట్టుబడి వ్యయం బాగా పెరిగిపోయింది. నీటి సౌకర్యాలు పెరిగినా ఆ మేరకు ఎరువులు, క్రిమిసంహారక మందుల వ్యయం తడిసి మోపెడు కావడం వల్ల రైతులకు వ్యవసాయం గిట్టుబాటుకావడం లేదు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### గుత్తేదారునిదే బాధ్యత?

పోలవరం ప్రాజెక్టునిర్మాణంలో జరిగినలోపాలకు, జాప్యానికి గుత్తేదారుడే బాధ్యుడు! రాష్ట్రానిదే బాధ్యత అని కేంద్రం స్పష్టం చేసిన నేపథ్యంలో రివర్స్ టెండర్ ద్వారా నిర్మాణ బాధ్యతలు తీసుకున్న గుత్తేదారు జరిగిన జాప్యానికి, నాణ్యతా ప్రమాణాలు పాటించనందువలన జరిగిన నష్టానికి పూర్తి బాధ్యత గుత్తేదారునిదే. రాష్ట్ర పాలకులు ఈ విషయంలో రాజీ పడకూడదు. పాలకుల తప్పుడు నిర్ణయాలకు, ప్రజలపై భారం పడకూడదు.

-జి. రామకృష్ణ, నల్గొండ జిల్లా

### విద్యాసంస్థల్లో కుల వివక్ష?

రాష్ట్రంలోని కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థల్లో కుల వివక్షత రోజురోజుకు ఎక్కువ అవుతుంది. గత కొన్నిసంవత్సరాల క్రితం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కాలంలో జరిగినట్లుగా దళిల విద్యార్థులను క్లాస్‌రూమ్‌లలో వారు ప్రయాణించే స్కూల్ బస్సులలో నిలబెట్టి ప్రయాణించడం అది ఏమిటని ప్రశ్నిస్తే దళిత విద్యార్థులనుస్కూల్ బస్సు ఎక్కనీయకపోవడం జరుగుతుంది. పాఠశాలలో మంచినీళ్లు ఇవ్వడం లేదు. హామీ పత్రం ఇచ్చే విధంగా తెలంగాణ రాష్ట్రవిద్యాశాఖ కృషిచేయాలి. కుల వివక్షత చూపిన యజమానికి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టంకింద కేసు నమోదు చేయాలని ఎస్సీ,ఎస్టీ పేరెంట్స్ విద్యాశాఖకువిపన్నం చేస్తున్నది.

-రాపాక వీరందర్, జనగాం

### ధరలను అదుపులో ఉంచాలి

దేశంలో ఆర్థికపరిస్థితి బాగుపడాలంటే రూపాయి విలువ సరైన స్థితిలో నిలబడాలి. అలా జరగాలంటే ఆహారధాన్యాల ఉత్పత్తి ఎక్కువగా జరిగి, స్థిరమైన తక్కువ ధరలలో ఉంచాలి. ధర తక్కువైనప్పటికీ రూపాయి విలువ నిలకడగా ఉంటే, ప్రజల ఆర్థిక వ్యవస్థగాని, ప్రభుత్వ ఆర్థిక స్థితిగాని దెబ్బతినదు. అలా కాకుండా నిత్యావసర వస్తువులధరలు రోజురోజుకీ పెరిగిపోతుంటే రైతులకు గాని,వ్యాపారస్తులకు గాని, ఉద్యోగులకు కాని ఎంత రాబడి ఉన్నా, సుఖజీవితం ఉండదు. అంచేత ధరలను అదుపులో పెట్టడం చాలా అవసరం. అయితే ధరలను అదుపు పెట్టే చర్యలు దేశమంతటా ఒకేలా అమలు జరగాలి. రైతుల పెట్టుబడికీ, కృషికి తగిన ఫలితం చేకూరేలా ప్రభుత్వం ధరలను నిర్ణయించాలి. అప్పుడే నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉంటాయి.

-కె.నాగేంద్ర, హైదరాబాద్

### పోలీసు వ్యవస్థ తీరు మారాలి!

గతనాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలో పోలీసుల అక్రమాలు, దుర్వినియోగం, మోసాలు, న్యాయస్థానం ఆదేశాలు బేఖాతరు చేయడం పెరిగిపోతున్నాయి. తాజాగా విశాఖలో ఓ పోలీసు అధికారిణి నోట్ల మార్పిడి మోసం కేసుల్లో పట్టుబడడం వాస్తవ పరిస్థితికి అద్దంపడుతున్నది. రాజకీయనాయకుల పైరవీలతో ఈ అక్రమాలకు అంతులేకుండాపోతున్నది. ఏ అధికారి కూడా నిజాయితీగా విధులు నిర్వహించే పరిస్థితి లేదు. గంజాయి అక్రమ రవాణాలో భూ కుంభకోణాల్లో హత్యల్లో అత్యాచారాల్లో పోలీసుల పాత్ర శృతి మించిపోయింది. ఈ దుస్థితికి పాలకులే బాధ్యత వహించాలి.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఎన్నాళ్లీ చిలుక జోస్యం?

**అమెరికా లాంటి దేశాలు ఉపయోగిస్తున్న నేషనల్ సెంటర్స్ ఫర్ ప్రిడక్షన్ కొంతమేరకైనా వాస్తవాలకు దగ్గరగా ఉండే సమాచారాన్ని అందిస్తున్నది. త్రిడి మోడల్‌గా ఉన్న ఎన్‌సిఇపి చాలా క్లిష్టమైన వాతావరణం, సముద్రాల్లో వచ్చే మార్పును నిశితంగా పరిశీలించి పసిగట్టగలుగుతుంది. అలాంటి అభివృద్ధిచెందిన సాంకేతిక పరికరాలు, పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు కచ్చితమైన సమాచారాన్ని అందిస్తూ ప్రజావిశ్వాసాన్ని పెంచుకుంటూ ఆయా దేశాలు పురోగమిస్తుంటే మనదేశంలో కాలం చెల్లిన పరికరాలతో కాలం గడుపుతున్నారు. ఎవరెన్ని చెప్పినా రైతుల్లో మాత్రం వాతావరణ శాస్త్రజ్ఞుల మాటలపై రానురాను నమ్మకాలు సన్నగిల్లుతున్నాయి.**

దామెర్ల సాయిబాబ

విశ్వాసం వ్యక్తికి అద్భుతమైన ఉత్తేజాన్ని ఇస్తుంది. కార్యోన్ముఖున్ని చేస్తుంది. ఎన్ని అడ్డంకులు వచ్చినా ఎదుర్కొంటాడు. అదే వ్యక్తికి విశ్వాసం సన్నగిల్లితే ఏ చిన్న ఎదురుదెబ్బ తగిలినా తట్టుకోలేడు. తనకుతాను సమిధైపోతాడు. అందుకే విశ్వాసం అన్నది మానవ జీవన పోరాటంలో ఎంతో ముఖ్యమైంది. ఆ విశ్వాసం దెబ్బతినే దేశంలో లక్షలాది మంది రైతులు తమను ఆదుకునేవారు ఎవరూ లేరనే నిరాశానిస్పృహలతో తమలో తాము కృంగికృశించిపోతున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్నో కార్యక్రమాలు చేపట్టినా రైతులు అంతగా విశ్వసించలేకపోతున్నారు. యేడాదియేడాదికి వ్యవసాయరంగం అంతకంతకు నష్టాల ఊబిలో దిగబడిపోతున్నది. ఐదేళ్లలో వ్యవసాయ ఆదాయం రెట్టింపు చేస్తామని కేంద్రపెద్దలు చెప్పిన మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి. రెట్టింపు సంగతి దేవుడెరుగు పెరిగిన పెట్టుబడులతో నష్టాలు మూడింతలుగా పెరిగిపోయాయి.అసలు వ్యవసాయమే గిట్టుబాటు కాకుండాపోతున్నది. ఇందుకు తోటి మనుషులు చేస్తున్న మాయాజాలం ఒక ఎత్తుఅయితే ప్రకృతి అన్నదాతపై పగబట్టి వ్యవహరిస్తున్నదేమోననిపిస్తున్నది. భారత దేశంలో రైతులు అధికశాతం వర్షాధారంపైనే ఆధారపడి సాగు చేస్తున్న విషయం తెలియందికాదు. అయితే ఈ వర్షాలు ఎప్పుడు వస్తాయో, ఏ మేరకు ఎక్కడ కురుస్తాయో అంచనాలు వేసి రైతులకు సరైన సమాచారం అందించడంలో అధికారయంత్రాంగం విఫలమవుతున్నది. కోట్లాది రైతుకుటుంబాల జీవనోపాధికి సంబంధించిన సమాచారం అందించాల్సిన వాతావరణ పరిశోధన విభాగం సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నదనే విమర్శలు ఏనాటి నుంచో ఎదుర్కొంటున్నది. అయితే కోట్లాది మంది రైతులను తప్పుతోవ పట్టించడానికే కావాలని తప్పుడు సమాచారం ఇస్తున్నారని చెప్పడం లేదు. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా రైతులకు మాత్రం సరైన సమాచారం ఇవ్వడంలో విఫలమవుతున్నారనే మాట వాస్తవం. ప్రజల్లో వాతావరణ శాఖ అంచనాల పట్ల రానురాను నమ్మకం సన్నగిల్లుతున్నది. ఎంతో మంది అనుభవజ్ఞులైన నిపుణులు, సాంకేతిక పరిజ్ఞానం ఉందని చెప్పుకుంటూ ఎందుకు సరైన సమాచారం ఇవ్వలేకపోతున్నారనేది సామాన్యులను వేధిస్తున్న ప్రశ్న. రుతుపవనాల గమనం వర్షపాత విషయంలో భారత వాతావరణశాఖ కచ్చితమైన అంచనాలు వేయలేకపోతున్నది. కేంద్ర మంత్రులు కూడా సాక్ష్యాత్తు పార్లమెంటులోనే ఈ విషయాన్ని అంగీకరించారు. వారు చెప్పే మాటలకు వేసే అంచనాలకు, జరుగుతున్న దానికి పొంతనలేకుండాపోతున్నది. ఈ యేడాది తీసుకున్నా తెలుగు రాష్ట్రాల్లో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని సెలవిచ్చారు. కానీ వారి అంచనాలు కొంతవరకు నిజమని భావించినా కురిస్తే కుంభవృష్టి లేకుంటే అనావృష్టిగా అన్నట్లుగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లోనే కొన్ని ప్రాంతాల్లో రాష్ట్ర చరిత్రలో లేనివిధంగా ఒక్కసారిగా అంచనాలకు మించి కుంభవృష్టి కురవడం, వరదలు పెరగడంతో ఆయా ప్రాంతాల్లోని ప్రజలు అతలాకుతలం అయ్యారు. భారీగా నష్టం జరిగింది. ఆ తర్వాత వాతావరణశాఖ మరో మూడు రోజులు వర్షాలని ఎప్పటికప్పుడు చెబుతున్నా గత రెండుమూడు వారాలుగా వర్షాల జాడ లేకపోయింది. తలతాకట్టుపెట్టి అప్పులు తెచ్చి లక్షలాది ఎకరాల్లో విత్తిన విత్తనాలు మాడుముఖం పట్టాయి. మబ్బులు చూసి ముంతలో నీరు పారబోసుకున్నట్లు అయిందని రైతులు వాపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో వరుణదేవుడికోసం పూజలు, పునస్కారాలు, జపాలు కూడా చేస్తున్నారు. వందలాది కోట్లు వెచ్చించి నిర్వహిస్తున్న వాతావరణ పరిశీలన కేంద్రాలు ఎందుకు సరైన సమాచారాన్ని ఇవ్వలేకపోతున్నాయి? రకరకాల లెక్కలు చెబుతున్నారు. ముప్పైఏళ్లను ఒక శకంగా అంచనా కడతారు. 1901 నుంచి తీసుకుంటే 1930 ఒక శకం. 1930 నుంచి 1960 వరకు మరొక శకం. 1960 నుంచి 1990 వరకు మరొక శకం.1990 నుంచి 2020వరకు ఇంకొక శకం. 2020-2050 వరకు మరొక శకంగా అభివర్ణిస్తారు. రెండు శకాల్లో వర్షాలు బాగాపడ్డాయి. మూడో శకంలో తిరిగి వర్షాభావం ఏర్పడిందని, నాలుగో శకంలో వర్షాలు కురిశాయి. ఐదో శకంలో

ఒక్క మాట

వర్షాభావం ఉండవచ్చునని దీనికి శాస్త్రీయ కారణాలు కూడాఉన్నాయని అంటున్నారు.సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందామని చెప్పుకుంటున్న దశలో వర్షాలుసృష్టించి కురిపించలేకపోతే పోయారు. కానీ ఎప్పుడు వస్తాయో అంచనా వేయలేని పరిస్థితులు ఉన్నట్లు ఎన్నోసార్లు రుజువైంది. గత ఇరవై ఏళ్లలో వాతావరణ శాఖ వర్షపాత అంచనాలను పరిగణనలోకి తీసుకుంటే సగం శాతం కూడా సరైన సమాచారం ఇవ్వలేకపోయింది. అంచనాలు తప్పుతున్నాయనే విషయం కాదనలేం. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం మూడురకాల వాతావరణ పద్ధతులను అనుసరిస్తున్నారు. సంగ్రహ, సంఖ్యాత్మక, గణక విధానాల్లో జోస్యాలు చెబుతున్నారు. సంగ్రహ విధానం 1950 నాటిది.వాతావరణ కేంద్రాల నుంచి పాత రికార్డులను సేకరించి, విశ్లేషణ సేకరించి క్రోడీకరించి వాతావరణాన్ని అంచనా వేసే పద్ధతిఇది. గణితశాస్త్ర ఆధారంగా ప్రస్తుత వాతావరణాన్ని బట్టి భవిష్యత్ వాతావరణాన్ని అంచనా వేసేది సంఖ్యాత్మక పద్ధతి. దీనిని 1940 నుండి అనుసరిస్తున్నారు. అయితే ఈ విధానాన్ని అనుసరించడానికి ఎన్నో ఇబ్బందులున్నాయి. ఏ చిన్న పొరపాటు జరిగినా ఫలితాలు పూర్తిగా తారుమారవుతాయి. గణాంక పద్ధతులను సంఖ్యాత్మక పద్ధతితో అనుసంధానించి ఉపయోగించడం ద్వారా దీర్ఘకాలిక వాతావరణ పరిస్థితులను అంచనా వేయడంలో మంచి ఫలితాలు వస్తాయనేది నిపుణుల వాదన. ఈ పద్ధతిని అనుసరించి అభివృద్ధి చెందిన సాంకేతిక పరికరాలతో అమెరికా లాంటి దేశాలు చాలావరకు కచ్చితమైన అంచనాలు అందించడంలో ముందుకు తీసుకువెళ్తుంటే భారత్ మాత్రం కాలంచెల్లిన పరికరాలతో రైతులకు సరైన సమాచారం అందించడంలో విఫలమవుతున్నదనే విమర్శను కొట్టివేయలేం.ఆ దేశాలు వాస్తవానికి అత్యంత చేరువుగా వాతావరణాన్ని అంచనా వేయగలుగుతున్నాయి. ప్రపంచ ప్రఖ్యాతగాంచిన వింబుల్డన్ టెన్నీస్ క్రీడల గురించి అక్కడ వర్షాలు ఎప్పుడు కురుస్తాయో ఎంతో ముందుగా అంతో ఇంతో కచ్చితమైన వివరాలు ఇవ్వగలుగుతున్నారు.భారతదేశంలో మాత్రంఎందుకు ఈ అధ్వాన్న పరిస్థితి దాపురిస్తుందో సామాన్యులకు అర్థంకాదు. భారత వాతావరణ పరిశోధనకు సుదీర్ఘమైన చరిత్ర ఉంది. కోల్‌కత్తా నగరాన్ని వరదలు ముంచెత్తి తీవ్రనష్టం కలగడంతో ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం ఆందోళన చెందింది. అల్పపీడనాలు,వాయుగుండాలు, తుఫాన్‌లు ఎండలు, రుతుపవనాలు, వర్షపాతాలువంటి సమాచారాన్ని ముందుగా సేకరించి ఇటు ప్రభుత్వాన్ని, అటు ప్రజలను హెచ్చరించడానికి 1875లో కోల్‌కతా కేంద్రంగా వాతావరణ పరిశీలన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత అంచలంచెలుగా అభివృద్ధి చెంది దేశవ్యాప్తంగా శాఖోపశాఖలుగా విస్తరించింది. ఇందుకోసం వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు.అయితే అందుకు కావాల్సిన, అవసరమైన అభివృద్ధిచెందిన సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు సమకూర్చడంలో పాలకులు శ్రద్ధ చూపడం లేదు.మనం ఉపయోగిస్తున్న రిగ్రేషన్ మోడల్ కొన్ని పరిమితుల్లో పనిచేస్తుందని దీర్ఘకాల అంచనాలకు కొంతమేరకు ఉపయోగపడినా స్వల్పకాలిక అంచనాలకు ఉపయోగపడదని నిపుణుల అభిప్రాయం. రిగ్రేషన్ మోడల్‌తోపాటు ఆర్టిఫిషియల్, న్యూరల్ నెట్‌వర్క్ వంటి పద్ధతులు ఉపయోగిస్తున్నా అంత కచ్చితమైన ఫలితాలు ఇవ్వడం లేదు. అమెరికాలాంటి దేశాలు ఉపయోగిస్తున్న నేషనల్ సెంటర్స్ ఫర్ ప్రిడక్షన్ కొంతమేరకైనా వాస్తవాలకు దగ్గరగా ఉండే సమాచారాన్ని అందిస్తున్నది. త్రిడిమోడల్‌గా ఉన్న ఎన్‌సిఇపి చాలా క్లిష్టమైన వాతావరణం, సముద్రాల్లో వచ్చే మార్పును నిశితంగా పరిశీలించి పసిగట్టగలుగుతుంది. అలాంటి అభివృద్ధిచెందిన సాంకేతిక పరికరాలు, పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు కచ్చితమైన సమాచారాన్ని అందిస్తూ ప్రజావిశ్వాసాన్ని పెంచుకుంటూ ఆయా దేశాలు పురోగమిస్తుంటే మనదేశంలో కాలం చెల్లిన పరికరాలతో కాలం గడుపుతున్నారు. ఎవరెన్ని చెప్పినా రైతుల్లో మాత్రం వాతావరణ శాస్త్రజ్ఞుల మాటలపై రాను రాను నమ్మకాలు సన్నగిల్లుతున్నాయి. ఏదో కాకిలెక్కలు చెబుతున్నారనే అపవాదు మూటకట్టుకుంటున్నారు. చివరకు సినిమాల్లో వాతావరణ పరిశోధన కేంద్రాలపై జోకులు వేసే పరిస్థితి దాపురించింది. వ్యవసాయానికి మూలాధారమైన ఈ వాతావరణ పరి శోధన, పరిశీలనపై ఇప్పటికైనా పాలకులు దృష్టిపెట్టాలి. రుతు పవనాల గమనాన్ని వర్షపాతాలను కచ్చితంగా అంచనా వేయగల సాంకేతిక పరిజ్ఞానాన్ని, పరికరాలను శాస్త్రజ్ఞులకు అందుబాటులోకి రావాలి. కాకిలెక్కలతో రైతుల జీవితాలతో ఆడుకోవడం ఏరకంగా సమంజసంకాదు. ●

# చదువు విద్యార్థుల్లో వివేకాన్ని పెంపొందించాలి

గడీల సుధాకర్‌రెడ్డి

ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ సంస్కరణలు తెచ్చిన అత్యంత దుర్మార్గం విద్యతోపాటు అనేక సేవా రంగాలను ప్రైవేటీకరించడం ధనార్జనకు విచ్చలవిడిగా సరళీకరించడం వ్యాపారీకరించడం మానవ జాతి మస్తిష్కాలను మొత్తం 'ధనమేరా జీవితం' అనే విధంగా ఉసిగొల్పింది. స్వేచ్ఛగా ఆనందంగా హాయిగా అభ్యసించాల్సిన విద్యను నిర్బంధ ఒత్తిడి విధానంగా కుక్కడం కక్కడంగా మార్చడం వల్ల పాఠశాల స్థాయి నుండి విశ్వవిద్యాలయ స్థాయి వరకు విద్యార్థులు అనేక మంది ఆత్మహత్యలకు బలవన్మరణాలకు గురి కావడం నిత్యకృత్యంగా మారింది. పేద మధ్యతరగతి విద్యార్థులే కాదు ఉన్నత వర్గాల విద్యార్థులు ఒత్తిడి చదువుల సుడిగుండానికి సమిధలైపోతున్నారు. అయినా విద్యావ్యాపారస్తుల మనసు మారడం లేదు. ప్రభుత్వాల తీరు అంతకంటే మారడం లేదు. విద్యా వ్యాపార సంస్థలు గల్లీ నుండి ఢిల్లీ వరకు చెలరేగిపోతూనేఉన్న అత్యంత దయనీయ విషాద పరిస్థితి దేశవ్యాప్తంగా నెలకొంది. విద్య విద్యార్థుల జీవితంలో ఏ రంగంలో అయినా రాణించగలం అనే ఆత్మస్థైర్యం, వివేకం కల్పించకుండా విద్య కేవలం ఉద్యోగం ఉపాధి కొరకే అన్న విష గుళికలు తల్లిదండ్రులు విద్యార్థుల శరీరంలోని అణువణువునా జీర్ణించుకపోయి, వందల ఉద్యోగాల కొరకు లక్షల మంది పోటీపడడం, పోటీలో నెగ్గని సున్నిత మనస్కులు బలవన్మరణాలకు ఆత్మహత్యలకు గురవుతున్నారు. పరోక్షంగా ఇవి వ్యాపార విద్య సృష్టించిన ప్రభుత్వాల విద్యావ్యాపారుల హత్యలే అని గమనించాలి. తల్లిదండ్రుల తీరు మారాలి. తమ పిల్లలపై ర్యాంక్‌ల ఒత్తిడి నుంచి పూర్తిగా దూరం చేస్తూ, విద్య మొత్తానికి మొత్తం ప్రభుత్వ రంగంలోనే పాఠశాల స్థాయి నుండి కళాశాల స్థాయి వరకు ఉండేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలి. కామన్ స్కూల్ విధానం కొరకు గ్రామస్థాయి నుండి పట్టణ నగర స్థాయిలో దేశవ్యాప్త ఉద్యమం చేపట్టాల్సిన అవసరం మెండుగా ఉంది. వ్యవసాయ రంగం బలోపేతం అయితేనే అందరికీ ఉపాధిహామీ లభించినట్లు అవుతుంది. తద్వారా దేశ ప్రజలందరికీ మంచి ఆహారం



అవసరం కావున సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి పెట్టడం ప్రథమకర్తవ్యంగా తల్లిదండ్రులు స్వీకరించాలి. ఎన్ని చదువులు చదివినా పొట్టకూటికోసం అనేది నగ్నసత్యం. అసమంజస చదువులు చదవడం కంటే చదవకపోవడమే మేలు. విద్యపరమార్థం మనిషిని మనిషిగా తయారు చేయడం, తద్వారా జాతి బలోపేతం అనే భావనను విద్యావ్యాపారం పూర్తిగా పక్కతోవ పట్టించినది. ధనమేరా జీవిత సర్వస్వం అనే అసంబద్ధమైన మూర్ఖ భావన ప్రజల మస్తిష్కంలో పేరుకుపోవడం శోచనీయం. విద్య అంటే యువతను జీవితాంతం జ్ఞాన సంపాదనకు సమాయత్తం చేయడం. ఎలా నేర్చుకోవాలో తెలుపడం. పిల్లల్లో నిగూఢంగా ఉన్న శక్తియుక్తులను బహిర్గతపర్చడం, జీవితానాందానికి సోపానమని, తల్లిగర్భం నుంచి సమాధి వరకు నేర్చుకునే ప్రక్రియ అని, సమాజ వ్యవస్థను సవ్యదిశగా సమూలంగా మార్చే ప్రక్రియ అని ప్రతి విషయాన్ని ప్రశ్నించే గుణాన్ని పెంపొందించడానికని, నూతన ప్రపంచానికి తాళం చెవి లాంటిదని, ప్రకృతి సిద్ధమైన జీవనం గడపడానికి ఉపకరించే మౌలిక అంశాలతో కూడుకున్నది. ఇంకెన్నో ఉదాత్త భావనల మిళితం సమ్మేళనమే విద్య. సారాంశంగా చెప్పాలంటే విద్య మానవ సమాజాలను ఉన్నత స్థాయి నుండి ఉన్నతీకరిస్తూ పరిమళ భరితమైన జీవితాలకు తోడ్పడేది. సకలశాస్త్రాల సారం విశ్వమానవ కళ్యాణానికే అనే నగ్న సత్యాన్ని ఆకళింపు చేసుకోవడానికే. హింస దౌర్జన్యాలు దుర్మార్గాలు అరాచకాలు అవినీతి లేని సమాజాల ద్వారా ఇతర ప్రాణుల కంటే మెరుగ్గా బతకడానికే, జీవించడానికే అనే విషయాన్ని మానవ మస్తిష్కంలో జొప్పించడం విద్య విస్తృత కర్తవ్యం. అసలైన విద్య పనిమీద అభిమానం, తోటి వాళ్లను ప్రేమించడం, ప్రతి వాళ్లను బాధ్యతను నిర్వర్తించేలా ప్రోత్సహిస్తుంది. ప్రతి మనిషి నిజాయితీతో వ్యవహరించడానికి విద్య ప్రేరణనివ్వాలి. మనిషిని స్వార్థరహితునిగా మార్చడానికే విద్య ఉపకరించాలి. మానవ సంబంధాలలో ముఖ్యమైన స్వతంత్ర్యం, గౌరవం, నిజాయితీ లక్షణాలను పెంపొందించేదే అసలు సిసలైన విద్య. ఆధునిక పరిపాలకులకు ఆధునిక తాత్విక చింతనలోని పాత పద్ధతిని అనుసరిస్తున్నారు. ఇతరుల కంటే నీతివంతుల మనిపించుకునే అన్వేషణతో స్వార్థపరులవుతున్నారు. ఇది విద్యాలక్ష్యానికి బద్ధ విరుద్ధం. ●

# ఆసియాపై అమెరికా దృష్టి పెడుతుందా?

బి. లలితానంద ప్రసాద్

ఒక దేశ విదేశీ వాణిజ్య విధానానికి అనుగుణంగానే వారి వాణిజ్య ఆర్థిక సంబంధాలు ఇతర దేశాలతో నెలకొంటాయి. అది వారి విదేశీవాణిజ్య మిగులు లేక తగులుకు కారకాలు అవుతాయి. అవి జిడిపిపై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయి. ఆయా దేశాల పౌరుల వినిమయంపైన అంశాలతో ముడిపడి ఉంటున్నాయి. సైద్ధాంతిక విబేధాలు ఎప్పటి నుంచో ఉన్నప్పటికీ ఈ రీత్యా సంపన్న రాజ్యాలైన అమెరికా, చైనాలు రెండు ఎప్పటికప్పుడు వ్యూహాలకు పదును పెడుతుంటాయి. భాగస్వాముల పేరు చెప్పి పబ్బం గడుపుతూనే ఉంటాయి.వీటి వలయాల్లో బందీలుకాకుండా బడుగు దేశాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి తమను తాము రక్షించుకోవడానికి తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఉండాలి.అమెరికా దేశపు చైనాలో పెట్టుబడుల నిషేధంపై కొత్తగా ఇచ్చిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్పై కొందరి సునిశిత వ్యాఖ్యఇది. సాధారణంగా అమెరికాలో ప్రభుత్వాలు వ్యాపారస్తులు ఏమి చేయాలో, ఏమి చేయకూడదు నిర్దేశించరు. దీనికి కొన్ని మినహాయింపులు ఉంటాయి. అవి గ్రీన్ ఎనర్జీకి ఇచ్చే రాయితీలు. కొన్నింటికి ఆంక్షలు లాంటివి. ఈ చర్య తప్పనిసరిగా ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలకు కారణమవుతుంది. అయినా బిడెన్ అన్నీ తెలిసి ఈమార్గాన్ని ఎంచుకున్నారు. ఈ ఆర్డర్స్ ద్వారా అమెరికా చైనాలో పెట్టుబడులపై అడ్వాన్స్, సెమికండక్టర్స్, క్వాంటం కంప్యూటర్స్ లాంటి వాటికి కావలసిన పెట్టుబడుల మీద ఆంక్షలతోపాటు కృత్రిమ మేధ, ఇతర సెమీ కండక్టర్లను చేర్చింది. బైడెన్‌ప్రభుత్వ లక్ష్యం ఉభయ దేశాల ఆర్థికసంబంధాలు విచ్ఛిన్నంకాదు. వారి దేశ భద్రతకు సంబంధించిన కీలకరంగాలని రక్షించుకోవడం అసలు లక్ష్యం. అయితే శ్వేత సౌధం విధానప్రక్రియలో ముఖ్యులు దీన్ని, వాస్తవాలను ప్రతిబింబించడం లేదు.పైగా ఉపయోగకరం కాదనిభావించడం గమనార్హం. కాలచక్రాన్ని వెనక్కి తిప్పలేం. అక్కడ చైనాలో వాటిని తమ దేశంలో ఉత్పత్తి చేయలేం అంటున్నారు. ఈ తాజా ప్రభుత్వ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్‌లో ఏముంది అనే దానికన్నా ఏమీ లేదన్నదే ప్రధానం. అసలు సమస్య బైడెన్ను వైట్‌హౌస్ ధోరణి పరస్పర సంబంధం బీజింగ్‌పై కేంద్రీకృతమైంది. అంతకన్నా ఎక్కువ కాకుండా కనీసం సమానమైంది మరొకటి. అదే చైనా మినహా ఇతర ఆసియా దేశాలతో సంబంధాలు మెరుగుదల మౌలికమైనదిగా కొందరు భావిస్తున్నారు. అమెరికా సెక్యూరిటీ, ఆర్థికం కూడా దీనిపై ఆధారపడి ఉన్నాయి. దీని అర్థం ఇప్పటికే దీర్ఘకాల బలమైన సంబంధాలు గల జపాన్,దక్షిణకొరియాలతో బంధం పెంచుకోవడం ఒక్కటే కాదు. అదే విధంగా ఆగ్నేయాసియాలో కూడా ఉండాలి. ఇందుకు స్పష్టమైన రీతిలో చేయాల్సింది ఒక ఆసియా వాణిజ్య ఒప్పందం. గతంలో బైడెన్ ప్రభుత్వం ఇండోపసిఫిక్ ఎకనామిక్ ఫ్రేమ్ వర్క్ ఫర్ ప్రాస్పెరిటీ పేరుతో 13 దేశాలతో అట్టహాసంగా ప్రారంభమైన ఒప్పందంపై చేసిన సంతకం, ప్రకటనలు అనంతరం ఇంతవరకు ఎలాంటి ముందడుగు లేదు. పైగా ఇది పలువిధాల అందునా సుంకాల తగ్గింపులలో, మార్కెట్ విస్తరణ అవకాశాలను అందిపుచ్చుకోవడంలో బహురూపాల విమర్శల పాలయింది. ఇదేరీతిలో బైడెన్ వైఖరి కొనసాగితే అది చైనా ప్రభావం ఈ ప్రాంతంలో పెరుగుదలకు ఉపకరిస్తుంది. అవును చరిత్ర అదే తెలుపుతుంది. గతంలో ఒబామా 12 దేశాల ట్రాన్స్‌పసిఫిక్ పార్టనర్‌షిప్, అతిపెద్ద స్వేచ్ఛ వాణిజ్య భాగస్వామ్యం సత్ఫలితాలు సాధించడంలో అంతిమంగా విఫలమయ్యారు. ఇక ట్రంప్ అయితే తన అధికార ఆసనంలో మూడో రోజే దీని నుండి వైదొలిగారు. అంతమాత్రాన ఇది అసాధ్యమేమీకాదు. పైగా మరింత తక్కువ స్థాయిలో అన్వేషణ అన్నివిధాల శ్రేయస్కరం. దీనిలో అత్యంత నిశితంగా గమనించాల్సింది, ఎదుర్కోవల్సినది కార్మిక ప్రయోజనాలు,వాతావరణ రక్షణ నియంత్రణలకు సంబంధించినవి. అమెరికా వాణిజ్య ప్రతినిధి కత్రినాతాయ్ వీటిలో నిపుణులు. సుంకాల తగ్గింపు రక్షితమార్గాల పటిష్టత కొరకు, వీటికి సంబంధించిన చక్కటి నమూనా అమెరికా, మెక్సికో, కెనడాలతో ఒప్పందం. మూడు సంవత్సరాలుగా అమలులో ఉంది. సాంకేతికంగా మెరుగుపరుచుకుంటూనే శ్రామికశక్తితో స్నేహంగా వాణిజ్య ఒప్పందాలు చేసుకోవచ్చని నిరూపించింది. మెక్సికో ఇప్పుడు అమెరికాకి అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. ఈ దిశగా థాయిలాండ్ వియత్నం లాంటివి త్వరితంగా అడుగులు వేస్తున్నాయి. కానీ ఈ దేశాలకు చైనాతోనూ బలమైన సంబంధాలున్నాయి. ఇప్పటికే కొన్ని చైనా ఉత్పత్తులు సోలార్ ప్యానల్స్ లాంటివి ఈ దేశాల ద్వారా అమెరికాకి చేరుతున్నాయి.దీనిని నిరోధించాలన్నా,ఆయా దేశాల్లో చైనా ఆధిక్యత తగ్గించాలన్నా అమెరికా విస్తృత వాణిజ్య ఒప్పందాలు ఆగ్నేయాసియా దేశాలతో ఏర్పర్చుకోవాలి. తద్వారా ఆయా దేశాలలో తయారీ రంగం అన్నివిధాల వృద్ధిచెంది వారి దేశీయ అవసరాలతోపాటు ప్రపంచ అవసరాలు తీరుస్తుంది.పెద్దపెద్ద వాణిజ్య ఒప్పందాలన్నీ దీర్ఘకాల పరస్పర అనుసంధానానికి, అనుబంధానికి సూచికలు. అవి ఏదో ఒక అధ్యక్షుని లేక ప్రధాని కాలానికి పరిమితం కాదు. బిడెన్ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని అన్ని విధాల ఆసియాను అభివృద్ధిపరచడంలోనే దేశీయంగాను అభివృద్ధిని, భద్రతను తనదేశానికి అందివ్వగలరు. చరిత్రలో సుస్థిరస్థానం పొందగలరు. అందుకు వ్యవధి తక్కువ అనేది మరువరాదు. ఈ దిశగా ఎంతవేగంగా అడుగులు వేయగలిగితే అంత మంచిది. అది రాబోవు ఎన్నికల భవితకు ప్రాతిపదిక అవుతుంది.సంపన్న దేశాలతోపాటు ఏ రెండు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాలైనా లేక ప్రాంతీయ,భౌగోళిక,రాజకీయ ఒప్పందాలైనా ఆయాపరస్పర దేశాల ప్రజల మధ్య సుహృద్భావసంబంధాల నెలకొల్పేలా ఉండాలి. ●

# జి20 సదస్సు కోసం ఢిల్లీలో ట్రాఫిక్ ఆంక్షలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** భారత్‌లో వచ్చేనెలలో జరిగే జి20 శిఖరాగ్రసదస్సు కోసం ఇప్పటికే విస్తృత ఏర్పాట్లుజరుగుతున్నాయి. ఇందుకు సంబంధించి ఢిల్లీపోలీస్ యంత్రాంగం కూడా సమగ్ర ప్రణాళికను విడుదలచేసింది. వచ్చేనెల ఎనిమిదవ తేదీనుంచి పదోతేదీవరకూ జరిగే సదస్సుకోసం ప్రత్యేకట్రాఫిక్ మార్గాలు ఏర్పాటుచేసినట్లు ట్రాఫిక్ స్పెషల్ సిపి ఎస్‌ఎస్‌యాదవ్ వెల్లడించారు. న్యూఢిల్లీప్రాంతంలో పూర్తి ఆంక్షలతోనడుస్తుందని అన్నారు. సదస్సును కొత్తగా నిర్మించిన భారత్ మండపం కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహిస్తారు. ఢిల్లీలోని ప్రగతిమైదాన్‌లోనిర్మించిన ఈ కన్వెన్షన్ సెంటర్‌లోనే భారత్ అధ్యక్షతన జి20 సదస్సు జరుగుతుంది. వచ్చేనెల ఏడవ తేదీనుంచి పదవ తేదీ సదస్సు ముగిసేంతవరకూ ఈ ఆంక్షలు ఉంటాయని ఎస్‌ఎస్ యాదవ్ తెలిపారు. ఢిల్లీ ప్రాంతంలోనివసించేవారు మాత్రం స్వేచ్ఛగా తిరగవచ్చు. ఇతర జిల్లాలనుంచిఢిల్లీకి వచ్చే వారు, లేదా పర్యాటకులు ఆప్రాంతానికి వెళ్లాలంటే అధీకృత హోటల్ బుకింగ్స్‌ను చూపించాల్సి ఉంటుంది. వచ్చేనెల 8,9,10 తేదీల్లో మార్కెట్లకు వెళ్లవద్దన కూడి




పోలీసులు హెచ్చరికలుజారీచేసారు. కార్గోట్రక్కులను ఢిల్లీకి బయటనే మూడురోజులపాటు నిలిపివేస్తామని యాదవ్ చెప్పారు. తూర్పు,పశ్చిమ సరిహద్దు ఎక్స్‌ప్రెస్‌వేలపైకి మళ్లిస్తామని చెప్పారు. అత్యంత ముఖ్యమైనకార్గోను మాత్రం ప్రత్యేకఅనుమతులకింద వదిలిపెడతామన్నారు. అంతర్రాష్ట్ర బస్సు సర్వీసులు కూడా ఢిల్లీలోప్రయాణించవచ్చు. అయితే అత్యవసరసర్వీసులకు నియమించిన వాహనాలపై ఎలాంటి ఆంక్షలు ఉండవు. అంబులెన్స్‌లకు ఆంక్షలు లేవు. మథురారోడ్, భైరాన్ మార్గ్, పురానాలా రోడ్లు పూర్తిగాట్రాఫిక్ నిలిపివేస్తారు. కేవలం అంబులెన్స్‌లు మాత్రమే అనుమతిస్తారు. వాటితోపాటు డిటిసి బస్సులు కూడా రాకపోకలు సాగిస్తాయి. ఈమూడు రోజులపాటు ఢిల్లీలోమార్కెట్లు, మాల్స్ అన్నీ మూతపడతాయి. ఎయిర్‌పోర్టు, రైల్వేస్టేషన్లకువెళ్లేవారు ముందుగానే బయలుదేరాల్సి ఉంటుందని, ఎనిమిది, పదితేదీల్లో సమస్యలు ఎదురవుతాయని సూచించారు.

ప్రయాణీకులు ఢిల్లీమెట్రోనే ఉపయోగించుకోడం మేలని, ఢిల్లీ మెట్రో పూర్తి స్థాయిలో పనిచేస్తుం దన్నారు. న్యూఢిల్లీ ఏరియా సుప్రీం కోర్టు, ఖాన్‌మార్కెట్, మండి హౌస్, సెంట్రల్ సెక్రటేరియట్ వంటివాటిలో మాత్రంమూడు రోజులపాటు నిలిపివేస్తారు. అమెరికా అధ్యక్షుడు జిన్‌పింగ్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, కెనడాప్రధాని జస్టిన్‌ట్రుడావు, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌లు కూడా జి20 సద స్సులో పాల్గొంటున్నారు. భారత్‌కు తొమ్మిదవ తేదీ వస్తారు. వారి గౌరవార్థం ఘనంగా విందు ఏర్పాట్లు చేసారు. సెప్టెంబరు పదవ తేదీ మొత్తం అతిథులందరూ కూడా రాజ్‌ఘాట్‌ను సందర్శిస్తారు.

## న్యూజిలాండ్ మాజీ ప్రధానికి సుప్రీం ఝలక్

### 3.9 మిలియన్ డాలర్లు వడ్డీతో చెల్లించాలని తీర్పు



**వెల్లింగ్టన్, ఆగస్టు 25:** న్యూజిలాండ్ మాజీ ప్రధానమంత్రి జెన్నీ షిప్లే తక్షణమే 3.9 మిలియన్ అమెరికా డాలర్ల పరిహారంతోపాటు వడ్డీని కూడా కలిపి చెల్లించాలని దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. ఒక నిర్మాణ సంస్థ కూలిన సంఘటనలో ఆమె పాత్రపై దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ పరి హారం మొత్తం మాజీ ప్రధాని చెల్లించాలని శుక్రవారం తీర్పును వెలువరించారు. 1997నుంచి 1999వరకూ న్యూజిలాండ్ మొట్టమొదటి మహిళాప్రధానిగా షిప్లే పనిచేసారు. నిర్మాణసంస్థ మెయిన్‌జీల్ కంపెనీకి ఛైర్‌పర్సన్‌గా ఉన్నారు. 2013లో కంపెనీ దివా లాప్రకటించింది. అంతకు ముందు కొన్నేళ్లనుంచిఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటున్న కంపెనీ దివాలా ప్రక్రియను ప్రకటించింది. అయితే కంపెనీ లిక్విడేటర్లు షిప్లే ఇతర డైరెక్టర్లు రిచర్డ్ యాన్, క్లైవ్ టిల్బీ, పీటర్ గ్రామ్‌లపై అభియోగాలునమోదుచేసారు. కంపెనీ రుణదాతలకు భారీ నష్టం కలిగించిందని, కంపెనీని సవ్యదిశలో వీరు నడిపించలేదని అభియోగాలు నమోదుచేసింది. అలాగే రుణాలు కూడా సక్రమంగా చెల్లిం చలేదని తేల్చారు. ఈ అభియోగాలపై సుప్రీంకోర్టుఏకీభవించింది. నలుగురు డైరెక్టర్లు మైన్‌జీల్ రుణదాతలకు 39.8 న్యూజిలాండ్ డాలర్లను వడ్డీతో సహా చెల్లించాలని ఆదేశించింది. డైరెక్టర్లలో ఒకరయిన యాన్ ఒక్కరే ఇందుకు బాధ్యులని మొత్తం పరిహారం ఆయనే మాజీ ప్రధానితోకలిసి చెల్లించాలని టిల్బీ, గ్రామ్స్ రుణాలు కేవలం 6.6 మిలియన్ న్యూజిలాండ్ డాలర్లు మాత్రమేనని అన్నారు. లిక్విడేటర్లలో ఒకరయిన ఆండ్రూ మెక్కేమాట్లాడుతూ సుప్రీంనిర్ణయాన్ని స్వాగతి స్తున్నట్లు చెప్పారు. డైరెక్టర్లు వారి బాధ్యతలను ఉల్లంఘించారని అందువల్లనే కోర్టు మందలించిందన్నారు.

## ఎన్‌సిపిలో చీలికే లేదు..పవార్ ఆసక్తికర వ్యాఖ్యలు



**ముంబై, ఆగస్టు 25:** ఎన్‌సిపిలో చీలిక వ్యవహారం ఇటీవల మహారాష్ట్ర రాజకీయాలను కుదిపేసింది. తన బాబాయ్, ఎన్‌సిపి అధినేత శరద్ పవార్‌పై అసమ్మతి వ్యక్తం చేసిన అజిత్ పవార్, తన వర్గం నేతలతో కలిసి బిజెపి ప్రభుత్వంలో చేరారు. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా శరద్ పవార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్‌సిపిలో చీలిక వార్తలను తోసిపుచ్చారు. 'మెజార్టీ సభ్యులేమీ బయటకు వెళ్లిపోలేదుగా. కొందరు వ్యక్తులు భిన్నమైన వైఖరి తీసుకున్నారు. ప్రజాస్వామ్యంలో అందుకు వీలుంది. ఇదేం చీలిక కాదు' అని శరద్ పవార్ వ్యాఖ్యా నించారు. పార్టీ మొత్తం కలిసే ఉందని, బిజెపితో ఎలాంటి పొత్తు ఉండదంటూ పవార్ కుమార్తె సుప్రియా సూలే స్పందించారు. 'మా అధ్యక్షుడు శరద్ పవార్. జయంత్ పాటిల్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు. దీనికే మేం కట్టుబటి ఉన్నాం. ఆయన భిన్నమైన వైఖరి తీసుకున్నారు. అది పార్టీ నిబంధనలకు వ్యతిరేకం. దీనిపై మేం అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు చేశాం. స్పీకర్ స్పందన కోసం ఎదురుచూస్తున్నాం' అని అన్నారు. అజిత్ బిజెపి ప్రభుత్వంలో చేరినప్పటికీ, ఆయన తన బాబాయ్‌తో వరుసగా సమావేశం అవుతున్నారు. దీంతో మహారాష్ట్ర రాజకీయాల్లో అనేక ఊహా గానాలు వ్యక్తం అవుతున్నాయి. శరద్‌పవార్ బిజెపితో జట్టు కడతారనే వార్తలు కూడా వినిపి స్తున్నాయి. వాటిని శరద్ పవార్ ఎప్పటికప్పుడు తోసిపుచ్చుతున్నారు.

## తొమ్మిదేళ్ల సంస్కరణలతో శరవేగంగా భారత్ అభివృద్ధి

### ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** గతంలోప్రభుత్వాలు చేపట్టిన సంస్కరణలు తప్పుల తడకలతో ఉన్నాయని, గడచిన తొమ్మిదేళ్లకాలంలో సవ్యదిశలో సంస్కరణలు జరుగుతున్నందువల్లనే భారత్ శరవేగంగా అభివృద్ధిచెందుతున్న దేశంగా ప్రపంచదేశాలను ఆకర్షిస్తోందన్నారు. కనీసం కొవిడ్ మహమ్మారి కాలంలో కూడా ప్రభుత్వం సంస్కరణలను నిలిపివేయలేదని బి20 సదస్సులో పాల్గొనిప్రసంగిస్తూ చెప్పారు. దేశీయంగా పెట్టుబడులు గరిష్టంగా ఉన్నాయని, తొలిత్రైమాసికంలో డిడిపి గణాంకాలు త్వరలోనే విడుదలవుతాయన్నారు. ఎవ్వరికీ లీక్ ఉండదని, అయితే తొలిత్రైమాసికగణాంకాలు మంచిస్థాయిలోనే ఉంటాయని సీతారామన్ చెప్పారు. గతంలోకూడా సంస్కరణలు వచ్చాయని, వాటి ఫలితాలు లోపభూయిష్టంగా ఉన్నాయని అన్నారు. సంస్కరణలను తెచ్చి అమలుచేయడం అవకాశంగా కాకుండా సవాల్‌గా స్వీకరించి అమలుచేసామని నిర్మలా సీతారామన్




చెప్పారు. కొవిడ్ మహమ్మారి మొత్తంప్రపంచాన్నే దెబ్బతీసిన అంశాన్ని గుర్తుచేసారు. భారత్‌మాత్రం పెట్టుబడులు, ఆరోగ్యం, విద్యారంగాలపైనే ప్రాధాన్యతనిచ్చి పనిచేసిందన్నారు. ఎప్పటికీ ఈ మూడురంగాలపైనే తమ ప్రభుత్వం కీలకంగాపనిచేస్తుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య వ్యవస్థలు దెబ్బతింటున్నాయని, అగ్రరాజ్యాల్లో పెట్టిన పెట్టుబడులకు రిటర్నులు లేవని అన్నారు. ద్రవ్యోల్బణం కట్టడికి ప్రభుత్వ రాబడులు పెంచామని స్థిరమైన విధానాలవల్లనే పెట్టుబడులు మరింతపెరిగాయన్నారు. పన్నుల పెంపుద్వారా రాబడులు పెంచాలన్న ఆలోచన తమకు లేదన్నారు. రేట్లపెంపు అనేది ద్రవ్యోల్బణం కట్టడికి మాత్రమే ఉపకరిస్తుందని, సరఫరాచెయిన్‌ఉ విఘాతం కలుగుతుందన్నారు. అందువల్ల ద్రవ్యోల్బణం పరిష్కారానికి పూర్తి పరిష్కారం ఇవ్వలేమని అయితే కట్టడిచేయగలమన్నారు. భారతీయ రిజర్వుబ్యాంకు ఆరుపర్యాయాలు రేట్లను పెంచిందని, సుమారుగా 250 బేసిస్‌పాయింట్లు పెంచిందని అన్నారు. గత ఏడాది మేనెలనుంచి ఈఏడాది ఏప్రిల్‌వరకూ రేట్లుపెంచిందని, తుదివిడతగా యథాతథ స్థితిని ప్రకటించిందని గుర్తుచేసారు. మూడురోజుల బి20 సదస్సు శుక్రవారం ప్రారంభం అయింది. బిజినెస్ 20 లేదా బి20 అనేది జి20 దేశాల్లో ఒక వేదికగా పనిచేస్తోంది. 2010లోనే ఈబి20ని ఏర్పాటుచేసారు. వచ్చేనెలలోనే జి20 సదస్సు జరగబోతోంది.

## బ్యాడ్మింటన్ ఆడుతుంటే బెయిల్ ఎందుకు?

### లాలూకు బెయిల్‌పై సుప్రీంలో సిబిఐ

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** దాణా కుంభకోణం కేసులో ఆర్జేడీ అధ్యక్షుడు బీహార్‌మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ యాదవ్‌కు మంజూరయిన బెయిల్‌ను సవాల్‌చేస్తూ కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ దాఖలుచేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణచేపట్టింది. లాలూ తరపు న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. ఆయన ఇటీవలే కిడ్నీ మార్పిడి చేయించుకున్నారని అనారోగ్యంతో ఉన్న వ్యక్తిని తిరిగి జైల్లోకి పంపేందుకు సిబిఐ కుట్రచేస్తోందని వాదించారు. దీనిపై సిబిఐ తరపు న్యాయవాదిస్పందిస్తూ ఇటీవల లాలూ బ్యాడ్మింటన్ ఆడిన విడియోలు వైరల్ అయ్యాయని, ఒకవేళ ఆయన అనారోగ్యంతో ఉంటే బ్యాడ్మింటన్ ఎలా ఆడతారని ప్రశ్నించారు. అంతేకాకుండా పలు రాజకీయ కార్యక్రమాలకు కూడా ఆయన హాజరైన అంశాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. లాలూప్రసాద్‌యాదవ్ జైలుశిక్షనుంచి తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన బెయిల్‌ను రద్దుచేయాలని సుప్రీంకోర్టుకు విన్నవించారు. వాదనలు విన్న ధర్మాసనం దీనిపై కౌంటర్ దాఖలుచేయాల్సిందిగా లాలూ తరపు న్యాయవాదినిఆదేశించింది. తదుపరి విచారణను అక్టోబరు 17కి వాయిదావేసింది. దాణా కుంభకోణానికి సంబంధించిన పలు కేసుల్లో జైలుశిక్షపడిన లాలూ ప్రస్తుతం బెయిల్‌పై బయటే ఉన్న అంశం తెలిసిందే. అనారోగ్యకారణాల రీత్యా జార్ఖండ్ హైకోర్టుఆయనకు బెయిల్‌మంజూరు చేసింది జైలునుంచి విడుదలయిన లాలూ గత ఏడాది డిసెంబరులో సింగపూర్‌లో కిడ్నీమార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆయన కుమార్తె రోహిణి తండ్రికి కిడ్నీ దానంచేసారు. ఆ ఆపరేషన్ తర్వాత లాలూ కోలుకున్నారు. ఇటీవల విపక్షాల ఉమ్మడి కూటమి సమావేశంలోకూడా పాల్గొన్నారు. ఈక్రమంలోనే ఆయనకు బెయిల్‌ను సవాల్‌చేస్తూ సిబిఐ సుప్రీంను ఆశ్రయించింది. 1996లో బీహార్‌లో దాణా కుంభకోణం వెలుగులోకి వచ్చింది. మొత్తం 950 కోట్లకు సంబంధించిన ఈ వ్యవహారంలో అప్పు డు ముఖ్యమంత్రిగా ఉన్న లాలూ ప్రసాద్‌యాదవ్ దుమ్కా, దేవ్‌గడ్, చాయ్ బాసా



ట్రెజరీలనుంచి అక్ర మంగా నగదు ఉపసంహరించారనే ఆరోపణలు వచ్చాయి. 1991 నుంచి 1996 వరకూ పలు దఫాల్లో విత్‌డ్రా చేసినట్లు అభియోగాలురావడంతో ఆయనపై మొత్తం ఐదు కేసులునమోదయ్యాయి. ఈ ఐదు కేసుల్లోను ఆయన దోషిగా తేలారు. తొలినాలుగు కేసుల్లో మొత్తంగా 14 ఏళ్ల జైలుశిక్షపడగా నకిలీబిల్లులు చూపించి డోరండా ట్రెజరీనుంచి 139.50కోట్లు విత్‌డ్రాచేసారన్న చివ రికేసులో సిబిఐ న్యాయస్థానం ఐదేళ్లజైలుఏశిక్ష వేసింది. ఈకేసుల్లో మూడేళ్లకుపైగా జైలుఏశిక్ష అనుభవించిన లాలూ అనారోగ్యకా రణాలతో బెయిల్‌పై విడుదలయ్యారు.


## అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అరెస్టు, విడుదల



**వాషింగ్టన్, ఆగస్టు 25:** అగ్రరాజ్యం అమెరికాలో సంచలన ఘటన చోటు చేసు కుంది. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అరెస్టు అయ్యారు. 2020 నాటి అమెరికా అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి ఎన్నికల్లో రిగ్గింగ్, కుట్ర అభియోగాలపై ట్రంప్‌ను అరెస్టు చేశారు. భారీ భద్రత మధ్య ట్రంప్ అట్లాంటా ఫుల్‌టన్ కౌంటీ జైలు వద్ద లొంగిపోయారు. వివరాల్లో వెళితే, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2020లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో జోక్యం, కుట్ర తదితర కేసులు ఆయనపై నమోదయ్యాయి. దక్షిణాది రాష్ట్రంలో ప్రయత్నించారని ఆరోపణలు న్నాయి. కాగా ట్రంప్‌పై 13 రకాల అభియోగాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పోలీసులకు లొంగిపోవాల్సి ఉంది. ఈ క్రమంలో గురువారం అంటే భారత కాలమా నం ప్రకారం శుక్రవారం జార్జియా జైల్ వద్ద పోలీసుల ఎదుట లొంగిపోయారు. అయితే ఇప్పటికే ఆయన స్వయంగా ఫుల్టన్ కౌంటీ జైలుకు వెళ్లి లొంగిపోయి రెండు లక్షల డాలర్ల విలువైన బాండ్‌ను సమర్పించి బెయిల్ తీసుకొనేందుకు అట్లాంటా ఫుల్టన్ కౌంటీ డిస్ట్రిక్ట అటార్నీ ఫాని విల్లీస్ అనుమతించారు. దీంతో ఆ ప్రక్రియను పూర్తి చేసేందుకు ట్రంప్ జైలుకు వెళ్లారు. కాగా ట్రంప్‌పై నమోదైన నాలుగు క్రిమినల్ కేసుల్లో ఇదొకటి. ట్రంప్ జైలులో 20 నిమిషాలు గడిపారు. అనంతరం బెయిల్‌పై బయటకొచ్చారు. ఇదిలాఉండగా, ఇలాంటి కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొం టున్న వ్యక్తులు తమంతట తాముగా పోలీసుల ఎదుట లొంగిపోయినా దాన్ని అరెస్టు కిందే పరిగణిస్తారు. కొన్ని రోజుల కిందట కూడా 2020 ఎన్నికలకు సంబం ధించిన కేసులోనే ట్రంప్ అరెస్టయ్యారు. అయితే ఈ ఆరోపణలన్నీ అవాస్తవాలని, తాను ఏ తప్పు చేయలేదని ట్రంప్ వెల్లడించారు. బెయిల్ పొందిన అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఇది నిజంగా అమెరికాకు విచారకరమైన రోజు, ఇది ఎప్పటికీ జరగకూడదు అంటూ కామెంట్స్ చేశారు.

## మోడీ-జిన్‌పింగ్ సంభాషణపై చైనా రాజకీయం


**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** దక్షిణాఫ్రికాలో జరిగిన బ్రిక్స్ సమావేశాల సందర్భంగా భారత ప్రధాని నరేంద్రమోడీ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కొంతసేపు మాట్లాడుకున్నారు. వాస్తవానికి వీరిద్దరి మధ్య ద్వైపాక్షిక భేటీ జరిగే అవకాశాలున్నట్లు వార్తలు వచ్చినా అది జరగలేదు. ఈ క్రమంలోనే చర్చల విషయంలో భారత్‌పై చైనా నోరుపారేసు కుంది. ఢిల్లీ అభ్యర్థన మేరకే బ్రిక్స్ సదస్సులో మోడీ-జిన్‌పింగ్ సంభాషించు కున్నట్లు ఆరోపించింది. అయితే చైనా వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. మోడీ-జిన్‌పింగ్ సంభాషణపై చైనా విదేశాంగ శాఖ శుక్రవారం మాట్లాడుతూ, 'భారత్ అభ్యర్థన మేరకే బ్రిక్స్ సమా వేశాల సందర్భంగా అధ్యక్షుడు జిన్‌పింగ్ మోడీతో ద్వైపాక్షిక అంశాలపై మాట్లాడారు' అని తెలిపారు. కాగా చైనా ఆరోపణలపై భారత్ ఆగ్రహం వ్యక్తంచేసింది. 'భారత్‌తో ద్వైపాక్షిక సమావేశం కోసం చైనానే కోరింది. ఆ అభ్యర్థన పెండింగ్‌లో ఉంది. అయితే బ్రిక్స్ దేశాల అధినేతల సంయుక్త మీడియా సమావేశం అనంతరం మోడీ, జిన్‌పింగ్ అనధికారికంగా మాట్లాడుకున్నారు' అని కేంద్ర ప్రభుత్వవర్గాలు శుక్రవారం వెల్లడించాయి. గురు వారం బ్రిక్స్ సదస్సు వేదిక వద్దకు వెళ్లేటప్పుడూ మోడీ, జిన్‌పింగ్ మాట్లాడుకున్నారు. మీడి యా సమావేశం పూర్తయిన తర్వాత కూడా వీరిద్దరూ కొంతసేపు క్లుప్తంగా సంభాషించుకున్నారు. సరిహద్దుల్లో శాంతిని నెలకొల్పుదామని, తూర్పు లఢఖ్‌లో వాస్తవాధీన రేఖ వెంట ఉన్న సమస్యలను పరిష్కరించుకుందామని, అప్పుడే రెండు దేశాల మధ్య సాధారణ పరిస్థితులు నెలకొంటాయని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు ప్రధాని నరేంద్రమోడీ స్పష్టం చేశారు. గతేడాది నవంబరులో జీ-20 సదస్సు తర్వాత వారిద్దరు మాట్లాడుకోవడం మళ్లీ ఇప్పుడే. ఇదిలా ఉండగా, గల్వాన్ లోయలో ఘర్షణలు, తూర్పు లఢఖ్‌లో ప్రతిష్టంభనతో ఇరు దేశాల సంబం ధాలు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలోనే సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకునేందుకు ఇటీవల రెండు దేశాల మధ్య 19వ సారి కార్ప్స్ కమాండ్ స్థాయి చర్చలు జరిగాయి. ఈ భేటీలో అనేక అంశాలపై ఇరు దేశాల అధి కారులు సుదీర్ఘంగా చర్చించారని, ఇరు వైపుల సానుకూలవాతావరణం కనిపిం చిందని భారత విదేశాంగశాఖ వెల్లడించింది.



## ర్యాగింగ్ నియంత్రణకు సాయం చేయండి

### ఇస్రోకు పశ్చిమ బెంగాల్ గవర్నర్ విజ్ఞప్తి


**కోల్‌కతా, ఆగస్టు 25:** విద్యాసంస్థల్లో ర్యాగింగ్‌పై నిషేధం ఉన్నప్పటికీ కొన్ని చోట్ల ఇది కొనసాగుతూనే ఉంది. యేటా ఎంతో మంది విద్యార్థులు ర్యాగింగ్ రక్కసికి బలైపోతున్నారు. దీనిపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నప్పటికీ పెద్దగా ప్రయోజనం ఉండడం లేదు. ఈ క్రమంలోనే ర్యాగింగ్‌కు అడ్డుకట్ట వేసేందుకు అవసరమైన సాంకేతికతను గుర్తించేందుకు సాయం చేయాలని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు పశ్చిమ బెంగాల్ గవర్నర్ సివి ఆనంద్ బోస్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఇస్రోకు ఆయన లేఖ రాసినట్లు రాజ్‌భవన్ ఒక ప్రకటనలో తెలిపింది. కొద్దిరోజుల క్రితం పశ్చిమబెంగాల్‌లోని జాదవ్‌పుర్ విశ్వవిద్యాలయంలో స్వప్నదీప్ అనే డిగ్రీ విద్యార్థి అనుమానాస్పద రీతిలో మృతి చెందాడు. దీనిపై విచారణ జరిపిన పోలీసులు స్వప్నదీప్ మృతికి సీనియర్ల వేధింపులే కారణమని తేల్చారు. ఈ మృతిపై యూనివ ర్సిటీ ఛా న్స లర్ ఆ నంద్ బోస్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ




క్రమంలోనే ర్యాగింగ్‌ను అడ్డుకునేందుకు సాం కేతిక సాయం అందించాలని ఇస్రోను కోరారు. మరోవైపు ర్యాగింగ్‌ను అడ్డుకునేందుకు హైదరాబాద్‌కు చెందిన సంస్థతో గవర్నర్ సంప్రదింపులు జరుపుతున్నట్లు రాజ్‌భవన్ తెలిపింది. ఈ సంస్థ సాయంతో విడియో అనలిటిక్స్, ఇమేజ్ మ్యాచింగ్, ఆటోమేటిక్ టార్గెట్ రికగ్నిషన్, రిమోట్ సెన్సింగ్ క్యాపబిలిటీ ఫీచర్లతో సాంకేతికతను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపింది. ఇవి ర్యాగింగ్ నియంత్రణకు దోహదపడతాయని భావిస్తున్నారు.

## క్రిమియాలోకి అడుగుపెట్టిన ఉక్రెయిన్ దళాలు!

**కీవ్, ఆగస్టు 25:** రష్యాతో జరుగుతున్న యుద్ధంలో ఉక్రెయిన్ దళాలు ఇటీవల క్రిమియా తీరంలోకి అడుగుపెట్టాయి. అక్కడ ఉన్న ముఖ్యమైన రష్యా స్థావరాలపై దాడులుచేశాయి. ఈ విషయాన్ని ఓ పత్రిక వద్ద ఉక్రెయిన్ అధికారులు అంగీకరించారు. క్రిమియా పశ్చిమ తీరంలోని ఒలెన్విక, మయాక్ ప్రాంతాల్లో తమ దేశ నౌకాదళంతో కలిసి ప్రత్యేక దళాలు దాడులు చేశాయని చెప్పారు. 'ఆపరేషన్ పూర్తి చేసే క్రమంలో మా ఉక్రెయిన్ దళాలు ఆక్రమణదారులతో పోరాడాయి. ఈ క్రమంలో ప్రత్యర్థులు భారీగా పరికరాలు, దళాలను కోల్పోయారు' అని ఉక్రెయిన్ డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ పేర్కొంది. అంతేకాకుండా తమ దళాలు అక్కడ ఉక్రెయిన్ పతాకాన్ని ఎగురవేశాయని వివరించింది. రష్యాపై ఎదురుదాడులు మొదలుపెట్టిన నాటి నుంచి తాజాగా చేపట్టిన ఆపరేషనే అత్యంత కఠినమైందని నిపుణులు చెబుతున్నారు. క్రిమియా పశ్చిమ ప్రాంతంలోని కేప్ తర్ఖాన్‌కుట్ వద్ద గగనతలం ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలతో అత్యంత కఠినంగా ఉంటుంది. ఇటీవల అక్కడే ఉక్రెయిన్ ఒక ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థను ధ్వంసం చేసింది. అంతేకాకుండా మయాక్ ప్రాంతంలో రష్యాకు చెందిన రేడియో ఇంజినీరింగ్ రెజిమెంట్ వద్ద కూడా దాడి జరిగినట్లు తెలుస్తోంది. ఇక్కడ అత్యంత శక్తిమంతమైన రాడార్ కేంద్రం ఉంది. ప్రత్యక్ష సాక్షుల ప్రకారం రబ్బర్ బోట్లలో వచ్చిన 10 మంది వ్యక్తులు, క్యాంప్ సైట్‌పై భారీగా కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. తాజాగా రష్యా మిలటరీ బ్లాగ్ కూడా కేప్ తర్ఖాన్‌కుట్ తీరంలోకి ఉక్రెయిన్‌కు చెందిన సాబోటాజ్ అండ్ రికానసెన్స్ బృందం వచ్చిందని పేర్కొంది. ఇక్కడ ఆపరేషన్ తర్వాత ఆ బృందం ఒడెస్సా దిశగా వెళ్లిపోయిందని తెలిపింది. మరోవైపు డొనెట్స్క్ పీపుల్స్ రిపబ్లిక్‌కు చెందిన మిలిషియా బృందం కూడా ఈ దాడిని ధ్రువీకరించింది. రష్యా దళాలు వీటిని తిప్పికొట్టాయని, దాదాపు 20 మంది వరకు మరణించారని పేర్కొంది. ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ ఈ దాడులకు సంబంధించిన చాలా విడియోలను ఇప్పటికే విడుదల చేసింది. వీటిల్లో కొందరు ఉక్రెయిన్ సైనికులు బోట్లలో వెళుతూ రష్యా జెట్‌పై యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ క్షిపణిని ప్రయోగిస్తున్నట్లు ఇందులో కనిపిస్తోంది.



## జి 20 సదస్సుకు పుతిన్ దూరం : భారత్‌కు రావడం లేదన్న రష్యా



**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** వచ్చే నెలలో జరగబోయే జి20 దేశాధినేత సదస్సుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వ్యక్తిగతంగా హాజరుకావడంలేదు. ఈ విషయాన్ని ఆ దేశ అధ్యక్ష భవనం క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ శుక్రవారం ధృవీకరించారు. జి20 సదస్సు కోసం అధ్యక్షుడు భారత్‌లో పర్యటించేందుకు ఎలాంటి ప్రణాళికలు లేవు. ప్రస్తుతం మా దృష్టంతా ప్రత్యేక సైనిక చర్య పైనే అని దిమిత్రి వెల్లడించారు. ఈ యేడాది జి20 బృందానికి భారత్ అధ్యక్షత వహిస్తున్న విషయం తెలిసిందే. సెప్టెంబరు 9,10 తేదీల్లో ఢిల్లీ వేదికగా జి 20 దేశాధినేతల సదస్సు జరగనుంది. ఈ సమావేశానికి పుతిన్ వ్యక్తిగతంగా హాజరయ్యే అవకాశాలున్నాయని గతంలో వార్తలు వచ్చాయి. తాజాగా దీనిపై రష్యా స్పష్టతనిచ్చింది. అయితే ఈ సదస్సులో ఆయన వర్చువల్‌గా పాల్గొంటారా? లేదా? అన్నదానిపై తర్వాత నిర్ణయం తీసుకుంటామని పెస్కోవ్ తెలిపారు. ఇటీవల దక్షిణాఫ్రికాలోని జొహెన్నెస్‌బర్గ్‌లో బ్రిక్స్ సదస్సుకు కూడా పుతిన్ హాజరు కాలేదు. ఆయన తరఫున రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్‌బ్రిక్స్ సమావేశాల్లో పాల్గొన్నారు. గత యేడా దికి పైగా ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్యను సాగిస్తున్న నేపథ్యంలో పుతిన్‌పై అనేక కేసులు నమోదయ్యాయి. ఉక్రెయిన్‌లోని పిల్లలను రష్యా అపహరించుకుపోయిందన్న ఆరోపణలపై ఈ యేడాది మార్చిలో అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు పుతిన్‌పై అరెస్టు వారెంట్ జారీ చేసింది. దీంతో ఆయన విదేశాలకు వెళితే అరెస్టయ్యే ముప్పు ఉంది. ఐసిసి సభ్యదేశంగా ఉన్న దక్షిణాఫ్రికా ఒకవేళ పుతిన్ తమ దేశానికి వస్తే ఆయనను అరెస్టు చేయాల్సి ఉంటుంది. ఈ కారణం వల్లనే ఆయన బ్రిక్స్ సదస్సుకు హాజరు కాలేదు. కాగా గతేడాది ఇండోనేషియాలో జరిగిన జి20 సదస్సుకు కూడా పుతిన్ గైర్హాజరయ్యారు.

## మెహబూబాముఫ్తీ తనయ ఇల్తిజా ముఫ్తీకి పదేళ్ల రెగ్యులర్ పాస్‌పోర్టు

**శ్రీనగర్, ఆగస్టు 25:** జమ్మూకాశ్మీర్ పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (పిడిపి) అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ కూతురు ఇల్తిజాముఫ్తీకి పదేళ్లపాటు చెల్లుబాటయ్యేలా రెగ్యులర్ పాస్‌పోర్టు మంజూరయ్యింది. ఈ మేరకు సంబంధిత అధికారులు శుక్రవారం శ్రీనగర్‌లో తెలిపారు. అయితే జమ్మూకాశ్మీర్ హైకోర్టును తాజా పిటిషన్‌తో ఇల్తిజాముఫ్తీ ఆశ్రయించిన నెల రోజులకుపైగా గడిచిన తర్వాతనే ఆమెకు రెగ్యులర్ పాస్‌పోర్టు జారీ అయ్యింది. తాను ఏ దేశంలోనైనా పర్యటించేందుకు వీలుగా ఎలాంటి అడ్డంకులు లేకుండా తన పాస్‌పోర్టు వ్యవధిని పొడిగించడంలో జోక్యం చేసుకోవాల్సిందిగా కోరుతూ ఇల్తిజాముఫ్తీ జమ్మూకాశ్మీర్ హైకోర్టులో తాజాగా పిటిషన్ దాఖలు చేశారు. దాంతో ఇల్తిజా ముఫ్తీని తమ కార్యాలయానికి ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి పిలిపించి ఆమెకు పదేళ్లపాటు చెల్లుబాటయ్యేలా రెగ్యులర్ పాస్ పోర్టును అందజేశారని సదరు కార్యాలయ అధికారి తెలిపారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్ (యుఎఇ)లో ఉన్నత చదువుల నిమిత్తం



ఇల్తిజాముఫ్తీ(35)కి ఇంతకుముందు మూడేళ్ల కాలవ్య వధితో కూడిన పాస్‌పోర్టు జారీ అయింది. అదికూడా తాను ఉన్నత చదువుల నిమిత్తం వెళ్తున్న యుఎఇకి మాత్రమే చెల్లు బాటు అయ్యే 2023 ఏప్రిల్ 5నుంచి 2025 ఏప్రిల్ 4వరకు పాస్‌పోర్టు జారీ అయ్యింది. తొలుత తాను ప్రయాణ పత్రాల కోసం దాఖలుచేసిన దరఖా స్తును తొలుత ఆమోదించకపోవడంతో పాస్‌పోర్టు కోసం ఇల్తిజాముఫ్తీ గత ఫిబ్రవరి నెలలోనే హైకోర్టును ఆశ్రయించారు. తన పాస్‌పోర్టు గడువు జనవరి 2కు మాత్రమే వుండడంతో తాజా పాస్‌పోర్టు కోసం గత యేడాది జూన్ 8న చాలా ముందుగానే ఆమె దరఖాస్తు చేసుకున్నారు. ఇల్తిజాముఫ్తీ తల్లి పిడిపి అధ్యక్షురాలు మెహబూబాముఫ్తీ జమ్మూకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రిగా సేవలందించిన విషయం విదితమే.

## మణిపూర్ సిబిఐ కేసులు ఇక అసోంలో విచారణ

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** మణిపూర్ హింసాత్మక ఘటనలకు సంబంధించి సిబిఐ దర్యాప్తు చేస్తోన్న కేసులను భారత సర్వోన్నత న్యాయస్థానం అసోంకు బదిలీ చేసింది. ఇక నుంచి ఈ కేసుల విచారణ అసోంలోనే కొనసాగనుందని తెలిపింది. ఇందుకోసం ఒకరు లేదా అంతకంటే ఎక్కువ న్యాయమూర్తులను ఎంపిక చేయాలని గువాహటి హైకోర్టుకు సూచించింది. మణిపూర్ హింసపై నమోదైన కేసులను స్థానికంగా కాకుండా పొరుగురాష్ట్రంలో విచారించాలని కేంద్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి మేరకు సుప్రీంకోర్టు ఈ నిర్ణం తీసుకుంది. మణిపూర్‌కు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివైచంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తాజాగా మరోసారి విచారణ చేపట్టింది. సిబిఐ దర్యాప్తు క్రమంలో నిందితులను కోర్టుముందు హాజరు పరచడం, రిమాండు, జ్యుడీషియల్ కస్టడీ వంటివి ఇక నుంచి గువాహటిలో కేటాయించిన కోర్టు నుంచి ఆన్‌లైన్‌లోనే జరుగుతాయని పేర్కొంది. ఒకవేళ జ్యుడీషియల్ కస్టడీ విధిస్తే మాత్రం రవాణా ఇబ్బందుల దృష్ట్యా దాన్ని మణిపుర్‌లోనే జరిగేలా చేస్తామని తెలిపింది. ఈ కేసులతో సంబంధమున్న బాధి తులు, సాక్షులతోపాటు ఇతరులు ఎవరైనా ఆన్‌లైన్‌లో ఇష్టం లేకుంటే నేరుగా గువాహటిలోని కోర్టు ముందు హాజరు కావచ్చని తెలిపింది. సిబిఐ కేసుల విచారణ సజావుగా సాగేందుకు వీలుగా ఇంటర్నెట్ సేవలను సమ కూర్చాలని మణిపూర్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది.

## దేశంలోనే తొలిసారి అల్పాహార పథకం: వడ్డించిన సిఎం స్టాలిన్

**నాగపట్టణం, ఆగస్టు 25:** తమిళనాడులోని ప్రభుత్వ పాఠశాలల్లో 'ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని' సిఎం స్టాలిన్ శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్న బాలబాలికలకు మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం అల్పాహారం కూడా అందించే విధంగా ఈ పథకాన్ని తీసుకొచ్చారు. దేశంలోనే విద్యార్థులకు పాఠశాలల్లో అల్పాహారం అందిస్తున్న తొలి రాష్ట్రం తమిళనాడే కావడం విశేషం. నాగపట్టణం జిల్లాలోని తిరుక్కువళై ప్రాథమిక పాఠశాలలో ఈ స్కీం రెండో విడతను ప్రారంభించిన సిఎం స్టాలిన్, చిన్నారులకు అందించే అల్పాహారాన్ని దగ్గరుండి పరిశీలించారు. అనంతరం పిల్లలకు స్వయంగా బ్రేక్‌ఫాస్ట్ వడ్డించిన ముఖ్యమంత్రి తాను కూడా చిన్నారులతో కలిసి అల్పాహారం తిన్నారు. చెన్నైలో స్టాలిన్ కుమారుడు, రాష్ట్రమంత్రి ఉదయనిధి ఈ పథకాన్ని ప్రారంభించారు. వాస్తవానికి ఈ పథకాన్ని గతేడాది సెప్టెంబరులోనే



ప్రకటించిన స్టాలిన్ సర్కారు, ప్రయోగాత్మకంగా 1545 పాఠశాలల్లో ఇప్పటికే అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆకలి బాధలు లేకుండా పిల్లలు పాఠశా లలకు హాజరయ్యేలా చూడడంతో పాటు, వారిలో తీవ్ర ప్రభావం చూపుతున్న రక్తహీనతను బాగా తగ్గించడం, పోషకాహార స్థితిని మెరుగుపర్చడం, పాఠశాలల్లో విద్యా ర్థుల హాజరు పెంచడం వంటి లక్ష్యాలతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ పథకం విజయవం తమవడంతో ఇప్పుడు శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా 31,008 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు దీన్ని విస్తరించారు. ఈ స్కూళ్లలో మొత్తం 15,75,900 మంది పిల్లలు విద్యనభ్య సిస్తున్నారు. వీరందరికీ ఇప్పుడు ఈ అల్పాహార పథకం అందు బాటులోకి వచ్చింది.

## తొలి చర్చతోనే మార్మోగిన వివేక్ పేరు..




**వాషింగ్టన్, ఆగస్టు 25:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వం కోసం పోటీ పడుతున్న నేతల మధ్య తొలి బహిరంగ చర్చ వాడీవేడీగా జరిగిన విషయం విదితమే. రిపబ్లికన్ పార్టీ తరపున మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా మొత్తం 8మంది అభ్యర్థులు పోటీ పడుతుండగా, ఆరుగురు బుధవారం జరగిన ప్రాథమిక బహిరంగ చర్చలో పాల్గొన్నారు. ఆ ఆరుగురిలో ఇద్దరు భారత సంతతి నేతలు ఉన్నారు. ఒకరు నిక్కీ హేలీ కాగా, మరొకరు వివేక్ రామస్వామి. ఈ చర్చ అనంతరం వివేక్ పేరు మారుమోగింది. అలాగే ఆయనకు అందే విరాళాల మొత్తం లోనూ పెరుగుదల నమోదైందని కూడా కథనాలు వెల్లడించాయి. తొలి బహిరంగ చర్చ తర్వాత వివేక్‌కు పెరిగిన ప్రజాదరణ విరాళాల రూపంలో కనిపించింది. వివేక్ రామస్వామి ప్రచార బృందం వెల్లడించిన వివరాల ప్రకారం, చర్చ ముగిసిన గంటలోనే ఆయన 4.5 లక్షల డాలర్ల అంటే భారత్ రూపాయల్లో 3.7 కోట్లను విరాళాలుగా అందుకున్నారని చెప్పారు. అమెరికా మాజీ అధ్యక్షుడు, మరో అభ్యర్థి ట్రంప్ గైర్హాజరీలో రిపబ్లిక్ చర్చలో వివేక్ కీలకంగా నిలిచారని కూడా వెల్లడించింది. చర్చ అనంతరం జరిగిన సర్వేలో 28శాతం మంది ఆయన ప్రదర్శన బెస్ట్ అన్నారు. 27శాతం మంది ఫ్లోరిడా గవర్నర్ రాన్ డిసాంటిస్‌కు మద్దతుగా నిలవగా, మాజీ ఉపాధ్యక్షుడు మైక్‌పెన్స్‌కు 13శాతం మంది, నిక్కీ హేలీకి 7శాతం మంది అనుకూలంగా ఓటేశారు. అలాగే గూగుల్‌లో ఎక్కువగా వెతికిన నేతల్లో వివేక్ ముందు వరుసలో ఉండగా, ఆయన తర్వాతి స్థానంలో హేలీ ఉన్నారు. ఆయన అందరి దృష్టిని ఆకర్షించారని కూడా ఒక నివేదిక వెల్లడించింది. అలాగే చర్చ అనంతరం మీడియాతో మాట్లాడుతూ వివేక్ ఎంత ధీమాగా కనిపించారు. అభ్యర్థిత్వ రేసులో ట్రంప్, తాను మాత్రమే మిగులుతామని జోస్యం చెప్పారు. అలాగే చర్చావేదికపై ట్రంప్‌ను కొనియాడారు.

# నల్లగొండలో 12 స్థానాలు కాంగ్రెస్‌కే

నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ !
శాండ్, లాండ్, మైన్, వైన్
దోపిడీదొంగలు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు
తలసరి రుణంలో తెలంగాణ నం. 1
మాజీ టిపిసిసి అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ ఎన్నికల పోలింగ్ బహుశా నవంబర్ 30న జరిగే అవకాశం ఉందని ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 12 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని టిపిసిసి మాజీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జోస్యం చెప్పారు. గాంధీభవన్‌లో శుక్రవారం ఉత్తమ్ హుజూర్‌నగర్‌కు పద్మావతి కోదాడకు అభ్యర్థిత్వం కోరుతూ దరఖాస్తు చేసుకొని అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ డిసెంబర్ మొదటి వారం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అవుతఉందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ దేశంలోనే పర్‌క్యాపిటా లోన్ విషయంలో నెంబర్ 1 అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరిపై 20వేల పై చిలుకు అప్పువుందని ఆయన చెప్పారు. అంతే కాదు మద్యం రోజువారి వినియోగంలో అవనీతిలో కూడా నెంబర్ వన్‌గా తెలంగాణ నిలిచింది అని ఉత్తమ్ అన్నారు. బిఆర్ఎస్ మాదిగ, ముదిరాజ్ సామాజిక వర్గంను విస్మరించిందని మంత్రిమండలిలో మంత్రులు లేరని ఇపుడు టికెట్ల కేటాయింపులో కూడా ముదిరాజ్‌లకు మొండి చెయ్యిచూపారని అన్నారు. కెసిఆర్ అన్ని రంగాల్లో వైఫల్యం చెందారు. తెలంగాణలోని 119 నియోజకవర్గాల ఎమ్మెల్యేలను సామంతులుగా చేసుకొని కెసిఆర్ అవినీతి సామ్రాజ్యం పాలిస్తున్నారని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు శాండ్, లాండ్, వైన్, మైన్ దోచుకొనే దోపిడీ దొంగలుగా వ్యవ హరిస్తున్నారని విమర్శించారు. దళితబంధు, బిసిబంధు నామమాత్రం పథకాలు హుజుర్‌నగర్‌లో అర్హుల నుంచి 50 శాతం కమీషన్‌లు తీసుకొంటున్నారని ఆయన ఆరోపించారు. కలెక్టర్‌కు ఫోన్ చేసినా స్పందించడం లేదు. దళితబంధు, డబుల్‌బెడ్ ఇళ్లు ఇలా ఏ యూనిట్ గ్రౌండింగ్ కాకముందే లంచాలు చెల్లించాల్సి వస్తున్నదని అన్నారు. బిఆర్ఎస్ మొత్తం దోపిడీ అక్రమార్జనపై దృష్టి సారించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక వ్యవస్థ అని టిక్కెట్లు వ్యక్తిగత రాగద్వేషాలతో ప్రకటించదని కుటుంబపార్టీలు మాత్రమే ఇంట్లో కూర్చొని టిక్కెట్లు ప్రకటిస్తారని అన్నారు. భయంతోనే సిఎం కెసిఆర్ రెండుచోట్లలో పోటీ చేస్తున్నారని అన్నారు. కమ్యూనిస్టులకు మోసం చేస్తాడని నాకు ముందే అర్థమైందని ఆయన అన్నారు. ఉత్తమ్ వెంట మహేష్‌కుమార్‌గౌడ్, శంకర్‌నాయక్, రోహిన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## వనపర్తిలో ఏసిబికి చిక్కిన ఆర్ఐ

విరాసత్ చేయడానికి రూ.10వేల లంచం డిమాండ్



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 25, ప్రభాతవార్త:** రూ.10వేలు లంచం ఇస్తేనే విరాసత్‌కు పంచనామా చేస్తానని ఆర్ఐ చెప్పడంతో రూ.5వేలకు బేరమాడి ఎసిబి అధికారులకు పట్టించిన ఘటన వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలంలో చోటుచేసుకున్నది. ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన గట్టన్నకు పట్టణ శివారులో 2.26ఎకరాల భూమి ఉన్నది. అయితే గట్టన్న మరణించడంతో ఆయన భూమిని వారసులు నాగప్ప, ఆంజనేయులు, మైబమ్మ తమకు విరాసత్ చేయాలని మీ సేవలో దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం వారు వారు తహసీల్దార్‌ను కలిసి విరాసత్ చేయాల్సిందిగా కోరితే ఆర్ఐ పంచనామా అనంతరం చేస్తామని చెప్పడంతో ఆర్ఐను కలిశారు. పంచనామా నిర్వహించిన ఆర్ఐ నర్సింహులు రూ.10వేల లంచం డిమాండ్ చేశాడు. వారి తరఫున వారి బాబాయి జానకిరాములు ఆర్ఐని కలిసి రూ.5వేలకు బేరం చేసుకొని ఎసిబిని ఆశ్రయించారు. జనాకిరాములు ఇచ్చిన రూ.5వేలు ఆర్ఐ తీసుకుంటుండగా ఎసిబి అధికారులు అదుపులోకి ఆయనను తీసుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ శ్రీకృష్ణ గౌడ్ తెలిపారు. నిందితుడిని ఎసిబి స్పెషల్ కోర్టు నాంపల్లిలో హాజరుపర్చనున్నట్లు మీడియాకు వెల్లడించారు.

## హీరో అల్లు అర్జున్‌కు అభినందనలు

**టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** జాతీయ ఉత్తమ నటుడుగా పుష్ప సినిమా హీరో అల్లు అర్జున్‌కు అవార్డు రావడం పట్ల టిపిసిసి అధ్యక్షుడు ఎంపి రేవంత్‌రెడ్డి హర్షం తెలిపారు. పుష్ప, ఆర్ఆర్ఆర్ సినిమా బృందాలకు రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు. జాతీయ సినిమా అవార్డుల్లో ఉత్తమ అవార్డులు గెలుచుచున్న నటులకు, నటీమణులకు మిగితా సినిమా బృందానికి హృదయపూర్వక శుభకాంక్షలు అని ఆయన చెప్పారు. అల్లు అర్జున్ కష్టపడి పనిచేసి జాతీయస్థాయి నటుడిగా ఎదిగారని, ఆయన మరిన్ని అవార్డులు పొందాలని ఆకాంక్షించారు.

## ఇఎస్ఐ కుంభకోణంపై ఇడి ఛార్జిషీట్

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఈఎస్ఐ స్కాంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) శుక్రవారం నాడు నాం పల్లి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసింది. రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ నమోదు చేసిన కేసు ఆధారంగా రంగంలో దిగిన ఈడీ ఆ తరువాత వేరుగా కేసు నమోదు చేసి వి చారణ చేబట్టిన ఈడీ మనీలాండరింగ్ కోణంలో విచారించడం తెలిసిందే. ఈ క్రమంలోనే ఈఎస్ఐ మాజీ డైరక్టర్ దేవికారాణి సహా 15 మందిని నిందితులుగా చేర్చిన ఈడీ ఇందులో భాగంగా వీరికి సంబంధించిన 144 కోట్ల రూపాయల ఆస్తులను జప్తు చేసింది. వైద్యం చేయకుండానే చేసినట్లు, మందులు కొనకుండానే కొన్నట్లు చూపడ ం ద్వారా ఈఎస్ఐ మాజీ డైరక్టర్ దేవికారాణి సహా కొందరు అధికారులు, ఫార్మా నిర్వాహకులు భారీ కుంభకోణానికి పాల్పడడం తెలిసిందే. ఐదేళ్ల పాటు వీరంతా 300 కోట్ల రూపాయల వరకు అవినీతికి పాల్పడినట్లు ఎసిబి అధికారులు అప్పట్లో నిగ్గు తేల్చారు. ఈ కేసులో నిందితులంతా అరెస్టయి బెయిలుపై విడుదలయ్యారు. దోషులకు నాంపల్లి ఎసిబి కోర్టు ఏ శిక్ష ఖరారు చేస్తుందనే దానిపై ఉత్కంఠ నెలకొంది.



ముదిరాజ్ సంఘం నేతలతో కలిసి అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తదితరులు

## ఘనంగా కృష్ణస్వామి ముదిరాజ్ జయంత్యుత్సవాలు

హాజరైన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** తెలంగాణ ముదిరాజ్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పుట్టి యాదగిరి ముదిరాజ్ ఆధ్వర్యంలో స్వర్గీయ కొరవి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అంబర్‌పేట్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ హాజరై ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికే కోకాపేట్‌లో ముదిరాజ్‌లకు ఐదు ఎకరాల భూమిని కేటాయించిందన్నారు. అంబర్‌పేట్‌లో ముదిరాజ్‌సంఘం తరఫున భూమి ఉంటే సామాజిక భవనం నిర్మిస్తానన్నారు. ముదిరాజ్ సంక్షేమసంఘం నాయకులు పలు తీర్మానాలు చేశారు. ముదిరాజ్‌లను బిసి డి నుంచి బిసి ఎలోకి తేవాలని, అంబర్‌పేట్‌లో ముదిరాజ్‌కు సామాజిక భవనం నిర్మించాలని, అన్నిపార్టీలు ముదిరాజ్‌లకు టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీమంత్రి కృష్ణయాదవ్, అంబర్‌పేట్ కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్‌గౌడ్, వివిధ పార్టీల నాయకులు ఆనంద్‌గౌడ్, దూసరి శ్రీనివాస్‌గౌడ్, శ్రీరాములు ముదిరాజ్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## ములుగులో గోవింద్‌నాయక్ ఆత్మీయ సమ్మేళనం

2009 నుండి 2023 వరకు దక్కని టిక్కెట్

**ములుగు, ఆగస్టు 25, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ ములుగు జిల్లా కేంద్రంలో తన మద్ధతుదారులతో శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం బిఆర్ఎస్ పార్టీలో ఉద్యమ కాలం నుండి సీనియర్ నాయకుడిగా ఉంటూ ఉద్యోగానికి రాజీనామా చేసి రాష్ట్రం వచ్చేంత వరకు పోరాడనని అన్నారు. 2004లో ఎంఎల్ఏ టికెట్ ఆశించానని, అప్పుడు కాంగ్రెస్ పార్టీలో పొత్తులో భాగంగా టికెట్ పొడెం వీరయ్యకు ఇవ్వడం జరిగిందని, 2009 లో మళ్లీ టికెట్ అడగ్గా సీతక్క ఇచ్చారని, 2014 లో రాష్ట్రం సాధించుకున్నాక టికెట్ అడిగానని, అప్పుడు అజ్మీర చందూలాల్‌కు టికెట్ ఇవ వ్వగా ఆయనను భారీ మెజార్టీతో గెలిపించుకున్నామని తెలిపారు. 2018 లో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ నుండి టికెట్ అడగ్గా మళ్లీ చందూలాల్‌కే టికెట్ ఇచ్చారని, ప్రస్తుతం 2023 ఎన్నికలో టికెట్ ఇవ్వమని అడగ్గా బడే నాగజ్యోతికి ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఉద్యమ కాలం నుండి పార్టీ జెండాను మోస్తూ గ్రామా గ్రామాన తిరుగుతూ పార్టీ కార్యక్రమాలు చేపడుతున్నానని, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్నానని ఆవేదన చెందారు. అయినప్పటికీ నాకు ఎంఎల్ఏ టికెట్ ఇవ్వడంలేదని, తగిన న్యాయం జరుగడంలేదని గోవింద్ నాయక్ తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ నాకు ఏదైనా మంచి అవకాశం కల్పించాలని, అలాగే సీనియర్ కార్యకర్తలకు, ఉద్యమకారులకు తగిన గుర్తింపు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వవైద్యుల సమస్యలు పరిష్కరించాలి

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ వైద్యుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం డిమాండ్ చేసింది. వైద్య, ఆరోగ్య శాఖలోని ప్రభుత్వ వైద్యుల సమస్యలను పరిష్కరించాలని.. లేకపోతే త్వరలోనై వైద్య గర్జనను నిర్వహిస్తామని సంఘం నేతలు స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం వైద్యులకు అండగా ఉంటుందని సంఘం నాయకులు స్పష్టం చేశారు.

> పరిష్కరించకపోతే వైద్యగర్జన నిర్వహిస్తాం
> తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం
> విస్తృతస్థాయి సమావేశం తీర్మానం

శుక్రవారం తెలంగాణ ప్రభుత్వ వైద్యుల విస్తృతస్థాయి సమావేశం హైదరాబాద్‌లో నిర్వహించారు. సమావేశం అనంతరం సంఘం నాయకులు డాక్టర్ పల్లం ప్రవీణ్, డాక్టర్ బొంగు రమేష్, డాక్టర్ లాలూ ప్రసాద్ రాథోడ్, డాక్టర్ నరహరి, డాక్లర్ కళ్యాణ్ చక్రవర్తి, డాక్టర్ అజ్మీరా రంగ, డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ ప్రతిభా లక్ష్మి, డాక్టర్ జయశ్రీ, డాక్టర్ రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌లో 2016 పీఆర్‌సీ వేతన బకాయిలను 2023 వరకు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రూరల్ మెడికల్ కాలేజీల్లోని బోధనా వైద్యులకు రూరల్ అలవెన్స్ ఇవ్వాలని, మెడికల్ కాలేజీల్లో తగిన వసతులు కల్పించాలని కోరారు. వైద్య విధాన పరిషత్‌లోని వైద్యులకు సంబంధించి వైద్యులు, మరియు సిబ్బందికి 101 ద్వారా ట్రెజరీ జీతాలు చెల్లించాలి, హెల్త్ కార్డులు జార చేయాలి, ఆసుపత్రి స్థాయికి తగ్గ సిబ్బంది నియామకం చేయాల న్నారు. డైరక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్‌లో నిర్ణీతకాల వ్యవధి ప్రమోషన్లు డీహెచ్ పరిధిలోని వైద్యు లకు కల్పించాలన్నారు. 6 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారికి డిసిగ్నేటెడ్ డిప్యూటీ సివిల్ సర్జన్, 12 సంవత్సరాలు పూర్తయిన వారికి డిసిగ్నేటెడ్ సివిల్ సర్జన్‌కు హోదా కల్పించాలని కోరారు. ఈఎస్ఐలో నిర్ణీత కాల వ్యవధి ప్రమోషన్లు ఇవ్వాలి, ప్రత్యేక అలవెన్సులు ఇవ్వాలి.. పల్లె దవఖానాలు, బస్తీ దవఖానాల్లో కాంట్రాక్ట్ వైద్యులను రెగ్యులరైజ్ చేయాలి, పల్లె దవఖానాల్లో ఉన్న వైద్యులకు కనీసం వేతనం రూ. 60,000 పెంచాలని, పల్లె దవఖానాల్లో వసతులు మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని.. పరిష్కరించకపోతే వైద్య గర్జనను నిర్వహిస్తామని హెచ్చరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ, ఈశ్వరప్ప, సంగమేశ్వర్ తదితరులు

## బిసిలంతా తిరుగుబాటుకు సిద్ధంగా ఉండాలి

రాజకీయంగా అణచివేసే కుట్రలను తిప్పికొడతాం: ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఆగస్టు 25,ప్రభాతవార్త:** రాష్ట్రంలో వివిధ రాజకీయ పార్టీలు బిసిల పట్ల వ్యవ హరిస్తున్న తీరుపట్ల బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అసహనం వ్యక్తం చేశారు. బిసిలకు గొర్లు, చేపలు పథకాలు కాదని అసెంబ్లీ, ముఖ్యమంత్రి సీట్లు కావాలన్నారు. అందుకు రాష్ట్రంలోని బిసి నాయకులు, కులాలు తిరుగుబాటుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం అధ్యక్షుడు వెన్నె ఈశ్వరప్ప, గౌరవాధ్యక్షుడు పటోళ్ల సంగమేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వ హించిన మీడియా సమావేశానికి కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన అసెంబ్లీ అభ్యర్థుల జాబితాలో బిసిలకు తీవ్రఅన్యాయం జరిగిందన్నారు. యాభైశాతం సీట్లు కేటాయించాలని తాము డిమాండ్ చేస్తూంటే కేవలం 20శాతం టిక్కెట్లు కేటాయించి రాజకీయంగా అణచివేసే కుట్రలు చేస్తున్నారని దీన్ని సహించేందని లేదన్నారు. ముఖ్యంగా ముదిరాజ్, కురుమ, పెరిక, లింగాయత్, విశ్వకర్మలకు ఒక్క సీటు కూడా కేటాయించక పోవడం అన్యాయమన్నారు. సిఎం కెసిఆర్ పునరాలోచించి బిసిల సీట్లు బిసిలకు కేటాయించాలని అలాగే బిజెపి, కాంగ్రెస్ పార్టీలు బిసి అభ్యర్థులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, వెంకటేష్, జి.దినేష్‌పాటిల్, శివశరణ్, పరమేశ్వర్, మధు, సిద్దు, నరేంద్రవరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అంకాలజీ నర్సులకు ప్రత్యేక నైపుణ్యత అవసరం

**బసవతారకం ఆసుపత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ**




శిక్షణా సదస్సులో నర్సింగ్ సిబ్బందితో చైర్మన్ బాలకృష్ణ తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** కేన్సర్ రోగులకు సేవలు అందించే అంకాలజీ నర్సులకు ప్రత్యేక నైపుణ్యత అవసరమని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ అన్నారు. ఈమేరకు శుక్రవారం బంజారాహిల్స్‌లోని కొమరం భీం ఆదివాసీ భవన్‌లో బసవతారకం ఆసుపత్రి -రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆంకాలజీ నర్సెస్ అసోసి యేషన్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ అంకాలజీ నర్సింగ్ సింపో జియం సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ మానవ త్వానికి మారుపేరుగా నిలిచే నర్సింగ్ వృత్తిని ఎంచుకున్న వారికి ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ప్రొఫెషన్‌లో ఉన్నట్లే నర్సింగ్‌లో కూడా ప్రతిరోజు సరికొత్త పద్ధతులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తుందన్నారు. అలా వస్తున్న సాంకేతికతను, నూతన అంశాలను నేర్చుకోవాల్సిన అవసరం ఉంటుందన్నారు. ఎంతోబాధలో ఉండే రోగులకు అత్యంత దగ్గరగా ఉంటూ సేవలందించే భాగ్యం నర్సులకు దొరకుతుందని బసవతారకం ఆసుపత్రి స్థాపించి నప్పటి నుంచి నైపుణ్యం కలిగిన నర్సింగ్ సిబ్బందిని తయారు చేసుకోవాల్సిన అవసరాన్ని గుర్తించిందని తదనుగుణంగానే నర్సింగ్ కాలేజీ, నర్సింగ్ స్కూల్ ఏర్పాటు చేశామన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో అంకాలజీ నర్సింగ్ అంశాలపై చర్చించడమే కాకుండా అందుబాటులోకి వస్తున్న ఆధునిక పద్దతులపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్య క్రమంలో సిఇఒ ఆర్‌వి ప్రభాకర్, మెడికల్ డైరెక్టర్ టిఎస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం ముట్టడికి పిడిఎస్‌యు యత్నం

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పిడిఎస్‌యు ఆద్వర్యంలో రాష్ట్రసచివాలయం ముట్టడికి పిలుపునిచ్చారు. శుక్రవరం ఉదయం పలువురు విద్యార్థి నాయకులు అమరవీరుల చిహ్నం వద్దకు చేరుకోగా వారిని పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా పిడిఎస్‌యు నేతలు మాట్లాడుతూ బిఆర్ఎస్ సర్కార్ విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న ఫీరింబర్స్‌మెంట్ బిల్లుల్ని వెంటనే చెల్లించాలని లేదంటే ఉద్యమాన్ని మరింత ఉద్రుతం చేస్తామని హెచ్చరించారు.

## మాదకద్రవ్యాల స్మగ్లర్ల భరతం పడుతోన్న టి.నాబ్

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ఏర్పాటైన తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) గత జూన్, జూలై నెలల వ్యవధిలో 26 కోట్ల లక్షా 34 వేల 650 రూపాయల విలువచేసే మాదకద్రవ్యాలను జంట నగరాల పరిధిలో జప్తు చేసింది. ఈ క్రమంలో 196 కేసులు నమోదవగా ఇందులో 175 కేసులు గంజాయి కేసులున్నాయి. మిగతావి నార్కోటిక్ కేసులున్నాయి. ఈ సందర్భంగా 399 మంది డ్రగ్స్ స్మగ్లర్లు అరెస్టయ్యారు. జూన్ నెలలో 2473.218 కిలోల గంజాయి, 99.11 గ్రాముల ఎండిఎంఎ, 8.56 గ్రాముల హెరాయిన్, 83.95 గ్రాముల కొకైన్ పట్టుబడగా ఈ సందర్భంగా 80 కేసులు నమో దు చేశారు. మొత్తం 151 మంది డ్రగ్స్ స్మగ్లర్లు అరెస్టయ్యారు. కాగా జూలై నెలలో 2598.852 కిలోల గంజాయి 16.50 గ్రాముల ఎండిఎంఎ, 40 గ్రాముల హెరా యిన్, వంద గ్రాముల ఓపియం, 3.332 కిలోల హాష్ ఆయిల్, 400 గ్రాముల వెడ్ ఆయిల్, ఐదు బాక్సుల గంజా ప్యాకెట్లు, థెమీ ఫెంట్ ఇంజక్షన్లు 3851, రుమో ర్ఫ్ ట్యాబ్లెట్లు మూడు వేలు పట్టుబడ్డాయి. ఈ సందర్భంగా 116 కేసులు నమోదు చేశారు. మొత్తం 151961 మంది డ్రగ్స్ స్మగ్లర్లు అరెస్టయ్యారు. మొత్తం మీద రెండు నెలల వ్యవధిలో 5072.07 కిలోల గంజాయి, 115.61 గ్రాముల ఎండిఎంఎ.

> రెండు నెలల్లో రూ.26.01 కోట్ల మాదకద్రవ్యాల జప్తు

48.56 గ్రాముల హెరాయిన్, 83.95 గ్రాము ల కొకైన్, వంద గ్రాముల ఓపియం, 110 గ్రాముల హాష్ ఆయిల్, 3022 హాష్ ఆయిల్ (ఒబి), 400 గ్రాముల వెడ్ ఆయిల్, 3851, మూడు వేల రుమోర్ఫ్ ట్యాబ్లెట్లు జప్తు చేశారు. వీటి విలువ 26 కో ట్ల లక్షా 34 వేల 650 రూపాయలుగా వుంది. గత మే నెల 31వ తేదీన టి. నాబ్ ఏర్పాటవగా ఈ విభాగం వరుసగా మాదకద్రవ్యాల స్మగ్లర్ల భరతం పడుతున్నారు.

## రాష్ట్రంలో విద్యావ్యవస్థ నిర్వీర్యం

విద్యార్థుల భవిష్యత్తుతో సిఎం కెసిఆర్ చెలగాటం

22 వేల ఉపాధ్యాయ ఖాళీలన్నీ తక్షణమే భర్తీ చేయాలి : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తుతో సిఎం కెసిఆర్ చెలగాటం ఆడుతున్నారు, 33 జిల్లాలో కేవలం నలుగురే రెగ్యులర్ డిఇఒలు, డిప్యూటీ డిఈవో,ఎంఈవో పోస్టులన్నీ ఖాళీలు ఉన్నాయని, 22 వేల ఉపాధ్యాయ ఖాళీలన్నీ తక్షణమే భర్తీ చేయాలని, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం జీవన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయ పోస్టులు అన్ని భర్తీ చేయాలని, సిఎం కెసిఆర్‌కు రాష్ట్ర ఉద్యమం నిరు ద్యోగులు, విద్యార్థులు, రాష్ట్ర ఏర్పాటుతో సమాన విద్య అవకాశాలు లభిస్తాయని భావిస్తే నిరాశే ఎదురైందన్నారు. అలాగే రాష్ట్రంలో ఆంగ్ల మాధ్యమంలో అందరికీ సమాన విద్య లభిస్తుంది అనేది ప్రకటనలకే పరిమితం అయిందన్నారు. పాఠశాలల్లో విద్యార్థులే మరుగుదొడ్ల శుభ్రం చేసుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో గతేడాది విద్యార్థుల సంఖ్య 23 లక్షల నుండి ఈ ఏడాది 21 లక్షలకు తగ్గిపోయిందన్నారు. రాష్ట్రంలో అన్ని డిప్యూటీ డిఇఒ పోస్టులు, ఎంఇఒ పోస్టులు ఖాళీగా ఉండటంతో ప్రధానోపాధ్యాయులు ఎంఇఒలుగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు. ఉన్నత స్థాయి విద్యా ప్రైవేట్ విశ్వ విద్యాలయాలకు అప్పగించారన్నారు. రాష్ట్రంలో టెట్ అర్హత సాధించిన నిరుద్యోగులు 4 లక్షల మంది ఉన్నారన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నీ భర్తీచేసే ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు.

# 13,500 టీచర్ పోస్టుల భర్తీకి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలి

● విద్యా శాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడించిన అభ్యర్థులు

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 25, ప్రభాతవార్త:** గతంలో సిఎం కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన విధంగా 13,500 టీచర్ పోస్టుల భర్తీకి తక్షణమే డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సైఫాబాద్‌లోని రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ కమీషనర్ కార్యాలయాన్ని ముట్టడించడానికి వచ్చిన బిఎడ్, డిఎడ్ అభ్యర్థులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. వందలాది మంది పోలీసులు కమీషనర్ కార్యాలయాన్ని ఎదుట భారీగా బందోబస్తు చేపట్టారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన అభ్యర్థులను పోలీసులు జల్లెడ పట్టారు. బస్‌లు, ఆటోలు, ద్వీచక్ర వాహనాలు, నడుచుకుంటూ వెళ్ళేవారిపై ఎక్కడ నుంచి వస్తున్నారు, ఎక్కడి వెళుతున్నారు అని ప్రశ్నల వర్షం కురిపించారు. అనుమానం ఉన్న వారందరిని పోలీసు వాహనంలోకి ఎక్కించారు. ఇదిలా ఉండగా కొంతమంది అభ్యర్థులు రవీంద్రభారతి వైపు నుంచి ర్యాలీకి కమిషనర్ కార్యాలయంవైపు నుంచి ముట్టడికి వస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా అభ్యర్థులు టీచర్ పోస్టుల భర్తీకి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని, 5 వేలు కాదు, అన్ని కలిపి 15 వేలు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో పోలీసులు వారిని బలవంతంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీసులకు, అభ్యర్థులకు మధ్య వాగ్వివాదం, తొక్కిసలాట జరిగింది. కాగా కొంత మంది అభ్యర్థులు మాట్లాడుతూ భారీగా టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే ప్రభుత్వం కేవలం 5 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించడం దారుణమన్నారు. కెసిఆర్ 13,500 పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటనలు గుప్పించి ఇప్పుడు ఐదువేల పోస్టుల భర్తీ చేస్తామని ప్రకటించడం నిరుద్యోగ అభ్యర్థులను దారుణంగా మోసం



అభ్యర్థులను అరెస్టు చేస్తున్న పోలీసులు

చేయడమేన న్నారు. నోటిఫికేషన్‌లో కోసం సంవత్సరాల తరబడి వేలాది మంది అభ్యర్థులు ఎదురు చూస్తున్నారని, వేలాది రూపాయలు ఖర్చు పెట్టి కోచింగ్‌లు తీసుకోవడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## వెనుకబడినవర్గాల పక్షపాతి బిపి మండల్

**మండల్ స్ఫూర్తితో సిఎం బిసిల అభివృద్ధికి చర్యలు**

**తెలంగాణ బిసి కమిషన్ ఆఫీసులో బిపి మండల్ 104వ జయంతి వేడుకలు**

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** వెనుకబడిన వర్గాల కోసం జీవితమంతా పోరాడిన సంఘ సంస్కర్త బిందేశ్వరీ ప్రసాద్(బీపీ) మండల్ 104వ జయంతి దేశ వ్యాప్తంగా నిర్వహించారు. వెనుకబడిన వర్గాలైన బీసీలు ముందుండి బీపీ మండల్ జయంతి వేడుకలను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ కార్యాలయంలో కూడా బీపీ మండల్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో తెలంగాణ స్టేట్ బీసీ కమిషన్ సభ్యులు కె కిషోర్ గౌడ్, సీహెచ్ శుభప్రద పటేల్ పాల్గొన్నారు. బీపీ మండల్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిషోర్ గౌడ్, శుభప్రద పటేల్ మాట్లాడుతూ బీపీ మండల్ వెనుకబడిన వర్గాల పక్షపాతి అని కొనియాడారు. వెనుకబడిన వర్గాల కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. బీపీ మండల్ న స్ఫూర్తితో ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు బీసీల అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. అలాగే ఉస్మానియా యూనివర్సిటీలో కూడా బీపీ మండల్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీసీ ప్రొఫెసర్ దండెబోయిన రవీందర్ యాదవ్ బీపీ మండల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వెనుకబడిన తరగతుల సమగ్రాభివృద్ధికి-సంపూర్ణ బీసీ రిజర్వేషన్ల అమలే శరణ్యమని రవీందర్ అన్నారు. బీసీల రిజర్వేషన్లు సంపూర్ణంగా అమలు జరిగినప్పుడే వెనుకబడిన తరగతుల అభ్యున్నతి సాధ్యం అవుతుందని అన్నారు. బీపీ మండలన సిఫారసులను సంపూర్ణంగా అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు.

## గద్దర్ రచనలు ప్రజలకు ఎంతో స్ఫూర్తిని అందించాయి: ప్రధాని మోడీ

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** ఇటీవల మరణించిన ప్రజాగాయకుడు గద్దర్ పాటలు బడుగుల జీవితం, సమస్యలను ప్రతిబింబిస్తాయని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం గద్దర్ భార్య గుమ్మడి విమలకు ఆయన లేఖ రాశారు. గద్దర్ కుటుంబ సభ్యులకు ప్రధాని సానుభూతి తెలిపారు. ఆయన మృతి చెందారని తెలిసి చాలా బాధపడినట్లు ప్రధాని చెప్పారు. గద్దర్ రచలను ప్రజలకు ఎంతో సూర్తిని అందించాయని లేఖలో మోడీ పేర్కొన్నారు.


प्रधान मंत्री
Prime Minister

New Delhi
21st August, 2023

Smt. Gummadi Vimala Gaddar Ji,

I am deeply pained to learn about the demise of Shri Gummadi Vittal Rao Ji, widely known as 'Gaddar'. Heartfelt condolences to the family in this hour of intense grief.

The themes of his poems and folk songs in Telugu reflected the challenges faced by the disadvantaged sections of the society. His creative works also provided encouragement to the people.

He always remained passionate about the progress of Telangana. His contribution towards revitalizing a traditional art form will be remembered by the people.

The deep sense of loss being felt by you can never be expressed in words. May the family and well-wishers be granted the strength to bear this loss.

Om Shanti!

(Narendra Modi)

Smt. Gummadi Vimala Gaddar
Janampata
Plot no.26, Bhudevi Nagar Colony
Venkatapuram, Secunderabad
Telangana – 500015

# కెసిఆర్‌కు ఎటిఎంగా మారిన 'ధరణి'

**అధికారంలోకి వచ్చాక దాన్ని కచ్చితంగా రద్దు చేస్తాం**

**ప్రగతిభవన్, రాజ్‌భవన్ మధ్య అగాధం ఉన్నట్లుగా సిఎం నమ్మించారు**

**మోడీ, కెసిఆర్, అసదుద్దీన్ రూపం వేరు.. మనసు ఒక్కటే**

**కాంగ్రెస్‌లో చేరిన బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యుడు ఎన్‌పి వెంకటేశ్: టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** ధరణి కెసిఆర్‌కు ఎటిఎంగా మారిందని గతంలో కాళేశ్వరం పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులు కెసిఆర్‌కు ఏటిఎం గా ఆయనకు వుండేవని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి చెందిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రముఖ న్యాయవాది ఎన్‌పి వెంకటేశ్ తోపాటు పలువురు బిఆర్‌ఎస్ బిజెపి నుంచి కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడినారు. జూబ్లిహిల్స్ నివాసంలో కండువా కప్పి వారిని రేవంత్ పార్టీలో ఆహ్వానించారు, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ధరణిని రద్దు చేసి దానికంటే మెరుగైన పద్ధతి తీసుకొచ్చి భూములను రక్షిస్తామని చెప్పారు.

ధరణిని కెసిఆర్ తన దోపిడికి వాడుకుంటున్నారని ఆరోపించారు. ధరణి వున్నంతకాలం దళిత,గిరిజన భూములకు రక్షణ లేదని ఆయనఅన్నారు. ధరణి వచ్చాక35 లక్షల ఎకరాల దళిత గిరిజన భూములను కొల్లగొట్టారని ఆయన అన్నారు. కెసిఆర్ దళారిగా మారి వేలమంది విఆర్‌వోల పని ఆయన ఒక్కడే చేస్తున్నారని అన్నారు. ధరణిపై 12 గ్రామపంచాయతీల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయం స్వీకరిస్తారా అని రేవంత్ సవాల్ చేశారు. ధరణి రద్దు చేస్తే రైతుబంధు రైతుబీమా ఎలా వస్తుందని కెసిఆర్ ప్రశ్నలో పసలేదని 2020 ధరణివచ్చిందని అంతకుముందే రైతుబంధు రైతుబీమా పథకాలు వుండేవని గుర్తుచేశారు. రెవెన్యూశాఖ రికార్డుల ఆధారంగా లబ్దిదారులకు న్యాయం చేస్తామని అన్నారు.

మంత్రి శ్రీనివాసగౌడ్ దోపిడి ప్రశ్నిస్తే బిసికార్డు ముందుపెడుతున్నారు. ప్రగతి భవన్ రాజ్‌భవన్ మధ్య అగాధం ఉన్నట్లు ఉప్పు నిప్పు అన్నట్లు వ్యవహారించి కెసిఆర్ నమ్మించారని రేవంత్ విమర్శించారు. ఇపుడు ఎన్నికలు వస్తుండటంతో ఇద్దరు రాజ్‌భవన్‌లో తలుపులు మూసి మాట్లాడుకున్నారు. మీ మధ్య ఏం రహస్యం ఉంది అని రేవంత్ ప్రశ్నించారు. ఇన్నాళ్ళు ఇదే గవర్నర్‌ను బిజెపి అధ్యక్షురాలని కెసిఆర్ విమర్శించారని ఆయన దుయ్యబట్టారు. మోదీ, కెసిఆర్ అసదుద్దీన్ ముగ్గురు తోడుదొంగలు ముగ్గురిరూపం వేరైనా మనసు ఒక్కటే కారు ఢిల్లీ వెళ్లి కమలం అవుతుంది అని వ్యంగోక్తులు విసిరారు. సంక్షేమపథకాలు అన్ని అమలు చేస్తామని నాణ్యమైన పెన్షన్ రుణమాఫి, ఆరోగ్యశ్రీ పథకాలు అమలు చేస్తామని ఆయన తెలిపారు.

## రైతుకు చేరని రుణమాఫీ

**బకాయిలకే బ్యాంకుల జమ**

**సాంకేతిక చిక్కులతో నిధులు వెనక్కి**

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** తెలంగాణ సర్కార్ ఇటీవల విడుదల చేసిన లక్ష రూపాయల లోపు రుణ మాఫీ సొమ్ములు పలువురు రైతులకు చేరడం లేదు. రుణాలను ఇప్పలికే చెల్లించిన రైతులకు రుణ మాఫీ సొమ్మును ఇవ్వకుండా ఇతర బకాయిలుకు పలు బ్యాంకులు జమ చేసుకుంటున్నాయి. మరికొన్ని చోట్ల సాంకేతిక పరమైన సమస్యలతో రుణ మాఫీ నిధులు వెనక్కి మళ్లుతున్నాయి. కొందరికి మూతపడిన ఖాతాల్లోలన డబ్బులు జమ అయిన తదుపరి అవి తిరిగి వెళ్లిపోతుండగా, ఇంకొందరికి డబ్బులొచ్చినట్లు ఫోన్లకు మెసేజ్‌లు వచ్చినా ఖాతాల్లో మాత్రం సొమ్ములు పడటం లేదని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇంకొందరికి ఒకటి కంటే ఎక్కువ ఖాతాల్లో బకాయిలు ఉన్నాయని, మరికొందరివి ఫ్రిజ్ అయ్యాయని బ్యాంకర్లు రకరకాల కారణాలు చెబుతున్నారు. 2018 సంవత్సరంలో లక్ష రూపాయల లోపు పంట రుణం తీసుకున్న రైతులు తదుపరి వాటిని రెన్యువల్ చేసుకోకపోవడం, అటువంటి ఖాతాలను కొనసాగించకుండా వదలివేయడం వంటి కారణాలతో కొన్ని బ్యాంకు ఖాతాలు క్లోజ్ అయ్యాయి. ఆంధ్రాబ్యాంకు, ఎస్‌బీహెచ్ వంటి బ్యాంకులు ఇతర వాటిల్లో విలీనం కావడంతో ఖాతా నెంబర్లు, ఐఎఫ్‌ఎస్ కోడ్ నెంబర్లు మారాయి. రుణ మాఫీ సొమ్ము గతంలో ఉన్న పాత బ్యాంకు ఖాతాల్లోనే జమ అవుతున్నాయి.

## అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల పదవీవిరమణ వయస్సు 65 యేళ్లకు పెంపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 25:** అంగన్వాడీ టీచర్లు,హెల్పర్లకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. వీరి పదవీ విరమణ వయస్సును 65కు పెంచారు. అలాగే,ఉద్యోగ విరమణ చేసే టీచటర్లకు రూ.1లక్ష,మినీ అంగన్వాడీ టీచర్లు,హెల్పర్లకు రూ.50,000 ఆర్థిక సాయం అందిస్తారు. టీచర్లు,హెల్పర్లకు పదవీ విరమణ తర్వాత ఆసరా పెన్షన్లు మంజూరు చేయనున్నారు. 3,989 మినీ అంగన్వాడీ కేంద్రాల స్థాయిని పెంచారు. ఈ మినీ అంగన్వాడీల వేతనాలు పెంచారని మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు.

## రాష్ట్రంలో లిక్కర్ ప్రజాస్వామ్యం

**రైతు స్వరాజ్య వేదిక ధ్వజం**

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో లిక్కర్ ప్రజాస్వామ్యం వర్థిల్లుతోందని రైతు స్వరాజ్య వేదిక అభ్యంతరం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే అతి ముఖ్య ఆదాయాల్లో జీఎస్టీ, సేల్స్ టాక్స్ తర్వాత మద్యంపై పన్ను కీలకమైందని స్వరాజ్య వేదిక కన్వీనర్ కన్నెగంటి రవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2014లో మద్యం ద్వారా దాదాపు 2,500 కోట్ల రూపాయల ఆదాయం ఉంటే అది ఇప్పుడు 20 వేల కోట్ల రూపాయలకు భారీగా పెరిగిందని వివరించారు. జాతీయ కుటుంబ సర్వే రౌండ్ 5 ప్రకారం రాష్ట్రంలోని మగవాళ్లలో 50 శాతం మంది మద్యం అలవాటుకు బానిసలయ్యారని వాపోయారు. మద్యం సృష్టిస్తున్న విధ్వంసం కారణంగా మహిళలపై హింస, రోడ్డు ప్రమాదాలు, నేరాలు పెరుగుతున్నట్లు అంచనాగా తెలిపారు. ప్రభుత్వానికి ఆదాయాన్ని, లిక్కర్ వ్యాపారులకు లాభాలను, ఎక్సైజ్ అధికారులకు లంచాలను, రాజకీయ పార్టీలకు చందాలను అందిస్తున్న మద్యం, దాన్ని సేవించిన కుటుంబాలను మాత్రం అప్పుల ఊబిలోను, అనారోగ్య బారిన పడేలా చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎవరెన్ని ట్రిక్స్ చేసినా హ్యాట్రిక్ కెసిఆర్‌దే

**మంత్రి హరీశ్‌రావు సమక్షంలో చేరికలు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 25:** రాష్ట్రంలో ఎవరెన్ని ట్రిక్ చేసినా హ్యాట్రిక్ కెసిఆర్‌దేనని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. రాష్ట్రానికి స్ట్రాంగ్ లీడర్ కావాలా? రాంగ్ లీడర్ కావాలా? ఎవరు కావాలో ప్రజలు,మేధావులు ఆలోచించాలని మంత్రి సూచించారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మంత్రులు హరీశ్‌రావు, గంగుల కమలాకర్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బిఎన్‌రావు బిఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా బిఎన్‌రావుకు మంత్రి హరీశ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వివిధ జిల్లాలకు చెందిన ఐఎంఏ అధ్యక్షులు,70 మంది డాక్టర్లు బిఆర్‌ఎస్‌లో చేరారు. చేరికల అనంతరం మంత్రి హరశ్‌రావు మాట్లాడుతూ... ఒకనాడు ఎంబీబీఎస్ చదవాలంటే ఇతర దేశాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. కానీ నేడు తెలంగాణలో ఉంటూనే ఎంబీబీఎస్ చదివే అవకాశం దక్కిందన్నారు. ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ చొప్పున ఏర్పాటు చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని స్పష్టం చేశారు. మన రాష్ట్ర విధానాన్ని చూసి కేంద్రం ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ విధానాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. ప్రజలకు మంచి చేసే పనులు పత్రికల్లో ఎక్కువగా కనపడవు కానీ ఎదుటి వారిని



తిడితే వార్తల్లో ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారని పేర్కొన్నారు. రాష్ట్రానికి పేపర్ లీడర్ కావాలా, ప్రాపర్ లీడర్ కావాలా ప్రజలు ఆలోచించాలి ఆయన సూచించారు. తెలంగాణ ఫార్మా హబ్‌నే కాకుండా నేడు హెల్త్ హబ్, ఐటీ హబ్‌గా ఎదిగిందని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ ధాన్యం ఉత్పత్తిలో నెంబర్ వన్ స్థానంలో ఉందని, వైద్యుల ఉత్పత్తిలోనూ నెంబర్ వన్‌గా ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 2014లో 30శాతం డెలివరీలు జరిగితే, నేడు 72.8 శాతానికి పెరిగాయని మంత్రి పేర్కొన్నారు.

## ఖరీఫ్‌లో 521.27 లక్షల టన్నుల బియ్యం సేకరణ

**భారత ఆహార సంస్థ నిర్ణయం**

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** ప్రస్తుత ఖరీఫ్ సీజనులో పండించిన వరి ధాన్యానికి సంబంధించిన బియ్యం సేకరణకు కేంద్రం ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా ఈ సీజనులో దేశ వ్యాప్తంగా సాగైన వరి పంట నుండి మొత్తంగా 521.27 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరించాలని భారత ఆహార సంస్థ ఎఫ్‌సిఐ ప్రాథమికంగా నిర్ణయించింది. ఈ ఏడాది నిర్దేశించుకున్న లక్ష్యంలో పంజాబ్ రాష్ట్రం నుండి 122 లక్షల మెట్రిక్ టన్నులు, చత్తీస్‌గడ్ నుండి 61 లక్షల మెట్రిక్ టన్నులు, తెలంగాణ నుండి 50 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించాలని నిర్ణయించుకుంది. అలాగే ఒడిశా నుండి 44.28 లక్షల మెట్రిక్ టన్నులు, ఉత్తరప్రదేశ్ నుండి 44 లక్షల మెట్రిక్ టన్నులు, హర్యానా నుండి 40 లక్షల మెట్రిక్ టన్నులు, మధ్యప్రదేశ్ నుండి 34 లక్షల మెట్రిక్ టన్నులు, బీహార్ నుండి 30 లక్షల మెట్రిక్ టన్నులు, ఆంధ్రప్రదేశ్ నుండి 25 లక్షల మెట్రిక్ టన్నులు, పశ్చిమబెంగాల్ నుండి 24 లక్షల మెట్రిక్ టన్నులు, తమిళనాడు నుండి 15 లక్షల మెట్రిక్ టన్నుల మేర బియ్యాన్ని ఈ ఖరీఫ్ సీజనులో భారత ఆహార సంస్థ సేకరించనుంది. గత ఏడాది ఖరీఫ్ సీజనులో 518 లక్షల మెట్రిక్ టన్నుల మేర బియ్యాన్ని సేకరించాలని నిర్ణయించగా, రాష్ట్రాల నుండి 496 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా అయింది. కాగా తెలంగాణ నుండి బియ్యం సేకరించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రాష్ట్రంలో వానాకాలం సీజనులో సాగైన వరి ధాన్యాన్ని బియ్యం కింద మార్చి ఇవ్వనుంది. ఈ వానాకాలం సీజనులో తెలంగాణలో వరి ధాన్యం దిగుబడి పెరుగుతుందని, దీంతో 67 లక్షల టన్నులమే మేర బియ్యం సేకరించాలని రాష్ట్ర సర్కార్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అయితే ఇందులో 50 లక్షల టన్నుల మేర బియ్యం తీసుకునేందుకు కేంద్రం అంగీకరించింది. గత ఏడాది 50 లక్షల టన్నుల బియ్యాన్ని తెలంగాణ నుండి తీసుకునేందుకు కేంద్రం అంగీకారాన్ని తెలుపగా, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం 44 లక్షల టన్నులను మాత్రమే సరఫరా చేయగలిగిందని భారత ఆహార సంస్థ అధికారవర్గాలు వెల్లడించాయి.

## నేడు సిఎం కెసిఆర్ చేతుల మీదుగా 1.25 కోట్ల మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభం

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల ముగింపు కార్యక్రమం సందర్భంగా రంగారెడ్డి జిల్లా మంచిరేవుల ఫారెస్ట్ రేక్ పార్కులో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు శనివారం కోటీ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటున్నారు. తెలంగాణ హరితహారం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 26న ఒక రోజు,ఒక కోటీ మొక్కలు రాష్ట్ర వ్యాప్తంగా నాటే కార్యక్రమం జరగనున్నది. ఫారెస్ట్ రేక్ పార్క్ మొయినాబాద్,లో ఉంది. మొత్తం విస్తీర్ణం 256 ఎకరాలు, ఇంతకు ముందు ఈ ప్రాంతం డంపింగ్ గ్రౌండ్‌గా తలపించేది. భవన నిర్మాణ వ్యర్థాలతో నిండి ఉండేది. దశాబ్దాల పాటు నిర్లక్ష్యానికి గురైన తెలంగాణను బంగారు తెలంగాణా మార్చుకునేందుకు నడుం కట్టింది. సంక్షేమం, అభివృద్ధి పథకాలకు తోడుగా రాష్ట్రాన్ని అత్యంత నివాసయోగ్యమైన పచ్చన ప్రాంతంగా మార్చాలని ముఖ్యమంత్రి కెసిఆర్ తలచారు. ఆ ఆలోచనల్లోంచి పుట్టిందే తెలంగాణాకు హరితహారం. రాష్ట్రం ఏర్పాటైన తొలినాళ్లలోనే తీసుకున్న అత్యంత ప్రాధాన్యత పథకాలలో తెలంగాణాకు హరితహారం ఒకటి. మన వారసులకు, రానున్న తరాలకు ఆస్తులు పంచడం కంటే స్వచ్ఛమైన గాలిని, నివాస యోగ్యమైన పచ్చని ప్రకృతి పరిసరాలను అందించాలనే గొప్ప సంకల్పనమే హరితహారామే పునాది. ఇలా ఆలోచించటంతో పాటు ఆ దిశాగా ప్రజలకు ఒక సామాజిక కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేసిన తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి దక్కనుంది. తాను నమ్మిన ప్రకృతి పునరుజ్జీవనాన్ని తెలంగాణ సమాజంలో ప్రతి మదికి ఎక్కేలా చేయటంలో ముఖ్యమంత్రి సఫలం అయ్యారు. ఆ కృషి, పట్టుదల ఫలితాలే దశాబ్ది తెలంగాణలో మన కళ్ల ముందుకు ఆకు పచ్చగా పంరుచుకున్నాయి. ఇన్నేళ్లుగా నాటిని మొక్కలు చెట్టుగా మారి ఆక్సిజన్‌తో పాటు పాటు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి.

హరితహారం తెలంగాణ సాధనలో ప్రభుత్వ సంకల్పం, ప్రజల భాగస్వామ్యమే పచ్చని విజయానికి సాక్షిగా నిలిచింది. ఇలా రాష్ట్రమంతటా పచ్చదనం వెల్లివిరియాలంటే తెలంగాణాకు హరితహారం నిరంతర ప్రక్రియగా కొనసాగాలి. మొక్కలు నాటడం, వాటి సంరక్షణ మన జీవన విధానంలో భాగంగా మారింది. తెలంగాణాకు హరితహారంతో 2015 నుంచి ఇప్పటి వరకు దాదాపు ఎనిమిది శాతం గ్రీన్ కవర్ పెరిగింది. అటవీ పునరుద్దరణ ప్రక్రియ సత్ఫలితాలు ఇస్తుంది. అందులో భాగంగా 2.03 లక్షల ఎకరాలలో బ్లాక్ ఫ్లాంటేషన్ కింద మొక్కలు నాటారు. 13.44 లక్షల ఎకరాలలో క్షీణించి అటవీ ప్రాంతం పునరుద్ధించిబండి. చీడ పీడల నుంచి రక్షించేందుకు 55కోట్ల చెట్లు, మొక్కలను రూట్ స్టో ట్రీట్‌మెంట్ చేశారు. అదేవిధంగా అడవుల సంరక్షణ చర్యలలో భాగంగా అటవీ ప్రాంతాల చుట్టూ 10,980 కిలోమీటర్ల పొడవు కందకాలు తవ్వడంతో పాటు ఫారెస్టు ఫైర్‌లైన్‌లు ఏర్పాటు చేశారు.

## చిత్ర పరిశ్రమ సమస్యలు పరిష్కరించాలి

**సెప్టెంబర్ 10న దశాబ్ది ఉత్సవాలు**

**తెలంగాణ సినిమా ఎంప్లాయిస్ ఫెడరేషన్ కౌన్సిల్**

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** తెలుగు చలన చిత్ర పరిశ్రమలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలంగాణ సినిమా ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అలాగే సెప్టెంబరు 10వ తేదీన దశాబ్ది ఉత్సవాలను జరపాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు హైదరాబాద్‌లోని తెలంగాణ సినిమా ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కార్యాలయంలో శుక్రవారం జనరల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఇందులో చిత్ర పరిశ్రమలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సినీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. అలాగే ప్రధానంగా చిత్ర పరిశ్రమ, ఫెడరేషన్‌కు సంబంధించి వచ్చే నెలలో దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని తీర్మానించింది. దశాబ్ది ఉత్సవాల నిర్వహణ విషయమై తీసుకోవాల్సిన చర్యలు, ఏర్పాట్లు తదితర అంశాలపై వివివిధ జూనియన్ నేతలతో చర్చించారు. ఈ కౌన్సిల్ సమావేశంలో ఫెడరేషన్ అధ్యక్షులు వద్దే కరుణాకర్‌రెడ్డి, కార్యదర్శి హెచ్ మూర్తి, కోశాధికారి ఠాకూర్, తెలంగాణ సినిమా, టివి స్టిల్ ఫోటో గ్రాఫర్స్ యూనియన్ ప్రెసిడెంట్ కర్ణకోట వెంకటేష్, తెలంగాణ సినిమా అండ్ టివి పెయింటింగ్ ఆర్టిస్ట్ హ్యాండ్ క్రాఫ్ట్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ రాజన్, జనరల్ సెక్రటరీ అనిల్, కోశాధికారి పి సాయికుమార్‌తో పాటు, తెలంగాణ చిత్ర పరిశ్రమకు చెందిన 24 యూనియన్లకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## భగవద్గీతకు మతం రంగు పూయొద్దు, రాజకీయం జోడించొద్దు

**● మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు**

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 25, ప్రభాతవార్త :** మానవశ్రేయస్సుకై జీవనసత్యాలతో జీవితంలో ప్రతిఒక్కరికీ మార్గదర్శకంగా ఉండేది భగవద్గీత అని, ప్రతీ ఇంటిలో, కుటుంబంలో, మనిషి హృదయంలో సర్వవేళలా ఉండాల్సిన పుస్తకం భగవద్గీత అని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదని, యావత్ మానవాళి శ్రేయస్సును అహర్నిశలు కోరే భగవద్గీతకు మతం రంగు పూయొద్దు, రాజకీయం జోడించొద్దని ప్రముఖ సాహితీ, తెలుగుభాషాభిమాని, భారత పూర్వ ఉపరాష్ట్రపతి డా. ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. డా. ముప్పవరపు వెంకయ్యనాయుడు చేతులమీదుగా కల్లూరి సత్యరామప్రసాద్ రచన, కె.వి.భీమారావు చిత్రాలతో అద్భుతంగా రూపొందిన భగవద్గీత గ్రంథావిష్కరణ కిన్నెర రఘురామ్ సమక్షంలో ఆయన స్వగృహంలో శుక్రవారం సాయంత్రం ఘనంగా జరిగింది. దీనికి కులమత వివక్షత ఏమాత్రం లేదని, ఆలోచన ఎవ్వరికీ రాకూడని, సర్వమానవ సౌభాతృత్వం, వారి సుఖశాంతులు, చక్కని మార్గదర్శకం చూపించడానికి కృష్ణపరమాత్మ బోధించిన మహత్ గ్రంథమని కొనియాడారు. దానికి మతం రంగు పూయడం, రాజకీయం జోడించడం, ప్రతీదానితో ముడిపెట్టడం అవివేకమైన పనని ఖండించారు. పుస్తకం చాలా చక్కగా సందేశాత్మకంగా ఎంతో ఆలోచింపజేసే చిత్రాలతో మనస్సుకు హాయిగా హత్తుకునే ఉన్నాయని, మన స్మృతిపథంలో కట్టివేస్తుందని ప్రశంసించారు. భగవద్గీతలో ముఖ్యశ్లోకాలకు అర్థం తెలియజేస్తూ పాఠకులకు సులువుగా తెలుసుకొనే రీతిలో తీసుకువచ్చారని, ఇది ప్రతీఒక్కరికీ ఉపయుక్తమైందని, ప్రభుత్వాలు గుర్తించి పాఠశాలలో కూడా అందుబాటులో ఉంచి విద్యార్థులను భాగస్వాములను చేస్తే చక్కని విద్యాబుద్ధులు, సత్క్రమమార్గంలో వారు పయనించే నడవడిక రూపొంది మరింత చక్కని దేశం మానవాళి అభ్యున్నతి చెందే అవకాశముందని, సత్యాన్వేషణకు తోడ్పడుతుందని డా. ఎం.వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు.



భగవద్గీత గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, రఘురామ్, భీమారావు తదితరులు

## భారీగా పెరిగిన పూల ధరలు

**కిలో రూ.500కు పైనే**

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** ఒక పక్క వివాహాలు, మరోపక్క శ్రావణ మాసం శోభ, ఇంకోపక్క వరలక్ష్మీ వ్రతం వెరసి మార్కెట్లో పూలు, పండ్లకు ధరలు భారీగా పెరిగిపోయాయి. అలాగే పూజలకు కావాల్సిన ప్రధాన వస్తువు పువ్వులు. అందుకే వాటికి ఫుల్ డిమాండ్ కన్పిస్తోంది. హైదరాబాద్‌తో పాటు, రాష్ట్రంలో ఎక్కడ చూసినా పూల మార్కెట్లు శుక్రవారం అన్ని కిక్కిరిసిపోయాయి. ఏ పూలు కొందామన్నా ధరలు ఆకాశాన్నంటాయి. చామంతుల దగ్గర నుండి మల్లెల వరకూ అన్నీ బాగా ప్రియంగా ఉన్నాయి. గత రెండు నెలల నుండి ఆషాడం కావడంతో ధరలు లేక నష్టాలు చూసిన పూల వ్యాపారులకు శ్రావణ మాసంలోనైనా లాభాలు వస్తాయని గంపెడు ఆశలు పెట్టుకున్నారు. అయితే పెరిగిన ధరలను చూసి పూలను కొనుగోలు చేయకుండానే అత్యధిక మంది మహిళలు వెనుతిరిగి పోతున్నారు. కిలో చామంతి పూల ధర 500 రూపాయలు పలుకుతున్నాయి. అలాగే బొండు గులాబీ ఏదైనా 559 రూపాయలకు పైనే పలుకుతున్నాయి. ఇక సన్న జాజులు, కనకాబరం అయితే కిలో 600 రూపాయలకు పైనే రేట్లు ఉంటున్నాయి.

## తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి

**రూ.800 కోట్లతో కార్యకలాపాలను విస్తరించనున్న మార్స్ గ్రూప్**

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి తాజాగా మరో భారీ పెట్టుబడి వచ్చి చేరింది. అంతర్జాతీయంగా పెంపు జంతువులు(పెట్స్) తినే ఆహార ఉత్పత్తుల్లో సుప్రసిద్ధమైన మార్స్ గ్రూప్ తెలంగాణలో అదనంగా మరో రూ.800కోట్లు రూపాయల పెట్టుబడి పెట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. శుక్రవారం మంత్రి కెటిఆర్‌తో మార్స్ సంస్థ చీఫ్ డేటా అండ్ అనలిటిక్స్ ఆఫీసర్ శేఖర్ కృష్ణమూర్తి బృందంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తన విస్తరణ ప్రణాళికలను, నూతన పెట్టుబడి గురించిన వివరాలను ప్రకటించింది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి బృందం తెలంగాణ రాష్ట్రంలో తన పెట్టుబడి, కార్యకలాపాల అనుభవాలను వివరించి సంతృప్తి వ్యక్తంచేసింది. ఇప్పటికే తమ సంస్థ సిద్దిపేటలో ఉన్న పెంపుడు జంతువుల(పెట్స్) ఫుడ్ తయారీ ప్లాంట్‌ను ద్వారా పెద్ద ఎత్తున కార్యకలాపాలను నిర్వహిస్తున్నామని తెలిపింది. మొదట రూ.200కోట్ల రూపాయల పెట్టుబడితో సంస్థ సిద్దిపేటలో కార్యకలాపాలను నప్రారంభించింది. ఆ తరువాత 2021 డిసెంబరులో తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వంతో మార్స్ సంస్థ ఒక అవగాహన ఒప్పందాన్ని కుదర్చుకుని ఇందులో భాగంగా రూ.500కోట్ల రూపాయలతో తమ కార్యకలాపాలను విస్తరిస్తామని ప్రకటించింది. ఒప్పందం మేరకు రూ.500కోట్ల రూపాయల పెట్టుబడిని పూర్తి చేసింది. తెలంగాణ రాష్ట్రంలో తమ కార్యకలాపాల అనుభవనాలను, పెట్టుబడి స్నేహపూర్వక వాతావరణం, ప్రభుత్వ విదానాల వంటి అనేక సానుకూల కారణాల వల్ల తాజాగా మరో రూ.800కోట్ల రూపాయల పెట్టుబి విస్తరణ ప్రణాళికను ప్రకటించింది.

భారతదేశంలో తమ సంస్థ ఉత్పత్తులకు అద్భుతమైన స్పందన వస్తుందని పెట్ కేర్, పెట్ ఆహార ఉత్పత్తుల డిమాండ్ మరింత పెరుగుతుందన్న ఆలోచనలకు అనుగుణంగా తెలంగాణ కేంద్రంగా సంస్థలు మరింతగా విస్తరించనున్నట్లు తెలిపింది. కేవలం ఉత్పత్తి తయారీ ప్లాంట్ల విస్తరణ మాత్రమే కాకుండా రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, అగ్రికల్చర్ సప్లై చైన్, ఇన్నోవేషన్ అండ్ సస్టైనబిలిటీ వంటి వివిద రంగాల్లోనూ తమ విస్తరణకు ఉన్న అవకాశాలను మంత్రి కెటిఆర్‌తో జరిగిన సమావేశంలో కృష్ణమూర్తి బృందం విస్తృతంగా చర్చించారు.

ఇప్పటికే సిద్దిపేటలో తయారీ ప్లాంట్ ఉన్న మార్స్ సంస్థ భారీగా పెట్టుబడి పెట్టి మరింతగా విస్తరిస్తుండటం పట్ల మంత్రి కెటిఆర్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి కొత్త కంపెనీల పెట్టుబడులు రావడం ఎంత ముఖ్యమైన అంశంగా భావిస్తామో, ఇక్కడే కార్యకలాపాలు నిర్వహిస్తున్న కంపెనీలు కూడా తిరిగి తెలంగాణలో పెట్టుబడి పెట్టాలన్నది తమ ఆలోచనగా ఉన్నది ఈ దిశగా ఇప్పటికే తెలంగాణ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న అనేక కంపెనీలు పెద్ద ఎత్తున తిరిగి రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్నాయని, దీని ద్వారా భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ ప్రస్తావించారు. ఒక కంపెనీ తాను కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రాంతంతో తిరిగి పెట్టుబడులు పెట్టడం అంటే ఆ ప్రాంతంలో ఉన్న పారిశ్రామిక అనుకూల వాతావరణాఇకి సూచిక అని తెలిపారు. భారీ ఎత్తు పెట్టుబడి పెట్టి తమ సంస్థను విస్తరిస్తున్న మార్స్ గ్రూప్ సంస్థకు మంత్రి కెటిఆర్ దన్యవాదాలు తెలిపారు. కేవలం రూ.200కోట్లతో ప్రారంభమైన సంస్థ ప్రస్తానం నేటి ఎనిమిది వందల కోట్ల విస్తరణ ప్రణాళికతో రూ.1500కోట్ల స్థాయికి చేరిందని, ఇది తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూలతను వివరిస్తుందన్నారు. భవిష్యత్తులోనూ మా సంస్థ మరింతగా తెలంగాణ కేంద్రంగా విస్తరిస్తుందని ఆశాభాశాన్ని వ్యక్తం చేశారు.

## వానకాలం సీజన్‌లో భారీగా విద్యుత్ డిమాండ్

**14,136 మెగావాట్ల వినియోగం నమోదు**

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** ప్రస్తుత వానాకాలం సీజనులో ఎండ తీవ్రత చోటు చేసుకోవడంతో విద్యుత్‌కు డిమాండ్ పెరుగుతోంది. గతంలో ఎన్నడూ లేనంతగా ఈ వానాకాలం సీజనులో శుక్రవారం ఉదయం 11 గంటలకు 14136 మెగావాట్ల మేర విద్యుత్ వినియోగం జరిగింది. గత ఏడాది ఇదే రోజు ఉదయం 7.30 గంటలకు 12251 మెగావాట్లు డిమాండ్ చోటు చేసుకుంది. ప్రస్తుతం రాష్ట్రంలో వర్షా భావ పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్న నేపథ్యంలో వానాకాలం సాగుకు విద్యుత్ వినియోగంలో పెరుగుదల చోటు చేసుకుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అలాగే గృహ, పరిశ్రమలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో విద్యుత్ వినియోగం ఎక్కువగా జరుగుతున్నట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో గత మూడు రోజులుగా విద్యుత్ వినియోగం పెరిగినట్లు అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. ఈ నెల 20వ తేదీన 10714 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరిగితే, 21న 12321 మెగావాట్లు, 22న 13248 మెగావాట్లు, 23న 13060 మెగావాట్లు, 24వ తేదీన 13451 మెగావాట్లు చొప్పున డిమాండ్ నమోదైంది.

# తెలుగు సినిమా పతాకం రెపరెపలు: త్రివిక్రమ్ శ్రీనివాస్




అల్లు అర్జున్ సాధించిన ఈ అద్భుతమైన విజయం నాకు నిజంగా ఆశ్చర్యాన్ని కల్గించలేదని, ఆయన జాతీయ అవార్డును కైవసం చేసుకోవటంతోపాటు ఈ ఘనత సాధించిన మొదటి నటుడిగా నిలవటం గర్వంగా ఉందని ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ పేర్కొన్నారు.. అల్లు అర్జున్‌గారిని దగ్గర నుంచి చూసిన వ్యక్తిగా.. పాత్రలకు ప్రాణం



పోయటం పట్ల ఆయన చూపే శ్రద్ధాసక్తులు, అసమానమైన అంకితభావం, అభిరుచి స్పష్టంగా తెలుసు అన్నారు. అతని అసాధారమైన ప్రతిభను, నిబద్ధతను గుర్తించే మరిన్ని పురస్కారాలతో అలంకరించబడిన భవిష్యత్తు దగ్గర్లోనే ఉందన్నారు. కమర్షియల్ సినిమా పాటలకు కొత్త అర్థం చెప్పిన దిగ్గజ స్వరకర్త ఎంఎం కీరవాణిగారు ఆర్‌ఆర్‌ఆర్ వంటి స్మారక చిత్రానికి గానూ ఒకే ఏడాది అటు ఆస్కార్, ఇటు జాతీయ పురస్కారం గెలుచుకోవటం అభినందించదగ్గ విషయం అన్నారు. వెండితెరపై ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచిన దృశ్యకావ్యం ఆర్‌ఆర్‌ఆర్‌కి పనిచేసిన ప్రతిసాంకేతిక నిపుణుడికి నా హృదయ పూర్వక శుభాకాంక్షలు అని తెలిపారు. జాతీయ అవార్డు పొందిన కాలభైరవ, శ్రీనివాస్ మోహన్, ప్రేమ్‌రక్షిత్, కింగ్ సోలమన్‌లకు అభినందనలు అన్నారు. ముఖ్యంగా మన తెలుగు సినిమా కీర్తిని జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లి ఎస్‌ఎస్ రాజమౌళి గారికి ధన్యవాదాలు అన్నారు. తమ తొలిచిత్రం ఉప్పెనతో జాతీయ అవార్డును గెలుచుకున్న బుచ్చిబాబు సానా, పంజా వైష్ణవ్‌తేజ్‌లకు నా శుభాకాంక్షలు అన్నారు. అలాగే, నేను ఎంతగానో అభిమానించే గౌరవించే గీత రచయిత చంద్రబోస్ గారు కొండ పొలం సినిమాకు గానుజాతీయ అవార్డు అందుకున్నందుకు నా శుభాకాంక్షలు అని తెలిపారు. నా సోదారుడు ఉత్సాహవంతమైన స్వరకర్త దేవిశ్రీ ప్రసాద్ జాతీయ అవార్డు గెలుచుకోవటం నాకు హృదయం సంతోషంతో నిండిన క్షణం అన్నారు. తను మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నానని అన్నారు.

## 'స్కంద' ప్రీరిలీజ్ ఈవెంట్‌కు 'నటసింహ'



రామ్ పోతినేని, శ్రీలీల కాంబినేషన్‌లో బోయపాటి శ్రీను తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ మూవీ స్కంద.. ప్రారంభం నుంచి అందరిలో భారీ అంచనాలు ఏర్పరచిన ఈ చిత్రం నుంచి ఇప్ప టికే రిలీజైన పోస్టర్లు, రెండు సాంగ్స్ గ్లింప్స్ అందరినీ ఆకట్టుకుంటున్నాయి. సినిమాపై మరింత అంచనాలు పెంచేస్తున్నాయి.. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈమూవీని శ్రీనివాస సిల్వర్‌స్క్రీన్ సంస్థపై శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు. ఆగస్టు26న స్కంద ట్రైలర్‌ను ప్రీరిలీజ్ థండర్ ఈవెంట్‌లో రిలీజ్ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి నటసింహ నందమూరి బాలకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని మేకర్స్ తెలిపారు. ఈమేరకు ఒక పోస్టర్ ద్వారా ప్రకటించారు. ఈచిత్రం సెప్టెంబర్ 15న పలు భాషల్లో ప్రేక్షకులముందుకు రానుంది.

## 'టైగర్ నాగేశ్వరరావు' ఇంట్రెస్టింగ్ బజ్



మాస్ మహారాజ రవితేజ, నపూర్ సనన్ జంటగా నటిస్తున్న చిత్రం టైగర్ నాగేశ్వరరావు.. దర్శకుడు వంశీ తెరకెక్కిస్తున్నారు. భారీ పాన్‌ఇండియా మూవీగా ప్రేక్షకులముందుకు రాబోతోంది.. రీసెంట్‌గా ట్రైలర్‌కు బ్లాస్టింగ్ స్పందన వచ్చింది.. ఈచిత్రం బిజినెస్‌పై లేటెస్ట్ బజ్ విన్పిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో రవితేజ కెరీర్‌లోనే హయ్యెస్ట్ థియేట్రికల్ బిజినెస్‌ను జరుపుకుం టున్నట్టు తెలుస్తోంది.. ఇప్పటి వరకు రవితేజ చిత్రాలకు రాని భారీ ఫిగర్స్ ఈచిత్రానికి వస్తున్నా యని తెలిసింది. జీవి ప్రకాష్ సంగీతం అందిసున్నారు. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ భారీ బడ్జెట్‌తో ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.

## ఓటిటి ముచ్చట్లు

### స్ట్రీమింగ్‌కు వచ్చేసింది.



పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్, సుప్రీంహీరోసాయిధరమ్‌తేజ్ కాంబినేషన్‌లో దర్శకుడు సముద్రఖని తెరకెక్కించిన చిత్రం 'బ్రో'.. కాలం విలువ తెలియజేస్తూ చేసిన ఈచిత్రం డీసెంట్ హిట్‌గా నిలిచింది. ఇపుడు థియేటర్లలో రన్‌ను కంప్లీట్ చేసుకుంది.. ఫైనల్‌గా శుక్రవారం నుంచి ఓటిటిలో స్ట్రీమింగ్‌కు వచ్చేసింది. ఈసినిమా స్ట్రీమింగ్ హక్కులు దిగ్గజ ఓటిటి ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకోగా అందులో ఈచిత్రం ఇపుడు పాన్‌ఇండియా భాషల్లో వచ్చేసింది.. ఈచిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన సంగతి తెలిసిందే. కేతికశర్మ హీరోయిన్‌గా నటించింది. థమన్ సంగీతం అందించారు. ఈచిత్రానికి ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ మాటలు, స్క్రీన్‌ప్లే అందించిన సంగతి తెలిసిందే.

### ఓటిటి పార్టనర్‌ను లాక్‌చేసిన 'గాండీవధారి అర్జున'



మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్ హీరోగా యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ సాక్షి వైద్య హీరోయిన్‌గా టాలెం టెడ్ ఫిల్మ్‌మేకర్ దర్శకుడు ప్రవీణ్ సత్తారు తెరకెక్కించిన చిత్రం 'గాండీవధారి అర్జున'.. మరి డీసెంట్ ప్రమోషన్స్ మధ్య రిలీజ్ అయిన ఈచిత్రం తాలూకా థియేట్రికల్ రిలీజ్‌పై క్లారిటీ వచ్చే సింది.. ఈచిత్రం హక్కులు కూడ ప్రముఖ దిగ్గజ ఓటిటి సంస్థ నెట్‌ఫ్లిక్స్ కొనుగోలు చేసినట్టు కన్ఫర్మ్ అయ్యింది.. థియేటర్లలో చూసిన తర్వాత ఈచిత్రాన్ని నెట్‌ఫ్లిక్స్ స్ట్రీమ్ చేయనుంది.. ఈ చిత్రంలో నాజర్, విమలారామన్, అలాగే నరైన్ తదితరులు ముఖ్యపాత్రల్లో నటించారు..

# అందరి కళ్లు.. పుష్ప2 వైపే!



పాన్ ఇండియా ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ హీరోగా నటించిన రీసెంట్ బిగ్గెస్ట్ మూవీ 'పుష్ప'.. ఎంత పెద్ద హిట్ అయిందో తెలిసిందే.. మెయిన్‌గా పాన్‌ఇండియా వైడ్‌గా అల్లు అర్జున్‌కు ఉంది రియల్ పాన్ ఇండియా క్రేజ్ అని ఈ చిత్రం చాటింది.. ఇందులో అల్లు అర్జున్ ఇచ్చిన సాలిడ్ పెర్ఫామెన్స్‌కు కూడ ఇపుడు ఏకంగా జాతీయస్థాయి పురస్కారం దక్కటం అరుదైన ఘనతగా పేర్కొంటున్నారు. కాగా అల్లు అరుజన్ అభిమానులు మెగా అభిమానులు కూడా ఎంతో ఆనందం వ్యక్తంచేస్తున్నారు.. ఇక నెక్ట్స్ ఇపుడు పుష్ప2పై అందరి కళ్లు పడ్డాయి. ఈసారి పుష్ప2లో అల్లు అర్జున్ మరింత డేరింగ్ స్టెప్స్ తీసుకోగా, ఫస్ట్‌లుక్‌తోనే తాను సెన్సేషన్‌ను క్రియేట్ చేశారు. ఇపుడు పుష్ప బూస్టప్‌తో పుష్ప2పై అంచనాలు మరింతస్థాయిలోకి వెళ్లాయి.. దీంతో ఈసారి పుష్ప2 మోత మాత్రం పాన్‌ఇండియా స్థాయిలో మరోలెవల్‌లో ఉంటుందని అంటున్నారు. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ భారీఎత్తున నిర్మిస్తోంది. అయితే ప్రసుత్తం వేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈమూవీని 2024 మార్చి 22న పలు భాషల ఆడియెన్స్ ముందుకు తీసుకొచ్చేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారని తెలుస్తోంది. వారు ఈ డేట్‌ను పరిశీలిస్తున్నారని, త్వరలోనే దీపిపై క్లారిటీ ఆఫీషియల్ అనౌన్స్‌మెంట్ కూడ రానుందని తాజాగా బాలీవుడ్ క్రేజ్ టాక్‌గా విన్పిస్తోంది. పుష్ప2: ది రూల్‌ను మొదటి పార్ట్‌కంటే మంచి మరింత అద్భుతంగా దర్శకుడు సుకుమార్ తెరకెక్కిస్తున్నారని తెలిసింది. రిలీజ్ అనంతరం ఈ మూవీ భారీ సక్సెస్ అందుకోవటం ఖాయం అని యూనిట్ ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

## తెలుగు చలనచిత్ర పరిశ్రమ అభినందన

జాతీయ చలన చిత్ర పురస్కారాల్లో తెలుగు చలనచిత్ర పరిశ్రమ అత్యధికంగా అవార్డులు సాధించటం ఒక శుభపరిణామని అధ్యక్షుడు వి.వెంకట రమణారెడ్డి (దిల్‌రాజు), గౌరవ కార్యదర్శులు కెఎల్ దామోదర్‌ప్రసాద్, కె.శివప్రసాదరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బహుళ ప్రజాదరణ పొందిన చిత్రం ఆర్‌ఆర్‌ఆర్( నిర్మాత డివివి దానయ్య, దర్శకుడు రాజమౌళి), ఉత్తమ ప్రాంతీయ తెలుగు చిత్రం ఉప్పెన (నిర్మాతలు యలమంచిలి రవిశంకర్, యెర్నేని నవీన్, దర్శకుడు సానా బుచ్చిబాబు), జాతీయ ఉత్తమ నటుడు అల్లు అర్జున్, ఉత్తమ సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్, ఉత్తమ నేపథ్య సంగీతం ఎంఎం కీరవాణి, ఉత్తమ సాహిత్యం చంద్రబోస్, ఉత్తమ గాయకుడు కాలభైరవ, ఉత్తమ స్టంట్ కొరియోగ్రఫీ కింగ్ సొలమన్, ఉత్తమ నృత్యదర్శకుడు ప్రేమ్‌రక్షిత్, ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్ వి.శ్రీనివాస మోహన్, ఉత్తమ సినీ విమర్శకుడు పురుషోత్తమాచార్యులు ఈ జాతీయ అవార్డులు పొందిన వారందరికీ తెలుగు చిత్రపరిశ్రమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజే స్తోందన్నారు.



## ఆనాడే మెగాస్టార్ చెప్పారు: 'ఉప్పెన' ఆనందం

తాజాగా ఇండియన్ సినిమాలకు సంబంధించి 69వ జాతీయస్థాయి అవార్డుల జాబితాలో తెలుగు చిత్రాలు తమ సత్తాచాటిన సంగతి విదితమే. ఈచిత్రాల్లో విశేషంగా 2021లో వచ్చిన సెన్సేషనల్ హిట్ చిత్రం 'ఉప్పెన' ఉత్తమ చిత్రంగా జాతీయ పురస్కారానికి ఎంపిక కావటం తో యూనిట్‌తోపాటు నిర్మాతలు ఎంతో ఆనందం వ్యక్తంచేస్తున్నారు. ఈ తరుణంలో దర్శకుడు బుచ్చిబాబు సానా ఇంట్రెస్టింగ్ అంశం ఒకటి మెగాస్టార్ చిరంజీవి విషయంలో వెల్లడించారు.. ఈ చిత్రాన్ని మొదట్లో చిరంజీవిగారు చూసిన వెంటనే ఇది కచ్చితంగా జాతీయ అవార్డు అందుకుంటుంది అని చెప్పారని, మళ్లీ ఇపుడు అవార్డు గెలిచాక కాల్ చేసి నేను ఆ రోజు చెప్పాను కదా.. ఉప్పెన జాతీయ అవార్డు అందుకుంటుంది అని.. అలా ఆయన చెప్పినట్టే తమ చిత్రానికి జరగటం ఆనందంగా ఉందని బుచ్చిబాబు వెల్లడించారు.

## దిల్‌రాజుచే 'సిద్ధార్థ రాయ్' సాంగ్

టాలీవుడ్‌లోని దాదాపు అందరూ స్టార్‌హీరోలతో పనిచేసిన పాపుల్ చైల్డ్ ఆర్టిస్టు యంగ్ హీరో దీపక్ సరోజ్ 'సిద్ధార్థ రాయ్'తో హీరోగా అరంగేట్రం చేస్తున్నారు. హరీష్ శంకర్, వంశీ పైడిపల్లి వంటి పెద్ద దర్శకుల వద్ద పనిచేసిన యశ్స్వి ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవలే విడుదలైన ఈచిత్రం టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. అలాగే ఈచిత్రంలోని చెలియా



చాలు ..పాట సూపర్‌హిట్ అయ్యింది.. తాజాగా సిద్ధార్థరాయ్ నుంచి లైఫ్ ఈజ్ దిస్ బ్యూటిఫుల్ పాటను ప్రముఖ నిర్మాత దిల్‌రాజు లాంచ్ చేశారు. రథన్ ఈపాటను కంపోజ్ చేశారు. శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్, విహాన్, విహిన్ క్రియేషన్స్ పతాకాలపై ప్రొడక్షన్‌నెం1గా జయ అడపాక, ప్రదీప్‌పూడి, సుధాకర్ బోయిన సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

## శివరాజ్‌కమార్ 'ఘోస్ట్' రిలీజ్ డేట్



డాక్టర్ శివరాజ్‌కుమార్ హీరోగా హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా పాన్‌ఇండియా స్థాయిలో రూపొందు తున్న చిత్రం 'ఘోస్ట్'. కన్నడ బీర్బల్ వంటి బ్లాక్ బస్టర్ అచిత్రాలు రూపొందించి తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న దర్శకుడు శ్రీని ఈచిత్రానికి దర్శకుడు. ప్రముఖ రాజకీయ నాయకుడు, నిర్మాత సందేశ్ నాగరాజ్ తన సందేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 19న దసరా కానుగా విడుదల చేయనున్నారు. రిలీజ్ డేట్‌ను ఆకట్టుకునే పోస్టర్‌తో అనౌన్స్ చేశారు. శివరాజ్‌కుమార్ గన్‌తో సీరియస్ లుక్‌తో ఉన్న రిలీజ్ డేట్ పోస్టర్ ఘోస్ట్ ఆగమ నాన్ని ప్రకటిస్తోంది.. కాగా అక్టోబర్ రెండో వారం నుంచి దేశవ్యాప్తంగా ప్రీమియర్స్ ప్లాన్ చేస్తున్నారు. సెప్టెంబర్ రెండో వారంలో ట్రైలర్ విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. అనుపమ్‌ఖేర్, జయరామ్, ప్రశాంత్ నారాయణ్, అర్చన జాయిస్, సత్యప్రకాష్, దత్తన్న ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. అర్జున్ జన్య సంగీతం అందిస్తున్నారు. కన్నడ, తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో అక్టోబర్ 19న దసరా కానుగా ఈ చిత్రం విడుదల కానుంది.

## 'ది కశ్మీర్ ఫైల్స్'కు రెండు జాతీయ అవార్డులు ఆనందంగా ఉంది



69వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో మా 'ది కశ్మీర్ ఫైల్స్'కు రెండు అవార్డులు దక్కినందుకు చాలా ఆనందంగా ఉందని నిర్మాత అభిషేక్ అగర్వాల్ అన్నారు. ఇది ప్రజల సినిమా అన్నారు. ఇవాళ దేశ ప్రజలే ఈ అవార్డును గెలుచుకున్నారని అన్నారు. ఉత్తమ జాతీయ సమగ్రతా చిత్రంగా, ఉత్తమ సహాయనటిగా పల్లవిజోషి అవార్డులు కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి, పల్లవి జోషిగారికి ఈచిత్రం కోసం పనిచేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు అన్నారు. ది కశ్మీర్ ఫైల్స్ ఇది ప్రజల సినిమా అన్నారు. దేశప్రజలకు, కశ్మీర్ పండిట్లకు ఈ పురస్కారాలను అంకితం చేస్తున్నామన్నారు. జాతీయ ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్‌గారు ఎంపికవ్వటం ఆనందంగా ఉం దన్నారు. ఆర్‌ఆర్‌ఆర్‌సినిమాకు జాతీయ అవార్డులు, ఉప్పెన, కొండ పొలం పాటకి చంద్రబోస్ గారికి అవార్డులు రావటం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్తికేయ2 తర్వాత ప్రస్తుతం మేం నిర్మిస్తున్న టైగర్ నాగేశ్వరరావు చిత్రాన్ని పాన్‌ఇండియస్థాయిలో విడుదల చేస్తున్నామని, పాన్ ఇండియా ఆడియెన్స్‌ను అలరించే కంటెంట్ ఈచిత్రంలో ఉందన్నారు.. అక్టోబర్ 20న విడుదల చేస్తున్నామని తెలిపారు. దీనికి కూడ జాతీయ అవార్డు రావాలని కోరుకుంటున్నామని అన్నారు.

## మోహన్‌లాల్ 'వృషభ' ఫస్ట్‌షెడ్యూల్

మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్, టాలీవుడ్ యంగ్ హీరో రోష్ మేకా ప్రధానపాత్రల్లో నటించిన పాన్‌ఇండియా మూవీ వృషభ. జహ్రాఖాన్, శనయకపూర్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు..కనక్ట్‌మీడియా, బాలాజీ టెలిఫిల్మ్స్, ఏవీఎస్ స్టూడియోస్ సంయుక్తంగా ఈసినిమాను నిర్మిస్తున్నారు.. నంద కిశోర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు.. అభిషేక్ వ్యాస్, విశాల్



గుర్నానీ, జహిపరేఖ్ మెహతా, శ్యామ్‌సుందర్, ఏక్తాకపూర్, శోభాకపూర్, వరుణ్ మథూర్, సౌరభ్ మిశ్రాలు నిర్మిస్తున్నారు. ఏకకాలంలో తెలుగు, మలయాళీ భాషల్లో తెరకెక్కిస్తున్న ఈ మూవీని హిందీ, కన్నడ, తమిళ భాషల్లో రిలీజ్ చేయబోతున్నారు. జూన్ 22న రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ అయ్యింది.. ఈ తొలిషెడ్యూల్ చిత్రీకరణ పూర్తయింది.. ఇందులో మోహన్‌లాల్, రోషన్ మేకా, శనయకపూర్,శ్రీకాంత్ మేకా రాగిణి ద్వివేదిపై ప్రధాన సన్నివేశాలను చిత్రీకరించారు. దర్శకుడు నందకిశోర్ మాట్లాడుతూ, అనుకున్న ప్రకారం తొలిషెడ్యూల్ పూర్తయిందన్నారు. రీసెంట్‌గా మైసూర్‌లో చిత్రీకరించిన సన్నివేశ్రాలతో ఈ షెడ్యూల్ కంప్లీట్ అయ్యిందన్నారు. మా ఎంటైర్ ప్రొడక్షన్ టీం ఎంతో కష్టపడి భారీ షెడ్యూల్‌ను పూర్తిచేసిందన్నారు. యాక్షన్స్ సీక్వెన్సులు బెగ్గెస్ట్ యాక్షన్ సీక్వెన్సులుగా అందరినీ అలరిస్తాయన్నారు. తండ్రీ కొడుకల మధ్య వచ్చే హై ఆక్టేన్ ఎమోషనల్ డ్రామాగా వృషభ రాబోతోందని అన్నారు. వచ్చే ఏడాదిలో రిలీజ్ అవుతుం దన్నారు. కనెక్ట్ మీడియా, బాలాజీ టెలీఫిల్మ్, ఏవీఎస్ స్టూడియోస్ సంయుక్తగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## శివానికి బర్త్‌డే విషెస్ తెలిపిన టీం



సుహాస్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా అంబాజీపేట మ్యారేజి బ్యాండు.. ఈచిత్రాన్ని జీఏ2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. ఈసినిమాకు దుశ్యంత్ కటికినేని దర్శకత్వం వహిస్తున్నారు. శుక్రవారం హీరోయిన్ శివాని నాగరం బర్త్‌డే సందర్భంగా స్పెషల్ పోస్టర్‌ను యూనిట్ రిలీజ్ చేసింది. ఈచిత్రంలో ఆమె నటిస్తున్న వరలక్ష్మి క్యారెక్టర్ లుక్‌ను ఈ బర్త్‌డే పోస్టర్‌లో రివీల్ చేశారు. వరలక్ష్మ లుక్ చూస్తుంటే ఆమె పాత్ర సినిమాలో పక్కింటి అమ్మాయి క్యారెక్టర్‌లా ఉంటుందని తెలుస్తోంది.. క్యాజువల్ డ్రెస్‌లో ఆమె కాలేజ్‌కు వెళ్తున్నట్టు పోస్టర్‌లో చూపించారు.. హీరో మల్లి లాగే వర లక్ష్మి క్యారెక్టర్ కూడ నాచురల్ ఫీలింగ్ కల్గిస్తోంది. కామెడీ డ్రామాతో ఈచిత్రం తెరకెక్కుతోంది. చిత్రీకరణ తుదిదశలో ఉంది..



# పిల్లల కోపం అదుపులో..

**కోపం వస్తే అలిగి మౌనంగా కూర్చునే పిల్లలే కాదు బయటికి వ్యక్తం చేస్తూ అవీ ఇవీ పగలకొట్టడం, తల కొట్టుకోవడం వంటివి చేసేవారూ ఉంటారు. ఇలాంటివారిని ఎలా అదుపులో ఉంచాలో చెబుతున్నారు నిపుణులు.**

- చిన్నోళ్లు వారికేం సమస్యలుంటాయన అనుకోవద్దు. వారి స్థాయిలో తగాదాలు కావొచ్చు. ఇంటి పరిస్థితులూ, ఇష్టం లేని విషయాలను వారితో బలవంతంగా చేయించారన్న బాధ వారి మానసిక స్థితిపై ప్రభావం చూపుతాయి. ముందు కారణం తెలుసుకుని వారిని అక్కున చేర్చుకోండి. మనసు విప్పి మాట్లాడే ప్రయత్నం చేయండి. వారు దాన్నుంచి సులువుగా బయటపడగలరు.
- తాము అనుకున్నది జరగక పోవడం, ఇతరులతో పోల్చుకోవడం, ఒత్తిడి వంటి అనేక కారణాలు పిల్లల్లో కోపాన్ని కలుగచేస్తాయి. అందుకే అటువంటి పరిస్థితులు తరచూ ఎదురవుతుంటే తప్పనిసరిగా వారిపై దృష్టి పెట్టి పరిష్కరించే ప్రయత్నం చేయండి. అలాకాకుండా అలానే సర్దుకుపోతాడనో లేక తాత్కాలికంగా సంతృప్తి పరచడమో చేస్తే దీర్ఘకాలంలో అది మరింతగా జఠిలమయ్యే ప్రమాదం ఉంది.
- . చిన్నారుల అతిగా కోప్పడడానికి గారాబం ఎక్కువవడం, నలుగురిలో తక్కువగా కలవడం వంటివి కారణం కావొచ్చు. ప్రేమ కురిపిస్తూనే క్రమశిక్షణ తప్పకుండా చూసుకోండి. పార్కులకూ, వారి వయసు పిల్లల ఇళ్లకూ తీసుకెళ్తే తోటి చిన్నారుల స్నేహం వల్ల క్రమంగా వీరిలోనూ మార్పు కనిపిస్తుంది.
- పిల్లల్లో కోపానికి మానసిక, ఆరోగ్య సమస్యలూ కారణమే. తమని తాము తక్కువగా ఊహించుకోవడం, ఊబకాయం వంటివీ ఉంటాయి. అందుకే ఆత్మవిశ్వాసానికి మించిన బలమేదీ లేదని చెప్పండి. కచ్చితంగా రోజులో కనీసం అరగంట పాటు శారీరక వ్యాయామం అందేలా చూడండి. ❑

# జాబిల్లి కోసం వారు సైతం..

**పిల్లలకు గోరుముద్దలు తినిపిస్తూ జాబిల్లిని పరిచయం చేసేది అమ్మలే! అయితే మీరు అల్లంత దూరాన ఉన్న చందమామను చూసి ఊరుకోవాలనుకోలేదు. దాని ఆనువాలను తెలుసుకొని భవిష్యత్ తరాలకు అందించాలనుకున్నారు. పగలనకా, రేయనకా కష్టపడి అనుకున్నది సాధించారు. ప్రపంచ దేశాల ముందు భారత్ గర్వపడేలా చేసి ఇస్రో చంద్రయాన్-3 ప్రాజెక్టులో వారి ప్రాతినిధ్యమూ ఎక్కువ! వారిలో పాత్ర పోషించారు వీళ్లు..**

**జెండా పాతాకే బిడ్డను కనాలని.... - నిధి శర్మ**

చంద్రయాన్-3 విజయవంతం కావడానికి అవిశ్రాంతంగా కృషి చేసిన ఇస్రో శాస్త్రవేత్తల్లో నిధి శర్మ కూడా ఒకరు. చంద్రయాన్-2లోనూ కీలకంగా పనిచేశారామె. అయితే, ఈ ప్రయోగ సమయం వరకూ తనే పనిచేస్తుందో ఇంట్లో వాళ్లకి



కూడా తెలియదట. ఆ రోజు టివిలో ప్రత్యక్ష ప్రసారాన్ని చూస్తుండగా, ప్రధానితో కరచాలనం చేస్తోన్న నిధిని చూసి అత్తమామలు ఆశ్చర్యపోయారు. అయితే, దురదృష్టవశాత్తూ చంద్రయాన్-2 విఫలమైంది. ఆ ఉద్విగ్న క్షణాలు.. నిధితో సహా ఇస్రోలోని ప్రతి ఒక్కరి పట్టుదలనూ రెట్టింపు చేశాయి. చంద్రయాన్-3తో భారత జెండాను జాబిల్లిపై ఎగిరేలా చేశాయి. నిధి వాళ్లది అసోంలోని నాపుఖురి. భర్త దిబాకర్ దేబ్ ఢిల్లీలో పనిచేస్తున్నారు. తల్లి ప్రభుత్వ ఏజెన్సీలో, తండ్రి ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగులు. వీరు ఢిల్లీలో స్థిరపడ్డారు. 2011లో కేరళలోని 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ' నుంచి ఏరోస్పేస్ ఇంజినీరింగ్‌లో పట్టాపొందారు. స్పేస్‌క్రాఫ్ట్‌ల రూపకల్పన, అభివృద్ధి, సమన్వయంతో పాటు పేలోడ్ సిస్టమ్‌ల నిర్వహణ, థర్మల్ కంట్రోల్ సిస్టమ్ డిజైనింగులలో నిష్ణాతురాలు. గత పన్నెండేళ్లగా ఇస్రోలో వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించారు. చంద్రయాన్-3 విజయం కోసం నిధి కుటుంబం దేశం కంటే ఎక్కువ ఉత్సుకతతో ఎదురు చూసింది. గొప్పగా సంబరాలు చేసుకుంది. ఎందుకంటే ఈ ప్రయోగం ఫలించాకే బిడ్డను కనాలన్నది నిధి నిర్ణయం. నటనపై ఆసక్తితో థియేటర్ ఆర్ట్స్‌లో డిప్లొమా చేసిన ఆమె. ఒత్తిడిని జయించడానికి ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవడానికీ ఇది తనకెంతగానో ఉపయోగపడిందని చెబుతున్నారు.

**కామెంట్రీ ఆమెదే!** అంతరిక్ష ప్రయోగాల్లో.. రాకెట్ డిజైనింగ్, ఇతర హార్ట్‌వేర్ పనులే కాదు.. దాన్ని నింగిలోకి పంపించాక. అది నిర్దేశిత కక్ష్యలోనే తిరుగుతోందా? ఒక దశ తర్వాత మరో దశ పూర్తి చేస్తోందా? అన్న విషయాలు చూస్తే మనకు అర్థం కావు. అందుకే ఆయా విషయాల గురించి విశ్లేషించి చెప్పే బాధ్యతల్ని నిర్వర్తిస్తున్నారు ఎ రాకెట్ లాంచ్ కామెంటేటర్‌గా గుర్తింపు పొందిన ఆమె. ఇప్పటివరకు ఇస్రో ప్రయోగించిన ఎన్నో రాకెట్లకు కామెంటేటర్‌గా వ్యవహరించారు. ప్రస్తుతం చంద్రయాన్-3 కోసమూ పనిచేశారామె. ప్రస్తుతం శ్రీహరికోట రాకెట్ పోర్ట్ నుంచి ఆమె విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ క్రమంలో



పి. మాధురి

తనదైన నైపుణ్యాలతో ప్రముఖుల, ఇతర సైంటిస్టుల ప్రశంసలందుకున్నారు మాధురి. వీరితో కలుపుకొని మొత్తంగా 54 మంది మహిళల బృందం చంద్రయాన్-3 ప్రాజెక్టు రూపకల్పనలో నేరుగా పాలుపంచుకుందని ఇస్రో పేర్కొంది. ఈ క్రమంలో ఈ మిషన్‌లోని వివిధ వ్యవస్థలకు డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్లుగా, ప్రాజెక్ట్ మేనేజర్లుగా ఈ మహిళా శాస్త్రవేత్తలు పాలుపంచుకున్నారు. ఇక ఇటీవలే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రసంగించిన ప్రధాని మోదీ ఈ మహిళల కృషి, పట్టుదలను ప్రత్యేకంగా కొనియాడారు. ఇక తాజాగా సాఫ్ట్ ల్యాండింగ్ ప్రక్రియ కూడా విజయవంతం కావడంతో 'చంద్రాయాన్-3 బృందంపై మరోసారి ప్రశంసలుజల్లు కురిపించారాయన. ❑

# శ్రావణ చీరెల అందాలు

శ్రావణమాసంలో పండుగలు వస్తున్నాయి. అందాల భరిణెలు మెచ్చే ఆరణి, కాంతలు కావాలనుకునే కాంజీవరం పట్టు చీరల్ని కట్టుకుని పండగలు, వ్రతాల వేళ పుత్తడి బొమ్మలా మెరిసిపోండి మరి.













## ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో చర్మ వ్యాధులు



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**పెద్దవారిలోనే కాకుండా పసిపిల్లల్లో కూడా రకరకాల చర్మ వ్యాధులు వస్తుంటాయి. ఇవి తాత్కాలికంగా లేదా పర్మనెంట్‌గా, బాధాకరంగా లేదా నొప్పి లేకుండా, మైల్డ్‌గా లేదా తీవ్రంగా, అక్యూట్‌గా లేదా తరుచుగా లేదా దీర్ఘకాలంగా కన్పిస్తుంటాయి. ప్రపంచ వ్యాప్తంగా 41.6% మంది పిల్లలు వివిధ రకాల చర్మవ్యాధులతో బాధపడుతున్నారు.**

**కారణాలు :** 1. ఇన్ఫెక్షన్స్: బాక్టీరియా, వైరస్, ఫంగస్, పారసైటిక్ ఇన్ఫెక్షన్స్ ముఖ్యమైనవి.

**ఇన్‌ఫ్లమేటరీ కారణాలు :** ఉదా: మొటిమలు, ఎటోపిక్ డెర్మటైటిస్, కెరటోసిస్, మిలిరియా, సోరియాసిస్, టీనియా, దద్దుర్లు ముఖ్యమైనవి.

**పిగ్మెంటేషన్ కారణాలు :** ఉదా: పుట్టుమచ్చలు, పులిపిర్లు, మొలస్కామ్ ఇవే గాకుండా ఎలర్జిన్స్, పాయిజన్స్, రసాయనాలు, పౌడర్లు సోప్స్, దోమలు, టిక్స్ వంటి క్రిమికీటకాలు కుట్టుడం వల్ల, ఇరిటెంట్స్ వల్ల, పోషకాహారలోపం, విటమిన్లలోపం, ఇమ్యూనిటీ తక్కువగా ఉండడం, జెనిటిక్ ఫ్యాక్టర్స్, వంశ చరిత్ర, అనారోగ్య సమస్యలు, తరుచు ఇన్ఫెక్షన్స్‌తో బాధపడడం, దీర్ఘకాలం జబ్బు పడడం, (హెచ్ఐవి క్షయ, కిడ్నీ, గుండె జబ్బులు), లైఫ్ స్టయిల్ అలవాట్లు, స్ట్రెస్, ఆహారం (కొన్ని రకాల ఆహార పదార్థాలు పడకపోవడం), మందుల రియాక్షన్, ఎన్విరాన్‌మెంటల్ ఫ్యాక్టర్స్, అపరిశుభ్రత, తల్లిదండ్రులకి సరైన అవగాహన, కేర్ లేకపోవడం వంటి వివిధ కారణాలు పిల్లల్లో చర్మవా ్యధులు రావడానికి దోహదం చేస్తున్నాయి.

**లక్షణాలు:** రాష్, గుల్లలు, నీటిపొక్కులు, బొబ్బలు, చీము పొక్కులు చర్మం ఎర్రబడడం, నల్లటి మచ్చలు, దద్దురు, దురదలు, మంటలు, నొప్పి, చర్మం పొట్టు లేయడం వంటి చర్మ సమస్యలతో చిరాకు, ఆందోళన, నిద్ర పట్టక పోవడం, ఆకలి లేకపోవడం, తరుచు ఏడవడం, సతాయించడం జ్వరం, జలుబు, దగ్గు, స్రావాలు, జుట్టురాలడం, చర్మం వాపు, పగుళ్ళు, ఇరిటేషన్, చర్మం పొడి లేదా జిడ్డుగా మారడం, వంటి అనేక లక్షణాలు చర్మవ్యాధుల్ని బట్టి కల్గుతాయి.

**రాష్‌తో వచ్చే కొన్ని చర్మ వ్యాధులు: .. మిలియా:** పసిపిల్లల బుగ్గల మీద, ముక్కు, నుదురు మీద తెల్లటి గుల్లలు కన్పిస్తాయి. ఇవి బిడ్డలో ఉండే నూనె గ్రంథుల్ని ఉత్తేజపరిచే తల్లి హార్మోన్ల ప్రభావం వల్ల వస్తాయి. ఇవి 3-4 వారాల్లో వాటంతట అవే తగ్గిపోతాయి.

**డయాపర్ రాష్ :** దీన్నే డయాపర్ డెర్మటైటిస్ అని కూడ అంటారు. ఇది తడి, ఇరి టేషన్ వల్ల ఫంగై, బాక్టీరియా ఇన్ఫెక్షన్స్ వల్ల వస్తుంది. పసిపిల్లలు తరుచు మలమూత్రవిసర్జన చేస్తుండడం వల్ల బిడ్డల పిరుదుల్ని గట్టిగా, తరుచు తుడచడం వల్ల చర్మం కంది రాష్ వస్తుంది. ప్లాస్టిక్ డయాపర్స్, బిగువైన లో బట్టలు, ఎలర్జీ, డయాపర్స్‌ని ఎక్కువ సేపు ఉంచడం వల్ల రాష్ వస్తుంది. పొడిగా, నీట్‌గా ఉంచి తరుచు డయాపర్స్ మార్చడం, తడిగుడ్డతో మృదువుగా తుడవడడం చేయాలి.

**క్రేడిల్ క్యాప్:** దీన్నే ఇన్‌ఫాంట్ సెబోరిక్ డెర్మటైటిస్ అంటారు. తలమీద, తలదగ్గర చర్మం మీద పసుపుపచ్చని రంగులో చుండ్రు లాంటి సమస్య పుట్టిన మొదటి నెలలో కన్పించి ఏడాది వయస్సు వచ్చే సరికి పోతుంది. ఇది తలలోని సెబాషియస్ గ్లాండ్స్ ఓవర్ ప్రొడక్షన్ వల్ల వస్తుంది. బేబీ ఆయిల్ షాంపూతో మెల్లగా మర్దనా చేసి దువ్వడం వల్ల చుండ్రులా రాలిపోతుంది.

**బేబీ ఎక్నే :..** ఇన్‌ఫ్లమేటరీ రియాక్షన్, ఈస్ట్‌వల్ల బుగ్గలు, నుదురు గడ్డం, కనురెప్పలపై చిన్న మొటిమల రూపంలో రాష్ వస్తుంది. కొన్ని సార్లు ఛాతీ, మెడపై వస్తాయి. మొదటి 3 నెలల్లో వాటంతటు అవే తగ్గిపోతాయి.

**డెర్మటైటిస్ :** పసి పిల్లల చర్మం చాలా పల్చగా ఉండిపైన వేసినదీ, పూసినదీ ఏదైనా సరే లోపలికి పీల్చుకునే గుణం ఉంటుంది. పౌడర్లు, సోప్స్, అయింట్ మెంట్స్, లోషన్లు, వాడినప్పుడు పసివారిలో వాటి రసాయనాల దుష్ప్రభావాన్ని పోగొట్టే



శక్తి వారి కుండదు. దానికి తోడు వారి బరువుతో పోలిస్తే చర్మం ఉపరితలం అధికంగా ఉంటుంది. చర్మం ఇన్‌ఫ్లమేషన్ వల్ల ఎర్రటి రాష్, వచ్చి చర్మం పొడిబారి దురదలు వస్తాయి. ఇంటెంట్స్, ఎలర్జిన్స్ రియాక్షన్ వల్ల వచ్చే ఈ చర్మవ్యాధిని కాంటాక్ట్ డెర్మటైటిస్ అంటారు. ❑



## ప్రథమ దర్శనం

**లక్ష్మీదేవి** తన స్వర్గపు నివాసాన్ని విడిచిపెట్టి, భూమిపై కరవీర పూర్ (కొల్లాహాపూర్)లో నివసించింది. ఆమె బయలుదేరిన తర్వాత, విష్ణువు భూలోకంలో, వెంకట కొండపై పుష్కరిణి పక్కన, ఆహారం, నిద్ర లేకుండా, లక్ష్మి తిరిగి రావడానికి ధ్యానంతో చింత చెట్టు కింద చీమలపుట్ట (కొండ)లో నివసించాడు బ్రహ్మ, శివుడు అతడిపై జాలి కలిగి, విష్ణువుకి సేవ చేయాలని ఒక ఆవు, దూడ రూపాలుగా ఏర్పడ్డారు. లక్ష్మి ఒక అవుల కాపరిణి రూపంలో చోళ దేశం యొక్క రాజుకు ఆవు, దూడను అమ్మింది. చోళ రాజు తన పశువుల మందతో పాటు వెంకట కొండపై ఈ పశువులను కూడా కలిపి మేపటానికి పంపుతాడు. చీమలపుట్ట మీద విష్ణువుని కనిపెట్టి, ఆవు తన పాలును అందించి, తద్వారా అతనికి ఆహారం ఇచ్చింది. ఇంతలో, రాజభవంతి వద్ద, ఆవు నుండి కొద్దిగానైనా పాలు లభించడం లేదని, దీని వల్ల చోళరాణి ఆవు కాపరుడికి శేరాబడు అనే యాదవుడు పాలు లేకపోవడానికి కారణాన్ని తెలుసుకోవడానికి, ఆవు కాపరుడు శేరాబడు ఆవును రహస్యంగా అను సరించి, చీమలపుట్టపై తన పొదుగు నుండి పాలను ఖాళీ చేస్తున్న ఆవును కనుగొన్నాడు. ఆవు యొక్క ప్రవర్తన వలన ఆగ్రహానికి గురైన ఆవు కాపరుడు శేరాబడు తన గొడ్డలిని ఆవు మీదకు విసిరివేసాడు. కాని ఆవుకు హాని కలిగించలేక పోయాడు అయినప్పటికీ, ఆవు కాపరుడు శేరాబడు విసిరిన గొడ్డలి దెబ్బ నుండి ఆవును కాపాడేందుకు విష్ణువుకు రక్తస్రావం అవటం చూసినపుడు, శేరాబడుకి మహావిష్ణువు పిశాచిగా శేరాబడుని శపిస్తాడు. తన తప్పు తెలుసుకొని క్షమించమని ప్రార్థిస్తాడు మహా విష్ణువు అప్పుడు నాకు పద్మావతితో కళ్యాణం జరుగుతుంది. అప్పుడు నీకు శాపం విమోక్షం కలుగుతుంది మహావిష్ణువు శేరాబడుకి ఒక వరం ఇస్తారు. భూమి మీద మొట్ట మొదట నువ్వు నన్ను చూశావు కాబట్టి నా ప్రథమ దర్శనం నీకే ఇస్తున్నాను ఆ శాపం అంతం అవుతుందని విష్ణువు దీవించాడు. ఆ తరువాత, విష్ణువు శ్రీనివాసుడు లాగా, వరాహ క్షేత్రంలో ఉండాలని నిర్ణయించు కున్నాడు. తన నివాసం కోసం ఒక స్థలాన్ని మంజురు చేసేందుకు వరాహుడిని కోరాడు. ❑



ఆధ్యాత్మికం

**చెలి చిట్కా** ఉడికించిన బంగాళదుంప పొట్టుతో అద్దాలను రుద్దితే వాటిపై మరకలు తొలగి స్పష్టంగా కనిపిస్తాయి.

# చినుకుల వేళ ఆరోగ్యం ..

**నాలుగు చినుకులు కురిస్తే చాలు. చుట్టేస్తాయండి. ఇన్ఫెక్షన్లు! వీటిబారిన పడేది ఎక్కువగా చిన్నారులే. రక్షించడమెలా అని ఆలోచిస్తున్నారా? ఆరోగ్యకరమైన జీవనశైలి, వ్యాయామంతో పాటు ఈ పోషకాలూ అందేలా చూడమంటున్నారు నిపుణులు.**

- ఇడ్లీ వంటి పులిసిన ఆహారంతోపాటు పెరుగును తప్పక ఇవ్వండి. ఇవి బ్యాక్టీరియా, వైరస్, ఫంగల్ వ్యాధులను దరిచేరనీ యవు. క్యారెట్, బీట్‌రూట్, టొమాటో, పాలకూర, గుమ్మడి, సొర వంటివి సూపులుగా చేసిస్తే వేడి తాగేస్తారు. శరీరానికి హాయి.. రోగ నిరోధకశక్తీ పెరుగు తుంది.



దీనిలో వాడే పసుపు, అల్లం, వెల్లుల్లిల్లోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు జలుబు, దగ్గు వంటివి రాకుండా చూస్తాయి.

- గుడ్డులో ప్రొటీన్, జింక్, ఎ,బి,డి,ఇ, కె విటమిన్లు, ఐరన్, మెగ్నీషియం,సెలినియం ఉంటాయి. ఇంకా బ్రొకలీ నుంచి బి2, బి6, సి విటమిన్లు, పొటాషియం బీటా కెరోటిన్లు అందుతాయి. ఇవీ ఆరోగ్యాన్ని సంరక్షించేవే.
- నిమ్మతోపాటు పుచ్చ, అరటి, యాపిల్, పియర్, నారింజ, బొప్పాయిల్లో ఏదో ఒక పండును రోజూ తినిపిస్తే సరి. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. బీట్‌రూట్ రక్తహీనతను దూరం చేస్తూనే ఇన్ఫెక్షన్లతో పోరాడే శక్తినిస్తుంది. వీటన్నింటినీ రోజువారీ ఆహారంలో ఉండేలా చూసుకోండి. మొత్తంగా తీసుకునే ఆహారంలో 60-70 శాతం కార్బోహైడ్రేట్లు, 20-25 శాతం కొవ్వు, 10-12 శాతం ప్రొటీన్లు ఉండేలా చూసుకుంటే పిల్లలను ఈ కాలంల రోగాల నుంచి రక్షించినట్లే. ❑

# ముక్కు దిబ్బడా..

ఈ కాలంలో జలుబు ఎప్పుడైనా పలకరించేస్తుంది. ముక్కు మూసుకుని పోయి. నిద్ర లేకుండా చేస్తుంది. పోగొట్టుకోవాలా. ఈ చిట్కాలు ప్రయత్నించేయండి.

- పాతతరం నుంచి ఉన్న చిట్కా.. వేడినీటితో ఆవిరి పట్టేయొచ్చు. కొందరు బామ్ వంటివాటిని వేసి పడుతుంటారు. అది కొన్నిసార్లు ప్రమాదంగా మారొచ్చు. కేవలం నీళ్ల లేదా పసుపు కలిపి పడితే చాలు. యూకలిప్టస్ ఆయిల్ రెండు, మూడు చుక్కలను ఏదైనా వస్త్రం మీద వేసుకొని లేదా వేడి నీటిలో వేసుకొని ఆవిరి పీల్చినా ఉపశమనం ఉంటుంది.
- జలుబు పెద్ద రోగంతో సమాన మని ఊరికే అనరు. ఏమీ తినాలని పించదు. తాగాలనిపించదు. కానీ వీలైనంత ఎక్కువగా ద్రవపదార్థాలు తీసుకోవాలి. అల్లం,తేనె వేసుకొని టీ లేదా వేడి నీటిలో యాపిల్ సిడార్ వెనిగర్ కలిపి తాగినా మంచిదే! ఇవి కూడా ముక్కు మూసుకుపోకుండా సాయపడతాయి.



ఓ మంచి హ్యుమిడిఫయర్‌ని తెచ్చిపెట్టుకోండి. దీని నుంచి వచ్చే వేడి ఆవిరి ముక్కుదిబ్బడనే కాదు గొంతులో గరగర, దగ్గు, సైనస్ సమస్యల నుంచీ ఉపశమనం కలిగిస్తుంది.

- పావు గ్లాసు గోరువెచ్చని నీటిలో కొంచెం ఉప్పు కలిపి గొంతు లోపలికి వెళ్లేలా పుక్కిలించి ఊయండి. రోజులో 3-4 సార్లుచేస్తే సూక్ష్మజీవులను చంపడమే కాదు. తక్షణ ఉపశమనం లభిస్తుంది. ఎలాంటి జలుబు లక్షణమైనా దీన్ని ప్రయత్నించొచ్చు. ❑

# ఆముగ్గురు క్రికెటర్లపై ముంబయి ఫోకస్



**ముంబయి:** ఐపిఎల్ 2024 సీజన్‌కోసంముంబయి ఇండియన్స్ ఇప్పటినుంచే కసరత్తులు ప్రారంభించింది. టీమ్‌ప్రక్షాళన ప్రారంభించిన ముంబయి మేనేజ్‌మెంట్ డిసెంబరులో జరిగే మినీ వేలంకోసం తమ ప్లాన్ సిద్ధంచేసింది. పేస్‌బౌలింగ్‌కోచ్‌గా లసిత్‌మలింగాను నియమించుకున్న ముంబయి ఇండియన్స్ విడుదలచేసే ఆటగాళ్ల జాబితాను రెడీచేసింది. ఐపిఎల్ 2023లో ప్లేఆఫ్స్‌చేరిన ముంబయి ఇండియన్స్ క్వాలిఫయర్2లో ఓడి తృటిలో టైటిల్ వదులుకుంది. బౌలింగ్ బలహీనంగా ఉండటం ఆజట్టుకొంప ముంచింది. వెటరన్ స్పిన్నర్ పియూష్ చావ్లాతోపాటు యువ స్పిన్నర్ హృతిక్‌షోకీన్, అర్షద్‌ఖాన్, క్రిస్ జోర్డాన్‌లను వదులుకుంటున్నది. భారీ ధరకు కొనుగోలుచేసిన జోఫ్రా ఆర్చర్ రాణించకపోవడంతో ఆతడిని కూడా వదిలేయాలనిచూస్తోంది. బుమ్రా రీ ఎంట్రీతో ఆర్చర్‌ను వదిలేస్తోంది. స్పిన్ విభాగం పటిష్టంకోసం రవిబిష్ణోయ్‌ని ఎంపియచేస్తోంది. ఆతనితోపా్టు క్రిస్‌వోక్స్, హర్షల్‌పటేల్‌లకోసం ముంబయి ఇప్పటినుంచే ప్రయత్నాలు ప్రారంభించింది. లక్నో జట్టుకు ఆడుతున్న బిష్ణోయ్ ఆజట్టును వీడాలని చూస్తున్నాడు. ట్రేడింగ్ విండోలో ఆతడిని రాబట్టాలని ముంబయి చూస్తోంది. యాషెస్‌లో సత్తాచూపించిన క్రిస్‌వోక్స్‌పైకూడా ముంబయి యాజమాన్యం ఫోకస్ పెంచింది. ఆతడిని తీసుకుంటే పేస్‌తోపాటు బ్యాటింగ్‌కూడా పెరుగుతుందని అంచనావేసింది. కీరన్‌పొలార్డ్‌కు ఇతడే ప్రత్యామ్నాయం అని చూస్తోంది. యాషెస్‌సిరీస్‌లో క్రిస్‌వోక్స్ 19 వికెట్లతో సత్తా చాటాడు. 21 ఐపిఎల్‌మ్యాచ్‌లు ఆడినక్రిస్‌వోక్స్ 30 వికెట్లుతీసాడు. ఇక ఆర్సీబీలో కీలకంగా ఉన్న హర్షల్‌పటేల్‌ను తీసుకునేందుకు చూస్తోంది. 14 మ్యాచ్‌ల్లో 13 వికెట్లుతీసిన పటేల్‌ను ఆర్సీబీ వదిలేస్తే ముంబయి తీసుకోవాలనిచూస్తోంది.




## ఫైనల్‌కు దూసుకువెళ్లిన బల్లెం వీరుడు నీరజ్ చోప్రా

**హాంగేరి:** ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ క్వాలిఫయర్స్ తొలిప్రయత్నంలోనే భారత బల్లెం వీరుడు ఒలింపిక్ గోల్డ్‌మెడలిస్ట్ నీరజ్‌చోప్రా సంచలన ప్రదర్శనచేసాడు. క్వాలిఫయింగ్‌గ్రూప్ ఏ లో పోటీపడిన నీరజ్ జావెలిన్‌ను 88.77 మీటర్లు దూరం విసిరి ఫైనల్‌కు అర్హత సాధించాడు. ఫైనల్ కటాఫ్ మార్క్ 83 మీటర్లే. చోప్రా మరో 5.77 మీటర్లు ఎక్కువే విసిరి ఫైనల్‌కు చేరాడు. ఆదివారం జావెలిన్‌త్రో ఫైనల్‌పోటీలు జరుగుతాయి. ఈ ప్రదర్శనతో నీరజ్‌చోప్రా పారిస్ ఒలింపిక్స్ అర్హత సాధించాడు. భారత్‌కే చెందినమరో జావెలిన్‌ప్లేయర్ మను తొలిరౌండ్‌లో 78.10 మీటర్లు విసిరి రెండోప్రయత్నంలో 81.31 మీటర్లే విసిరాడు. మూడోప్రయత్నంలో 72.40 మీటర్లకే పరిమితం అయ్యాడు. గత ఏడాదిప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో చోప్రా సిల్వర్‌మెడల్‌సాధించాడు. గత ఏడాది 88.13 మిటర్ల దూరం విసిరిన చోప్రా రెండోస్థానంలో వచ్చాడు. గ్రెనెడాకు చెందిన ఆండర్సన్‌పీటర్స్ 90.54 మీటర్లు విసిరి స్వర్ణపతకం సాధించాడు. టోక్యోవేదికగా జరిగిన ఒలింపిక్స్‌లో నీరజ్ స్వర్ణం సాధించి గోల్డెన్‌బాయ్‌గా నిలిచాడు. 2018 ఆసియాక్రీడల్లో స్వర్ణం, 20198లో కామన్వెల్త్‌గేమ్స్ స్వర్ణంతోపాటు 2022లో ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో రజతపతకాలుసాధించాడు.

## యోయో రిజల్ట్‌పై కోహ్లీపట్ల బిసిసిఐ సీరియస్



**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీపై బిసిసిఐ సీరియస్ అయింది. యోయో టెస్ట్ వివరాలను సోషల్‌మీడియాలో పోస్టుచేయడం సరికాదని హెచ్చరించింది. ఆటగాళ్లకు స్వీట్ వార్నింగ్ ఇచ్చినట్లు బిసిసిఐ అధికారి ఒకరు తెలిపారు. ఆసియాకప్ 2023 ప్రిపరేషన్‌లో భాగంగా జట్టులోకి ఎంపికైనవారికోసం బిసిసిఐ యోయోటెస్టు నిర్వహించింది. తప్పనిసరికాక పోయినా ప్రతి ఒక్కరూ హాజరుకావాలని సూచించడంతో కోహ్లీ సహా పలువురు ఆటగాళ్లకు యోయోటెస్టు ముగిసింది. ఇక కోహ్లీ తన టెస్టు స్కోరును సోషల్‌మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నాడు. యోయో టెస్టులో 17.2 స్కోరు వచ్చినట్లు తెలిపాడు. బిసిసిఐ కనీస స్కోరు 16.5. విరాట్ కోహ్లీ చేరుకున్నప్పటికీ కొందరు ఆమార్కు దాటలేదని ప్రచారం వచ్చింది. దీనితో బిసిసిఐ ఆటగాళ్లు ఎవరూ యోయో టెస్టు ఫలితాలు సోషల్‌మీడియాలో పోస్టుచేయవద్దని సూచించింది. శిక్షణ సందర్భంగా దిగిన ఫోటోలు కొందరు తమ ఫ్యాన్స్‌తో పంచుకుంటున్నారు. అలాగే టెస్టుల స్కోరుకు సంబంధించిన విషాలు కూడా పంచుకుంటున్నారు.


ఇది బిసిసిఐ కాంట్రాక్టు నిబంధనల ధిక్కారం కిందకే వస్తుందని బిసిసిఐ చెపుతోంది. ఇలాంటివి ఇకపై చేయవద్దని మౌఖిక ఆదేశాలిచ్చామని బిసిసిఐ ప్రతినిధి చెప్పారు. ఆసియాకప్ ఆగస్టు 30నుంచి ప్రారంభం కానుండగా టీమిండియా తమ తొలిమ్యాచ్‌ను సెప్టెంబరు రెండున పాకిస్థాన్‌తో ఆడనుంది. బెంగళూరు వేదికగా టీమిండియా ప్రాక్టీస్ క్యాంప్‌ప్రారంభించింది. రాహుల్‌ద్రవిడ్ పర్యవేక్షణలో జరుగుతున్న ఈప్రాక్టీస్ శిబిరానికి కోహ్లీకూడా వచ్చాడు.

## బాబర్ ఆజమ్ అరుదైన రికార్డు



**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ జట్టు కెప్టెన్ బాబర్ ఆజమ్ ప్రపంచ రికార్డుసాధించాడు. ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన రెండో వన్డేలో 53 పరుగులుచేసి అర్ధసెంచరీచేసిన బాబర్ ఆజమ్ అంతర్జాతీయ వన్డేల్లో 100 ఇన్నింగ్స్‌ల తర్వాత అత్యధికపరుగులుచేసిన క్రికెటర్‌గా రికార్డుసాధించాడు. ఆఫ్ఘన్‌తో రెండో వన్డే బాబర్ ఆజమ్‌కు 100వ ఇన్నింగ్స్.ఇప్పటివరకూ ఆజమ్ 100 వన్డే ఇన్నింగ్స్‌లో 5142 పరుగులుచేసాడు. ఇప్పటివరకూ ఈ రికార్డు దక్షిణాఫ్రికా దిగ్గజం హాసీం ఆమ్లాపేరిట ఉండేది. ఆతడు 100వ వన్డే ఇన్నింగ్స్‌ల్లో 4946 పరుగులుచేసాడు. తాజాగా బాబర్ ఆజామ్ ఈ ఘనతను అధిగమించాడు. ఈ జాబితాలో బాబర్ ఆజమ్ ఆమ్లా తర్వాత వివ్ రాచర్డ్స్ 4607 పరుగులతోను, షైహోప్ 4436 పకరుగులతోను, జోరూట్ 4428 పరుగులతో కొనసాగుతున్నారు. టీమిండియా కెప్టెన్ విరాట్‌కోహ్లీ 100 ఇన్నింగ్స్‌లో 4230 పరుగులుచేసాడు. ఈజాబితాలో కోహ్లీ తొమ్మిదోస్థానంలో ఉన్నాడు. ఆఫ్ఘన్‌తో జరిగిన రెండో వన్డేలో పాకిస్థాన్ ఒక్క వికెట్ తేడాతో గెలిచింది. ఈ విజయంతో పాకిస్థాన్ 2-0తో మరోమ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసంచేసుకుంది. బాబర్ తన వన్డే కెరీర్‌లో ఇప్పటివరకూ 18 సెంచరీలు, 27 అర్ధసెంచరీలు చేసాడు.

## యువీ కుటుంబంలోకి లిటిల్‌ప్రిన్సెస్!



**ముంబయి:** టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ 2011 వన్డే వరల్డ్‌కప్ హీరో యువరాజ్‌సింగ్‌మరోసారి తండ్రి అయ్యాడు. యువరాజ్ భార్య హేజెల్‌కీచ్ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. యువరాజ్ ఈ వార్తను సోషల్‌మీడియాలో ప్రకటించాడు. మాలిటిల్‌ప్రిన్సెస్ ఆరాకు వెల్‌కమ్. ఆమెరాకతో మాకుటుంబం పరిపూర్ణం అయింది. నిద్రలేని రాత్రులు చాలా ఆనందకరంగా మారాయని యువీ ఎక్స్ వేదికగా పోస్టు చేసాడు. యువరాజ్‌సింగ్, మోడల్ హేజెల్‌కీచ్ 2016లో వివాహంచేసుకున్నారు. ఈ వేడుకలకు విరాట్‌కోహ్లీ, పుజారా, కరుణ్‌నాయర్‌సహా పలువురు భారత క్రికెటర్లు హాజరయ్యారు. యువరాజ్ కపుల్ పెళ్లయిన ఆరేళ్లకు అంటే 2022లో తొలిసారి తల్లితండ్రులుగా పదోన్నతి పొందారు. హేజెల్ లీచ్ 2022 జనవరిలో మగబిడ్డకు జన్మనిచింది. తాజాగా మరోసారి ఆడబిడ్డను ప్రసవించింది. 2007 టి20 వరల్డ్‌కప్, 2011లో వన్డే వరల్డ్‌కప్ గెలిచినజట్టులో సభ్యుడుగా ఉన్న 41 ఏళ్ల యువరాజ్‌సింగ్ 2019లో క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. 2007 టి20 వరల్డ్‌కప్‌లో ఇంగ్లండ్ బౌలర్ స్టువర్ట్‌బ్రాడ్‌పై ఒక ఓవర్‌లో ఆరుబంతుల్లో యువీ ఆరుసిక్స్‌లు బాదాడు. వన్డే వరల్డ్‌కప్‌లో కూడా తన ఆల్‌రౌడ్ ప్రదర్శనతో అదరగొట్టాడు.


## రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్ సూపర్‌స్టార్ బ్రేవాట్ హఠాన్మరణం



**వాషింగ్టన్:** ప్రపంచ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్ మాజీ ఛాంపియన్ డబ్ల్యుడబ్ల్యుఈ సూపర్‌స్టార్ బ్రేవ్యాట్ హఠాన్మరణం చెందారు. గుండెపోటు రావడంతోబ్రేవాట్ మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. 36 ఏళ్ల బ్రేవాట్ కొంతకాలంగా గుండె సంబంధిత సమస్యలతో సతమతం అవుతున్నాడు. అనారోగ్యం కారణంగా చాలా రోజులు రింగ్‌లో కూడా కనిపించడంలేదు. వ్యాట్‌మృతితో డబ్ల్యుడబ్ల్యుఈ రంగంలో తీవ్ర విషాదంచోటుచేసుకుంది. ఈ విభాగం చీఫ్ కంటెంట్ అధికారి పాల్‌మైకెల్ లెవెస్కీ అధికారికంగాప్రకటించారు. బ్రేవాట్ అసలుపేరు విండామ్ రొటుండా. మావిభాగం ఆప్తుడు కుటుంబ సభ్యుడు విండామ్ రొటుండా మరణించారనే సమాచారం అందిందని, బ్రేవ్యాట్‌మరణ వార్త విన్న ఒక్కసారిగా షాక్‌కు గురయినట్లు తెలిపారు. చీఫ్ కంటెంట్ అధికారి ట్రిపుల్‌హోచ్ మాట్లాడుతూ బ్రేవాట్‌చివరిసారిగా ఈఏడాది జనవరిలోజరిగిన రాయల్ రంబుల్‌రెజ్లింగ్ ఈవెంట్‌లోపాల్గొన్నాడు. 2009లో మొదలయిన బ్రేవాట్ రెజ్లింగ్‌ప్రయాణం 2023తో ముగిసింది. ఈ 14 ఏళ్ల రెజ్లింగ్‌కెరీర్‌లో బ్రేవాట్ ఒకసారి ఛాంపియన్‌షిప్, రెండుసార్లు యూనివర్సల్ ఛాంపియన్‌షిప్ టైటిల్స్ సాధించాడు. ప్రముఖ రెజ్లర్ అండర్‌టేకర్ వచ్చేటపుడు లైట్లన్నీ ఎలా ఆపేసేవారో బ్రేవాట్ వచ్చే సమయంలోకూడా నిర్వాహకులు అదేచేసేవారు. అప్పుడు బ్రేవాట్ లాంతరుపట్టుకుని ఎంట్రీ ఇచ్చేవాడు. రెజ్లింగ్‌లో ఆతడు చేసే విన్యాసాలు ఫ్యాన్స్‌ను ఆకట్టుకునేవి.

## భారత్‌లో జార్జిసోరస్ మద్దతుతో ఒసిసిఆర్‌పి దృష్టి!

**వాషింగ్టన్, ఆగస్టు 25:** అదానీ గ్రూప్ తన షేర్లలో అవకతవకలకు పాల్పడు తోందని అమెరికాకు చెందిన పెట్టుబడుల పరిశోధన సంస్థ హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదిక భారతీయ స్టాక్ మార్కెట్లను కుదిపేసిన విషయం విదితమే. చాలా కాలంగా ఇది చర్చనీయాంశంగా మారింది. తాజాగా హిండెన్‌బర్గ్ తరహా మరోసంస్థ భారత కార్పొరేట్ల ఆర్థిక అవకతవకలపై త్వరలోనే నివేదిక విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రముఖ బిలియనీర్ జార్జ్ సోరోస్, రాక్‌ఫెల్లర్స్ బ్రదర్స్ వంటి దిగ్గజాల్లో నడుస్తున్న ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ (ఒసిసిఆర్‌పి) ఈ నివేదికను విడుదల చేయనున్నట్లు కూడా కథనాలు వెలువడ్డాయి. భారత కార్పొరేట్ కంపెనీల్లోనే విదేశీ పెట్టుబడులపై దృష్టిసారించినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా, అదానీ గ్రూప్ తమ కంపెనీల షేర్ల ధరల్ని కృత్రిమంగా పెంచిందని 2023 జనవరి 23న వెలువడిన నివేదికలో అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ ఆరోపించిన విషయం విదితమే. దీంతో అదానీ గ్రూప్‌నకు చెందిన స్టాక్స్ పెద్ద ఎత్తున నష్టపోయాయి. ఏకంగా 150 బిలియన్ డాలర్ల సంపదను అదానీ కోల్పోయింది. అయితే ఈ ఆరోపణలను అవాస్తమని అదానీ తోసిపుచ్చింది. 24 లాభాపేక్షలేని పరిశోధనాత్మక కేంద్రాలతో ఏర్పాటు చేసిన పరిశోధనాత్మక సంస్థగా ఈ ఒసిసిఆర్‌పి పేరు పొందింది. ఈ సంస్థ 2006లో ప్రారంభమైంది. జార్జ్ సోరోస్, ఓక్ ఫౌండేషన్, ఫోర్డ్ ఫౌండేషన్, రాకెఫెల్లర్ బ్రదర్స్ ఫండ్ సంస్థలు ఇందులో పెట్టుబడులు పెట్టాయి. ఇక ఈ సంస్థ వ్యవస్థీకృత నేరాలపై నివేదికలు అందిస్తుంది.



## పాలసీ రేట్లు పెంచాల్సి ఉంటుంది: ఆర్‌బిఐ గవర్నర్

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** రానున్న నెలల్లో ఆర్‌బిఐ కీలక పాలసీ రేట్లు పెరిగే అవకాశం ఉంది. ఈ విషయాన్ని ఆర్‌బిఐ గవర్నరే స్వయంగా తెలిపారు. ఇప్పటికే పెరిగిపోయిన పలు ధరలపై ఆహారధరల షాక్‌ల ప్రభావం రెండో రౌండ్‌లోనూ ఉంటే ఆర్‌బిఐ కీలక రేట్లను పెంచాల్సి ఉంటుందని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ హింట్ ఇచ్చారు. ద్రవ్య విధాన కమిటీ సమావేశం ముఖ్యాంశాలపై ఆయన మాట్లాడుతూ, 'విస్తృత ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, ద్రవ్యోల్బణం అంచనాలను పెంచే ప్రమాదాలపై ఆహార ధరల షాక్‌ల రెండో రౌండ్ ప్రభావాన్ని ముందస్తుగా తొలగించ డానికి మనం సిద్ధంగా ఉండాలి. ఆగస్టు 8 నుంచి 10 మధ్య జరిగిన ఎంపిసి సమావేశంలో ఈ సంవత్సరం మూడవసారి కూడా రేట్లను యధతథంగా ఉంచేందుకు ద్రవ్య విధాన కమిటీ ఏకగ్రీవంగా ఓటు వేసింది' అన్నారు. అయితే పాలసీ రేటు యధాతథ కొనసాగింపుపై ఆర్‌బిఐ గవర్నర్ మాట్లాడుతూ, కూరగాయల ధరల స్వల్పకాలిక స్వభావాన్ని బట్టి, ప్రధాన ద్రవ్యోల్బణంపై ధరల మొదటి రౌండ్ ప్రభావాన్ని బట్టి ద్రవ్య విధానం ఉంటుందన్నారు. ప్రపంచ ఆర్థిక వాతావరణం అనిశ్చితంగా కొనసాగుతోందని, ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ద్రవ్యోల్బణం లక్ష్యం కంటే ఎక్కువగానే ఉందని చెప్పారు. వీటన్నింటి మధ్య, భారతదేశం స్థిరంగా నిలుస్తూ ప్రపంచంలో కొత్త గ్రోత్ ఇంజిన్‌గా ఎదుగుతోందని శక్తికాంతదాస్ పేర్కొన్నారు. ప్రస్తుత అధిక ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరాన్ని ఇతర కమిటీ సభ్యులు కూడా అంగీకరించారు. ఈ ఆహార ధరల పరిణామాల వల్ల గృహాల ద్రవ్యోల్బణ భావనలు ప్రభావితమైనట్లు తమ సర్వేలు సూచిస్తున్నాయని ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్ మైఖేల్ పాత్ర పేర్కొన్నారు.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం కూడా నష్టాల్లోనే ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 366 పాయింట్లు క్షీణించి 64,886.51 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 121 పాయింట్లను కోల్పోయి 19,265.80 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇదే సమయంలో నిఫ్టీ బ్యాంకు సూచి 265 పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచి 318 పాయింట్ల మేర నష్టాన్ని చవిచూశాయి. కేపిటల్ గూడ్స్, ఎఫ్ఎంసిజి, పిఎస్‌యు బ్యాంకు, మెటల్, రియాల్టీ, పవర్ రంగాలు ఒక శాతం చొప్పున క్షీణించడంతో అన్ని రంగాల సూచీలు నష్టాల్లో ముగిసాయి. ఎన్ఎస్ఇలో జియో ఫైనాన్షియల్, బజాజ్ ఫిన్ సర్వ్, ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, ఒఎన్‌జిసి, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బిఐ లైఫ్, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, టైటాన్ కంపెనీ, ఐషర్ మోటార్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదే క్రమంలో ఎల్‌అండ్‌టి, డాక్టర్ రెడ్డీస్, జెఎస్‌డబ్ల్యు స్టీల్, అదానీ పోర్ట్స్, అదానీ ఎంటర్ ప్రైజెస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, పవర్ గ్రిడ్, ఐటిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టాటా కన్జ్యూమర్, టాటా మోటార్స్ ఎన్‌టిపిసి, హిండాల్కో, అల్ట్రాటెక్ సిమెంట్స్, సన్‌ఫార్మా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎస్‌బిఐ, అపోలో హాస్పిటల్స్, ఎల్‌టిఐఎం కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి.



# వాణిజ్యం

## భారత్‌కు వరంగా కృత్రిమ మేధ: టాటా సన్స్ ఛైర్మన్

**ముంబై, ఆగస్టు 25:** టాటా సన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ బి20 సమ్మిట్‌లో పాల్గొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ భారతదేశ శ్రామికశక్తి ల్యాండ్‌స్కేప్‌లో మంచి ఫలితాలను అందిస్తుందని తెలిపారు. ఇది కొత్త నైపుణ్యాలను పెంచి ఉద్యోగులకు ఉన్నతస్థాయి పనులకు, ఉద్యోగాల సృష్టికి దోహదపడుతుందని అన్నారు. భారత్ వంటి దేశంలో ఏఐ కొత్త ఉద్యోగాలను సృష్టిస్తుందని చంద్రశేఖరన్ అభిప్రాయపడ్డారు. వివిధ రంగాలలో మరింత సమర్థవంతమైన, ఉత్పాదక శ్రామికశక్తికి దారితీసే కార్మికుల సామర్థ్యాలను పెంపొందించడానికి ఏఐ ఒక ఉత్ప్రేరకంగా నిలుస్తుందని అన్నారు. ఏఐ సాంకేతికతలను అభివృద్ధి చేస్తున్న సంస్థలను మాత్రమే కాకుండా వాటిని అమలు చేస్తున్న సంస్థలను కూడా పరిశీలించవలసిన అవసరం ఉందని మైక్రోసాఫ్ట్ ప్రెసిడెంట్ బ్రాడ్ స్మిత్ అన్నారు. ఏఐ స్వీకరణ వల్ల కలిగే నష్టాలను పరిగణనలోకి తీసుకోవాలని వాటాదారులను బ్రాడ్ స్మిత్ కోరారు. మూడు రోజుల పాటు జరుగనున్న బి20 సమ్మిట్‌లో ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్, వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌లతో సహ ఉన్నతస్థాయి అతిథి జాబితాలో శుక్రవారం ప్రారంభమైంది. 2010లో స్థాపించబడిన బి20 సమ్మిట్ జి20 ఫ్రేమ్ వర్క్‌లోని అత్యంత ప్రభావవంతమైనదిగా ఎదిగింది. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ కంపెనీలు, వ్యాపార సంస్థల నుంచి భాగస్వామ్యాన్ని ఆకర్షిస్తుంది. ప్రస్తుత శిఖరాగ్ర సమావేశం ఏఐ, దాని సంభావ్య చిక్కులు, ప్రపంచ ఉపాధి ల్యాండ్‌స్కేప్‌ను పునర్నిర్మించే దాని సామర్థ్యంపై చర్చించడానికి నాయకులకు ఒక ముఖ్యమైన అవకాశాన్ని కలిగించింది.




## అంబానీ కిల్లర్ 2.0 దందా రెడీ!

**ముంబై, ఆగస్టు 25:** పెట్రోల్ నుంచి డిజిటల్ పేమెంట్స్ వరకు అన్ని రంగాల్లోనూ అంబానీ విస్తరణ విరామం లేకుండా కొనసాగిస్తున్నారు. తాజాగా ఆయన తీసుకున్న నిర్ణయం ఫిన్ టెక్ రంగంలోని కంపెనీలకు నిద్ర లేకుండా చేస్తోంది. అంబానీ తన స్లో పాయిజన్ స్ట్రాటజీని మళ్లీ తెరమీదకు తీసుకొస్తున్నారు. జియో టెలికం రంగంలో సృష్టించిన ప్రభంజనాన్ని మళ్లీ రిపీట్ చేయాలని చూస్తున్నారు. ఈ క్రమంలోనే రిలయన్స్ తన ఉద్యోగులతో కలిసి సౌండ్ బాక్స్ చెల్లింపు వ్యవస్థను పరీక్షిస్తోంది. జియో తన ఆర్థిక సేవలను విస్తరించాలని చూస్తున్నందున మిగిలిన ఫిన్ టెక్ కంపెనీల మాదిరిగానే విజయవంతమైన చెల్లింపు లావాదేవీలను ధృవీకరించే పరికరాన్ని సిద్ధం చేస్తోంది. ఇలాంటి సాంకేతికతను ముందుగా పేటిఎం సంస్థ దేశంలో పరిచయం చేసింది. రిటైల్ వ్యాపారుల వద్ద ఇది అత్యంత ప్రాచుర్యం పొంది విస్తృతంగా ఉపయోగించబడుతోంది. చెల్లించిన మొత్తాన్ని స్పీకర్ ఆడియో కన్ఫమేషన్ అందిస్తూ వ్యాపారులకు లావాదేవీల పై నమ్మకాన్ని పెంచుతుంది. పైగా సౌండ్ బాక్స్ లాభదాయకమైన సబ్‌స్క్రిప్షన్ మోడల్‌గా కూడా పనిచేస్తోంది. నామమాత్రపు ఛార్జీలతో పేటిఎం, ఫోన్ పేలు వీటిని రిటైల్ దుకాణదారులకు అందిస్తున్నాయి. పైగా ఈ డేటా ఆధారంగా వ్యాపారులకు రుణాలను కూడా ఆఫర్ చేస్తున్నాయి. దేశంలోని దిగ్గజ బ్యాంకులు హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటివి తమ సొంత స్పీకర్లను సిద్ధం చేస్తుండగా, అమెజాన్, గూగుల్ వంటి టెక్ కంపెనీలు కూడా తమ సొంత వేరియంట్లను పరీక్షించడం ప్రారంభించాయి.

## ఇపిఎఫ్ఒ సభ్యులకు మరింత రాబడి!

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** వడ్డీరేటు తగ్గిపోయిందని బాధపడుతున్న ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఇపిఎఫ్ఒ) సభ్యులకు త్వరలో గుడ్‌న్యూస్ రానుంది. ఈక్విటీల్లో ఉపసంహరించుకున్న పెట్టుబడులను మళ్లీ ఈక్విటీల్లోనే ఇన్వెస్ట్‌చేయాలని ఇపిఎఫ్ఒ భావిస్తోంది. ఇందుకు అనుమతించాలని కేంద్ర ఆర్థిక శాఖ ముందు ఇపిఎఫ్ఒ ఓ ప్రతిపాదన కూడా చేసిందన్నది సమాచారం. దీనివల్ల సభ్యుల భవిష్యనిధిపై మరింత రాబడికి అవకాశం కల్పించనుంది. ఇటిఎఫ్ నుంచి తీసుకున్న పెట్టుబడులను మళ్లీ ఈక్విటీల్లో ఇన్వెస్ట్ చేసేందుకు ఇపిఎఫ్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ ఈ యేడాది మార్చిలోనే అనుమతించడం విశేషం. కేంద్ర ఆర్థిక శాఖ మార్గదర్శకాల ప్రకారం ఈక్విటీ, ఈక్విటీ ఆధారిత సాధనాల్లో ఇపిఎఫ్ఒ తన మొత్తం నిర్వహణ ఆస్తుల్లో 15శాతం వరకు పెట్టుబడులు పెట్టొచ్చు. పరిస్థితులకు అనుగుణంగా రోజువారీ ఇటిఎఫ్ పెట్టుబడులను వెనక్కి తీసుకునే ప్రతిపాదన కూడా ఉంది. దీని వల్ల తక్కువ అస్థిరతలు, మెరుగైన రాబడులకు అవకాశం ఉంటుందని తెలుస్తోంది. ఈటిఎఫ్‌లలో 2015 నుంచి ఇపిఎఫ్ఒ 10శాతం మేర ఇన్వెస్ట్ చేస్తూ వస్తోంది. ఇపిఎఫ్ నిర్వహణలో 12.53 లక్షల కోట్ల రూపాయలు ఉన్నాయి.




## ఫుట్‌వేర్ పరిశ్రమ 11% వృద్ధి!

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** దేశీయ ఫుట్‌వేర్ పరిశ్రమ ఆదాయం ఈ ఆర్థిక సంవత్సరంలో 11 శాతం వృద్ధి సాధించగలదని క్రిసిల్ రేటింగ్స్ అంచనా వేసింది. పలు సవాళ్లు ఉన్నప్పటికీ అమ్మకాలు కూడా 4శాతం పెరిగే అవకాశాలు ఉన్నాయని క్రిసిల్ అభిప్రాయపడింది. ముడిసరుకుల ధరలు దిగిరావడం కూడా ఈ రంగంలోని కంపెనీల నిర్వహణ మార్జిన్‌లు మెరుగుపడేందుకు సహాయ పడతాయని క్రిసిల్ పేర్కొంది. అయితే మార్జిన్‌లు కరోనా మహమ్మారి కంటే ముందు 10శాతం తక్కువగానే ఉన్నాయి. ఫుట్‌వేర్ తయారీలో ముడిసరుకుల వాటా 45శాతం ఉంటుంది. గత ఆర్థిక సంవత్సరంలో కీలకమైన ఇన్‌పుట్ ధరలు దాదాపు 30శాతం వరకు తగ్గడం పరిశ్రమకు కొంత కలిసి రానుంది. కాబట్టి పరిశ్రమ ఆదాయం మరీ ఎక్కువ ఒత్తిడిని ఎదుర్కొనే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. అయితే ఈ రంగంలో ఎగుమతులు గణనీయంగా నెమ్మదించాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.